సాహితీ గత వారంలోని విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-11-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 275 పేజీలు: 16 వెల: 6.50

# ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ హబ్

## పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ వ్యాప్తంగా కీలక కార్యాచరణ అవసరం

### రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి లాభాలు

### అమరావతి బ్లూ-గ్రీన్ సిటీగా రూపకల్పన

### లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో సిఎం చంద్రబాబు



బుధవారం లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా కీలక కార్యచరణ అవసరమని ముఖ్య మంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాలుష్యంతో సహ ఇతరంశాలు, వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి దేశాలన్నీ అత్యవసరంగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. ప్రతికూల వాతావరణంతో పెనుముప్పు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు రాక ముందే మేల్కో వాలని అభిప్రాయపడ్డారు. లండన్‌లోని బుధవారం ఉదయం గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనాఉందని తెలిపారు. ప్రభు త్వాలు, ప్రైవేటు రంగం కలిసి పనిచేస్తేనే భావి తరం సురక్షి తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఏంపటితరం భవిష్యత్తు కోసం సరైన వేదికలు సిద్ధం చేయాల్సిన బాధ్యత పాలకులు, పారిశ్రామికవేత్త లపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విజన్ ఉంటేనే ఏరంగంలోనైనా అభివృద్ధి సాధ్య మని ఆయన వివరించారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు, సంస్థలు వాటి ప్రణాళికలను మార్చుకోవాలని సూచించారు. భౌగోళిక, రాజకీయ మార్పులతో పాటు వాతా వరణ సంక్షోభాలను అధిగమించాలని స్పష్టం చేశారు. దూరదృష్టి, పక్కా ప్రణాళిక అవసరమని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజల జీవితాల్ని మెరుగుపరిచేందుకు, వారికి >>2

## 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు

### అవినీతి ఆరోపణల నేపథ్యంలో దాడులు జరిపిన ఎసిబి

**విజయవాడ.డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ఎసిబి తనిఖీలు చేపట్టింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లా లోని భోగాపురం, సత్యసాయి జిల్లాలోని చిలమ త్తూరు, నెల్లూరు జిల్లాలోని స్టోన్‌హౌస్‌పేట, విశాఖపట్నం జిల్లాలోని మధురవాడ, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో తనిఖీలు చేపట్టారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి ఆకస్మిక దాడులు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు. బయట వ్యక్తులను అనుమతించ >>2



## బీహార్‌లో నేడే తొలిదశ పోలింగ్

### 121 నియోజకవర్గాలలో 1314 మంది అభ్యర్థులు

### బరిలో తేజస్వి సహా పలువురు మహామహులు

**పాట్నా, నవంబరు 5:** బీహార్‌లో గురువారం 121 నియోజకవర్గాల్లో మొదటి దశ పోలింగ్ జరుగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలి విడతలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 3.75కోట్ల మంది బీహారీలు వారి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అందులో 122 మంది మహిళా అభ్యర్థులు కాగా జన్ సురాజ్ పార్టీ తరఫున ఓ ట్రాన్స్‌జెండర్ కూడా బరిలో ఉన్నారు. తొలి విడతలో ఓటువేయనున్న 3.75 కోట్లమంది కోసం కేంద్ర ఎన్నికల సంఘం 45, 341 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 36,733 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 10.72లక్షల మంది తొలిసారి >>2

## ప్రయాణికుల పైనుంచి దూసుకుపోయిన రైలు

### ఆరుగురు అక్కడికక్కడే మృతి

### యుపిలో ఘోర విషాదం

**లక్నో, నవంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జా పూర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. చునార్ రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం వేగంగా వెళ్తున్న రైలు కిందపడి ఆరుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్రంగా గాయ పడ్డారు. కార్తిక పౌర్ణమి పుణ్యస్నానాల కోసం వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. చోపాన్ నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్యాసింజర్ రైలు (13309) చునార్ స్టేషన్‌లోని 4వ నంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఆగింది. ఈ రైలులో వచ్చిన భక్తులు, ఫుట్ ఓవర్‌బ్రిడ్జిని ఉపయో గించకుండా, పట్టాలు దాటి 3వ నంబర్ ప్లాట్ ఫామ్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో అదే ట్రాక్‌పై వేగంగా వస్తున్న నేతాజీ ఎక్స్‌ప్రెస్ (కల్కా మెయిల్,12311) వారిని బలంగా ఢీకొట్టింది. ఆ రైలుకు చునార్ స్టేషన్‌లో హాల్ట్ లేదు. దీంతోభక్తులు తప్పించుకునే అవ కాశం లేకుండా పోయింది. ఈ ఘట >>2



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు

## ఇది భారత్ గెలుపు

### మహిళల ప్రపంచకప్ టీమ్‌ను అభినందించిన ప్రధాని మోడీ

### ప్రధానికి 'నమో-1' జెర్సీని అందించిన మహిళా జట్టు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** చారిత్రాత్మక విజయం సాధించిన తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఐసిసి ట్రోఫీని నెగ్గింది. 52 సంవత్సరాల >>2

## జాబ్ మేళా ద్వారా 78 వేల ఉద్యోగాలు భర్తీ

### • ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక ప్రక్షాళన • ఐటిఐలు, వర్సిటీలకు పరిశ్రమలతో అనుసంధానం • స్కిల్ డెవలప్‌మెంట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ.నవంబరు 5.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 406 జాబ్ మేళాల ద్వారా 78వేలమంది యువతకు ఉద్యోగాలు లభించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి నారా లోకేష్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జాబ్ మేళాల్లో మరిన్ని సంస్థలను భాగస్వాములను చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్, ఎఐ సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధునాతన సాంకేతికతలపై ప్రపంచస్థాయి సంస్థలతో భాగస్వామ్యం కోసం కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయంచేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వస్తున్న పరిశ్రమలు, వాటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నిక్‌ల కరిక్యులమ్‌లో మార్పులపై దృష్టిసారించాలన్నారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్‌మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 ఇండస్ట్రీ >>2



బుధవారం స్కిల్ డెవలప్‌మెంట్, ఉన్నత విద్య పై మంత్రి లోకేష్ సమీక్ష దృశ్యం

## స్వతంత్ర పాలనా యూనిట్లుగా పంచాయతీలు

### క్లస్టర్ వ్యవస్థ రద్దు

**విజయవాడ,నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయితీరాజ్ శాఖలో సంస్కరణలకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.ప్రస్తుతం అమలులో ఉన్న పంచాయితీ క్లస్టర్ వ్యవస్థను రద్దుచేసింది. పంచాయితీలను స్వతంత్ర పరిపా లన యూనిట్లుగా ప్రకటించింది. వీటిని నాలుగు గ్రేడులుగా విభజించడంతో పాటు పంచాయితీ కార్యదర్శుల పేర్లను పంచాయితీ అభివృద్ధి అధికారులు (పిడిఒ)గా మార్చింది. పురపాలక సంఘాల తరహాలో ప్రతి పంచాయితీలోనూ పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక,వీధి దీపాలు,ఇంజినీరింగ్, ఆదాయం, పన్ను వసూళ్ళ విభాగాలను ఏర్పాటు చేసి సిబ్బందిని కేటాయించాలని నిర్ణ >>2

## తిరుమల లడ్డూ నాణ్యత పెంచాం

### రెండు గంటల్లో దర్శనం కలిగించే ఎఐ ప్రాజెక్టు

### టిటిడి పరిధిలోని అన్ని ఆలయాల్లో నిత్యాన్నదానం

### కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు

### గత యేడాదిలో టిటిడికి వెయ్యి కోట్ల విరాళాలు

### చైర్మన్‌గా యేడాది పూర్తి సందర్భంగా మీడియాతో బిఆర్ నాయుడు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** గత యేడాది కాలంలో టిటిడికి రూ.1000 కోట్ల విరాళాలు వచ్చాయని బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. చైర్మన్‌గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడారు. మొదటి బోర్డు మీటింగ్ లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకు న్నామని, కొందరిని తొలగించామన్నారు. ఎఐ టెక్నాలజీద్వారా రెండు,మూడుగంటల్లోనే సమాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని అనుకున్నామని, కానీ ఒక వర్గం ఎఐపై వ్యతిరేకత వ్యక్తం చేసిందని,నూతన ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఎఐ ప్రాజె క్టును పట్టాలెక్కిస్తున్నామని చెప్పారు. తిరు మల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకో వాలని తీర్మానించామని, తిరుమలపై అసత్య ప్రచా రాలుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు.. శ్రీవారి అన్నప్రసాదంలో >>2

## కృష్ణపై భారీ వంతెనతో దీవుల్లోని గ్రామాలకు లింక్



### కేంద్ర సాయంతో అవనిగడ్డలో స్లూయిజ్‌ల పునరుద్ధరణ

### తుఫాన్ నష్టంపై సమీక్ష జరిపిన డిసిఎం పవన్

**విజయవాడ.నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురు మొండిదీవులవాసుల చిరకాలకలఏటిమొగ, ఎదురు మొండి హైలెవల్ వంతెననిర్మాణాన్ని సాకారం చేసేందుకు కృషిచేస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు సాస్కి పథకం నుంచి నిధులు సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణకు తక్షణం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజక వర్గ పరిధిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, వివిధశాఖల ఉన్నతా ధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అది >>2

## తాడిపత్రిలో బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య

**తాడిపత్రిటౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :** తాడిపత్రి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గోగర్ తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం 11 గంటలైనా మేనేజర్ బ్యాంకుకు రాక పోవడంతో తోటి ఉద్యోగులు తన ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా అక్కడ బ్యాంకు మేనేజర్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. మేనేజర్ గోగర్ గత సంవత్సరంనుండి యూనియన్ బ్యాంకులో మేనే జర్‌గా పనిచేస్తున్నట్లు తోటి ఉద్యోగులు తెలి పారు. కుటుంబ కలహాలనేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతికి గల కారణాలపై పోలీ సులు దర్యాప్తు చేపట్టారు.




వివరాలు తెలపాల్సిన నంబరును చూపుతున్న సిఐడి బృందం

## పరకామణి ఆస్తులపై దర్యాప్తు మొదలు

### • అక్రమ ఆస్తులపై సమాచారం ఇవ్వండి • డిసెంబర్2లోగా హైకోర్టుకు సమగ్ర నివేదిక • నిందితుడు రవికుమార్ హైదరాబాద్‌లో మకాం • తిరుపతిలో సిఐడి డిజి రవిశంకర్అయ్యన్నార్

**తిరుపతి, నవంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో జరి గిన అవినీతిఅక్రమాలపై హైకోర్టు ఆదేశాలతో సిఐడి బృందం 20మంది అధికారులతో విచారణ చేపట్టేందుకు రంగంలోకి దిగామని, పరకామణితో సంపాదించిన ఆస్తుల వివరాలు తెలిసిన వారెవరైనా సమాచారం ఇవ్వొచ్చని సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలు అందిం చిన వారి పేర్లు, ఇతరత్రా సమాచారం గోప్యంగా ఉంచుతామని అన్నారు. పరకామణి ఆస్తులకు సంబంధించి 9440700921 నంబర్‌కు వాట్సాప్ ద్వారా గానీ, మెయిల్‌ఐడి "సిడిజిసిఐడిఅట్‌దిరేట్‌ఆఫ్ ఎపి.జిఒవి.ఇన్"కు సమాచారం తెలియజేయవచ్చని సూచించారు. తిరుమల పరకామణిలో 2023లో జరిగిన 920 అమెరికన్ విదేశీడాలర్ల చోరీకేసుకు సంబంధించి ఇటీవల శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయడం, విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి తదుపరి పూర్తిస్థాయిలో సమగ్రదర్యాప్తుకు సిఐడి డిజిని ఆదేశించిన విషయం విదితమే. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఇప్పటికే తొలిదఫా తిరుమలకు వచ్చిన సిఐడి డిజి >>2

## భువనేశ్వరికి 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' పురస్కారం

2లో

## ట్రంప్‌కు ఎదురు దెబ్బ

### న్యూయార్క్, వర్జీనియాలో డెమొక్రాట్ల విజయం

### గవర్నర్‌గా తెలంగాణ మూలాలున్న మహిళ

5లో

6-11pg2exHMNWJQE.qxd OK:6-11pg2exHMNWJQE.qxd 1/1/02 8:35 AM Page 1






బుధవారం లండన్‌లో 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' పురస్కారం అందుకుంటున్న నారా భువనేశ్వరి. చిత్రంలో సీఎం చంద్రబాబు, తదితరులు

## భువనేశ్వరికి 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' పురస్కారం

### హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' అవార్డు అందచేత

### లండన్‌లో ప్రదానం చేసిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ

**విజయవాడ,నవంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రతిష్ఠాత్మక 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' అందుకున్నారు. లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 1.30 సమయంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐఓడి) సంస్థ ప్రతినిధులు ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఆ సంస్థ వివిఎండి అయిన భువనేశ్వరికి ఇదే వేదికపై అందచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ప్రజాసేవ-సామాజిక సాధికారత రంగాల్లో చేసిన విశేష కృషికి గానూ భువనేశ్వరికి 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' పురస్కారాన్ని అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య,వైద్యం,మహిళా సాధికారత,విపత్తుల్లో సహాయం తదితర అంశాల్లో ఆమె విస్తృత సేవలందిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, విద్యార్థి సహాయ పథకాలు, మహిళా ఆర్థిక స్వావలంబన వంటి సేవా కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల అభిమానం పొందారు. తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తమార్పిడి చేయిస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.



గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకొంటున్న భువనేశ్వరి

దేశంలోనే ప్రతిష్ఠాత్మక డెయిరీ బ్రాండ్‌గా హెరిటేజ్‌ను తీర్చిదిద్దడం,ఆ సంస్థ ఎదుగుదల,కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు,కోట్ల మంది వినియోగదారులకు ఆ ఉత్పత్తులు చేరువయ్యేలా చేయడంలో భువనేశ్వరి క్రియాశీలక పాత్ర.ఈ సంస్థ కార్యకలాపాల ద్వారా రైతుల సాధికారతకు ఆమె పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఆ సంస్థ వివిఎండి హోదాలో భువనేశ్వరి అందుకున్నారు. ఇంతకుముందు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును భారత మాజీరాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కోఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్యబిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు భువనేశ్వరిపేరుచేరడం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణం అని సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, హిందుపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ ఆమెను అభినందించారు.

## బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

### ముగ్గురు మావోయిస్టుల మృతి

**చర్ల, నవంబరు 5, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో మరోమారు కాల్పుల మోతతో దద్దరిల్లాయి. బీజాపూర్ జిల్లా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలోని అన్నారం మరిమల్ల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల మద్య జరిగిన ఎదురుకాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తూన్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో సిఆర్పిఎఫ్ డిఆర్జి ఎస్టిఎఫ్ బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువైపుల నుండి హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలతో పాటు ఆయుదాలు, పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

## ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ హబ్

>> యోగంపై ప్రభుత్వాలు ఆలోచించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సరిపోదని సిఎం చంద్రబాబు అన్నారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కూడా అవసరమని స్పష్టం చేశారు. ఎపి కేవలం ఒక్క సంవత్సరంలోనే 120 బిలియన్ డాలర్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించిందన్నారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్నామనీ, అమరావతి నగరాన్ని బ్లూగ్రీన్ సిటీ నమూనాగా రూపొందించామని వివరించారు. విశాఖలో ఈ నెల 14, 15న పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నాం. ఇక్కడున్న కంపెనీలన్నీ ఆ సదస్సుకు హాజరుకావాలని వ్యక్తిగతంగా ఆహ్వానిస్తున్నాను అన్నారు. ఏపీలో మీరు పెట్టుబడి పెట్టవచ్చు. మీ పెట్టుబడులకు మంచి లాభాలు వస్తాయని నేను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది భారత్ ఆకాంక్ష అని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ చాలా వేగంగా విస్తరిస్తోందన్న ఆయన భవిష్యత్తు అంతా ఎఐ చుట్టూ తిరిగే సూచనలే కనిపిస్తున్నాయన్నారు. ఎపిలో ఆ దిశగానే విధానాలు, ప్రణాళికలు రూపొందించు కుంటున్నామని తెలిపారు.

## యూనిట్లుగా పంచాయతీలు

>> యించింది. ఈ ప్రతిపాదనలను మంత్రివర్గం ఇటీవల ఆమోదించడంతో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఇందుకు సంబంధించి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పంచాయితీరాజ్ శాఖ కమీషనర్‌ను ఆదేశించారు,ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13,351 గ్రామ పంచాయితీలు స్వతంత్ర పరిపాలన యూనిట్లుగా విభజన13,351 పంచాయితీలు నాలుగు గ్రేడ్లుగా వర్గీంచారు.వీటిలో రూరల్ పంచాయితీలు 359 గ్రేడ్1,గా ఉంటాయి, -3,082,ఉంటాయి,గ్రేడ్2-3,163 ఉంటాయి.గ్రేడ్3-6,747 ఉంటాయి.గ్రేడ్-1 పంచాయితీ కార్యదర్శుల పోస్టులను డిప్యూటీ ఎంపీడీవో క్యాడర్‌లో చేర్చాలని నిర్ణయంమిగతా కార్యదర్శులను మూడు గ్రేడ్‌లుగా విభజనరూరల్ పంచాయితీల్లో మెరుగైన పరిపాలన కోసం జూనియర్ అసిస్టెంట్లు,బిల్ కలెక్టర్లు 359 మందిని సీనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చెయ్యాలని నిర్ణయంప్రతి పంచాయితీలోనూ పారిశుద్ధ్యం,త్రాగునీటి సరఫరా,గ్రామీణ ప్రణాళిక,వీధి దీపాలు,ఇంజనీరింగ్,ఆదాయం విభాగాల్లో సిబ్బంది ఏర్పాటుఇంజనీరింగ్,డిజిటల్ అసిస్టెంట్ల సేవలు గ్రామీణ ప్రణాళజక అసిస్టెంట్‌లుగా వినియోగిస్తారు,డిజిటల్ అసిస్టెంట్లతో పంచాయితీల్లో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు చేస్తారు,పంచాయితీల్లో కార్యదర్శుల ఖాళీలు 2025-26 ప్యానల్‌కు ముందే నింపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది .

## దూసుకుపోయిన రైలు

>> నలో ఆరుగురు అక్కడికక్కడే మరణించగా, పలువురి శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్టేషన్‌లో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారణాసి జోన్ ఎడిజి పీయూష్ మోర్డియా ఆరుగురు మరణించినట్లు ధృవీకరించారు. ఈ ప్రమాదం కారణంగా చునార్ జంక్షన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనపై ఉత్తరప్రదేశ్ సిఎం యోగిఆదిత్యనాథ్ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దీవుల్లోని గ్రామాలకు లింక్

>>. కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవనిగడ్డ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయిన అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంపైనా ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం అవనిగడ్డ నియోజక వర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం నా దృష్టికి వచ్చింది. ఒక్క కృష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి అన్నారు.

అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిరక్ష్య్గ్య కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి అన్నారు.

**ఎదురుమొండి దీవుల వాసుల కల నెరవేరుస్తాం**

ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ్గ ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ్ కోసం ఇప్పటికే రూ.109కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్‌లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ - ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.




బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక లా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న దృశ్యం

## గవర్నర్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్

### ప్రదానం చేసిన కర్ణాటక లా యూనివర్సిటీ

**విజయవాడ, నవంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక దార్వాడ్‌లోని వ్యవసాయ శాస్త్రాల విశ్వవిద్యాలయం ఫార్మర్స్ నాలెడ్జ్ సెంటర్‌లో బుధవారం జరిగిన 7వ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కర్ణాటక గవర్నర్,కర్నాటక రాష్ట్ర లా యూనివర్సిటీ ఛాన్సలర్ థావర్ చంద్ గెహ్లాట్,అబ్దుల్ నజీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సి.బసవరాజు నిర్వహించిన స్నాతకోత్సవంలో న్యాయ,న్యాయ పార్లమెంటరీ వ్యవహారాలు,శాసన శాఖ మంత్రి,విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ డాక్టర్ హెచ్‌కె పాటిల్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి,కర్ణాటక రాష్ట్ర సరిహద్దు,నదుల రక్షణ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ శివరాజ్ వి. పైల్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగంలో తనకు ఇచ్చిన డాక్టర్ ఆఫ్ లా డిగ్రీ గౌరవానికి కర్ణాటక రాష్ట్ర లా విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీహార్‌లో నేడే తొలిదశ పోలింగ్

>> ఓటు వేయనున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఓటింగ్, సాయంత్రం 6గంటలకు ముగియనుంది. భద్రతా కారణాలతో సిమ్రిబఖ్తియార్‌పుర్, మహిషి, తారాపుర్, ముంగర్, జమల్‌పుర్, సూర్యగర్హ నియోజకవర్గంలోని 56 పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సాయంత్రం 5గంటలకే ముగియనుంది. రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర పారామిలిటరీ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మొత్తం 1314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ప్రధానంగా ఎన్‌డిఏ, ఇండియా కూటమిల మధ్యే పోటీ నెలకొంది. అయితే రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ తొలిసారి బిహార్ బరిలో దిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావంపై ఉత్కంఠ నెలకొంది. తొలి దశ పోలింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్‌తోపాటు సిఎం నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు తమ భవితవ్యం తేల్చుకోనున్నారు. తేజస్వి యాదవ్ సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా బరిలో ఉన్నాడు. 16 మంది మంత్రులలో 11 మంది బిజెపి తరఫున, ఐదుగురు జెడియు నుంచి పోటీ చేస్తున్నారు. తమ పనితీరు, ప్రభుత్వ విశ్వసనీయత, పాలనా రికార్డు, సంస్థాగత బలానికి ప్రత్యక్ష పరీక్షగా భావిస్తున్నారు. ఈనెల 11న మిగతా 122స్థానాలకు రెండో విడతలో పోలింగ్ జరగనుంది.

## 78 వేల ఉద్యోగాలు భర్తీ

>> యల్ క్లస్టర్ల పరిధిలో 16 పెద్ద సంస్థలను గుర్తించి పాలిటెక్నిక్, ఐటిఐలతో అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్‌ను మంగళగిరిలో ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై ఐటిఐలలో 30, పాలిటెక్నిక్ కళాశాలలో 23 యాడ్ ఆన్ కోర్సులను ప్రవేశపెట్టామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్ లకు విద్యార్థులకు సంబంధించి 95శాతం అపార్ ఐడి అథెంటికేషన్ పూర్తయినట్లు చెప్పారు. యువతకు అత్యంత ఉపయుక్తంగా తీర్చిదిద్దిన నైపుణ్యం పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, ఓంక్యాప్ అడ్వైజర్ సీతా శర్మ, సీడ్యాప్ సిఇఒ నారాయణ స్వామి పాల్గొన్నారు.

**ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలి**

విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్‌పేటలో నాలుగు నెలల కోచింగ్‌తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్‌లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

## ఇది భారత్ గెలుపు

>> మహిళా క్రికెట్ ప్రపంచ కప్ చరిత్రలో తొలిసారిగా ట్రోఫీని గెలుచుకున్నందుకు హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టును ప్రధానిమోడీ అభినందించారు. వరుసగా మూడుపరాజయాలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్‌ను ఎదుర్కొన్న తర్వాత టోర్నీలో అద్భుతమైన పునరాగమనం చేసి టైటిల్‌ను సాధించడంపై ప్రధాని ప్రశంసించారు. ఢిల్లీ చేరుకున్న తర్వాత మహిళా జట్టుకు హోటల్‌లో డ్రమ్స్, పూలతో ఘన స్వాగతం లభించింది. ప్లేయర్లు, కోచ్ అమోల్ మజుందార్ కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ప్రధానమంత్రి మోడీ జట్టును అభినందించారు. భారత క్రికెట్ ఈ చారిత్రాత్మక క్షణం కలల విజయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రధానికి 'నమో' అని ఉన్న జెర్సీని అందజేశారు. 2017 వరల్డ్ కప్ ఫైనల్‌లోభారత్ చివరివరకూ పోరాడినా విజయం సాధించలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలిరాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్రమోడీని కలిసింది. తాజాగా ఆవిషయం ప్రధాని గుర్తుచేసారు. ప్రధానికి ప్రపంచకప్ ట్రోఫీతోపాటు నమో-1 అని రాసి ఉన్న జెర్సీని కూడా అందించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు

>> కుండా కార్యాలయం గేట్లు మూసేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తనిఖీ చేస్తున్నామని ఎసిబి అధికారులు వివరించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి అధికారులు దాడులుచేశారు. కార్యాలయం తలుపులు మూసేసి సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించారు. కార్యాలయంలోనికి ఎవరినీ అనుమతించలేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్నట్లు గత కొంతకాలంగా తీవ్ర అరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రంగంలోకి దిగిన ఎసిబి అధికారులు కార్యాలయంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. అధికారుల సోదాలతో అప్రమత్తమైన డాక్యుమెంట్ రైటర్లు తమ షాపులకు తాళం వేసుకుని పరారయ్యారు. గతంలోనూ రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఎసిబి అధికారులు దాడులు చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దస్తావేజుల తనిఖీలు చేపట్టారు. దీంతో సబ్ రిజిస్ట్రేషన్ వద్దనున్న నోటరీ, దస్తావేజుల రైటర్లు కార్యాలయాలు మూసివేశారు. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అనిశా అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కార్యాలయానికి తలుపులు వేసి పలు రికార్డులు పరిశీలించారు. ఆ సమయంలో సబ్ రిజిస్టర్ సెలవులో ఉన్నారు. కార్యాలయంలోని పలు కీలక ఫైళ్ల స్వాధీనం చేసుకున్నారు. అనిశా అధికారులు సిబ్బందిని పిలిచి పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు.

**నెల్లూరు స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు**



నెల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న ఎసిబి అధికారులు

నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి డిఎస్పి రామకృష్ణుడు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అనధికారిక వ్యక్తులు, స్టాంపు రైటర్లు హల్చల్ చేస్తుండడాన్ని ఎసిబి అధికారులు గుర్తించారు. ఈ తనిఖీలకు సంబంధించి ఎసిబి డిఎస్పి రామకృష్ణుడు మాట్లాడుతూ తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా స్టోన్ హౌస్ పేట కార్యాలయంలో సోదరుల నిర్వహించామనితెలిపారు. ఈ సబ్‌రిజిస్టర్ కార్యాలయంపై తరచూ ఫిర్యాదు అందుతున్నాయని పేర్కొన్నారు. తమ తనిఖీల్లో కార్యాలయం లోపల సంబంధం లేని వ్యక్తులు తిష్ట వేసి ఉండడాన్ని గుర్తించామని తెలిపారు. కార్యాలయ సబరిస్తారు ప్రస్తుతం సెలవులో ఉన్నారని, సోదాలు గురువారం కూడా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సోదాల్లో కార్యాలయం లోపల ఉన్న అనధికారిక వ్యక్తుల నుండి కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎంత నగదు స్వాధీనం చేసుకున్న విషయం ఆయన వెల్లడించలేదు. పూర్తి స్థాయిలో సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతానని డిఎస్పి తెలిపారు.

## తిరుమల లడ్డూ నాణ్యత పెంచాం

>> మార్పులు తీసుకొచ్చాం లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం, అన్న ప్రసాదంలో వడను తీసుకొచ్చామని చెప్పారు. తిరుపతి స్థానికులకు నెలలో ఒక మంగళవారం 3వేల మందికి స్వామివారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. గతంలో టూరిజం టికెట్లు 4వేల వరకు ఇచ్చేవారు, అవి బ్లాక్‌మార్కెట్‌కు వెళ్లేవని, టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నామన్నారు.. తిరుమలలో కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లకు స్వామివారి పేర్లు వచ్చేలా పెట్టాం స్విమ్స్ ఆస్పత్రి నిర్వాహణ,అభివృద్ధి, ఆర్థిక వనరుల సమీకరణ కోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా స్విమ్స్ ఆస్పత్రికి రూ.71 కోట్లు ఇచ్చామన్నారు. బ్రేక్ దర్శనం సమయాల్లోనూ మార్పులు తీసుకొచ్చాం శ్రీవారి ట్రస్ట్ ద్వారా 5వేల శ్రీవారి ఆలయాలు నిర్మించాలని తీర్మానించామన్నారు. తిరుపతి-తిరుమల మధ్య ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు, టిటిడికి వంద ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వాలని కేంద్ర మంత్రి కుమారస్వామిని కోరామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో నిత్యాన్న ప్రసాదం ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇప్పటికే కొన్ని ఆలయాల్లో ప్రారంభమైందన్నారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సహాయంతో అలిపిరి పాదాల మండపం పునః నిర్మాణం చేస్తామన్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయాల నిర్మించబోతున్నాం ఇప్పటికే రెండు రాష్ట్రాలు ఆమోదం తెలిపాయని తెలిపారు. ఒంటిమిట్టలో భక్తుల సౌకర్యార్థం వంద గదులతో వసతి గృహ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్వీ గోశాల అభివృద్ధికి నిపుణుల కమిటీ కమిటీ సూచనల మేరకు గోశాలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార ప్రాంతాల్లో ఆలయాలు,భజన మందిరాలు నిర్మిస్తామని, వీటి సంఖ్య పెరగవచ్చునని చెప్పారు. పరకామణిలో చోరీ ఘటనపై సీఐడీ ఎంక్వైరీ కొనసాగుతోందన్నారు. తిరుపతిలో ఉన్న ఫ్లైఓవర్ పేరును గత ప్రభుత్వం శ్రీనివాస సేతుగా మార్చింది ఫ్లైఓవర్‌కు తిరిగి చంద్రబాబు పెట్టిన గరుడ వారధిగా పేరు మార్చామన్నారు. గత ప్రభుత్వం అలిపిరిలో ముంతాజ్ హోటల్ కోసం 20 ఎకరాలు కేటాయించింది, ముంతాజ్ హోటల్ భూముల లీజును రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవలోక్, ముంతాజ్ హోటల్స్, ఎంఆర్‌కేఆర్ ప్రోపర్టీస్,.. టూరిజం హోటల్ మేనేజ్మెంట్ కాలేజీకి ఇచ్చిన 50 ఎకరాల భూమిని టిటిడికి కేటాయించాలని తీర్మానించామన్నారు. పోటు కార్మికులకు జీఎస్టీ కట్ కాకుండా..వారి వేతనం పెంచాం, స్విమ్స్ హెల్త్ కార్డులు వచ్చేలా చర్యలు తీసుకున్నాం, 650 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, డ్రైవర్లను రెగ్యులరైజ్ చేయాలని తీర్మానం చేశామని చెప్పారు. గత ప్రభుత్వం 1500 షాపులు అక్రమంగా కొండ మీద నెలకొల్పింది వాటిని క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. భక్తులకు టిటిడి సిబ్బంది మెరుగైన సేవలు అందించడానికి.. ఉద్యోగులకు నేమ్ బ్యాడ్జ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు, స్విమ్స్‌లో మెడికల్ మాఫియా నడుస్తుంది.. దీనికి అడ్డుకట్ట వేస్తూ షాప్స్ నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్విమ్స్ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం... స్విమ్స్ ఆధ్వర్యంలో మెడికల్ షాపుల నిర్వహణ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. తిరుపతి ఎయిర్ పోర్టుకు శ్రీ వేంకటేశ్వరా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అని నామకరణం చేయాలని నిర్ణయించామని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని క్యాబినెట్‌లో చర్చించి, కేంద్రానికి సిఫార్సు చేయడానికి సన్నాహాలు చేస్తోందని తెలిపారు. అమరావతిలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో అనేక అక్రమాలున్నాయి చేసిన డిజైన్‌కు, నిర్మించిన ఆలయానికి సంబంధం లేదని పేర్కొన్నారు. 175కోట్ల రూపాయల వ్యయంతో అమరావతిలోని శ్రీవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, గత యేడాది వైకుంఠ ఏకాదశి ఘటనను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. సైబర్ నేరాలు అరికట్టేందుకు తిరుపతిలో సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేశామని, శ్రీవాణి దర్శనం సమయాలను మార్చడంతో భక్తులకు దర్శనం సులభతరమైందన్నారు. రూ,30 కోట్లతో కరీంనగర్‌లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నామని తెలిపారు. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు ఉదయం 10.30కి ఉండేవని,ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజాముకి మార్చామన్నారు.

## పరకామణి ఆస్తులపై దర్యాప్తు మొదలు

>> రవిశంకర్ అయ్యన్నార్ తిరుమల పోలీసుల నుండి ఎఫ్ఐఆర్, సిడి డికార్డులు, సిసికెమెరాల పుటేజీలను స్వాధీనం చేసుకుని గత నెలలో హైకోర్టుకు సమర్పించారు. ఇంకా మరింత లోతుగా సమగ్రదర్యాప్తు చేపట్టి పరకామణిలో చోరీతో కూడగట్టిన ఆస్తుల వివరాలు సేకరించాలని, ఎక్కడెక్కడ ఎంత మేరకు ఉన్నాయనే ఆధారాలు,లోక్‌అదాలత్‌ద్వారా మధ్యవర్తిత్వం జరిపి లబ్ధిపొందిన వారి వివరాలు,వారికి సంబంధించిన ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు,డిజిటల్ పేమెంట్స్ వివరాలను డిసెంబర్ 2వతేదీ హైకోర్టుకు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిఐడి ఎస్పీ గంగాధర్,లీగల్‌అడ్వయిజర్ లక్ష్మణరావు, ముగ్గురు డిఎస్పీలు, ఆరుమంది సిఐలు సిబ్బంది మొత్తం 20మంది బృందం తిరుపతికి చేరుకుంది.మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పలుకోణాల్లో సమాచారం రాబట్టారు. ఈ వివరాలతో మరింతగా అక్రమాలపై, అవినీతిపై సమాచారం రావాలని బుధవారం సాయంత్రం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో మీడియాప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

**9440700921కు వాట్సాప్ చేయండి:**

తిరుమల పరకామణిలో చోరీచేసి దానిద్వారా విలువైన ఆస్తులు కూడగట్టారని, కుటుంబసభ్యుల పేరున ఉంచారని, అయితే ఆ వివరాలు తెలిసిన వ్యక్తులు ఎవరైనా 9440700921 నంబర్‌కు వాట్సాప్‌ద్వారా తెలియజేయాలని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసానిచ్చారు. ఇంకా మెయిల్ ఐడిని కూడా తెలిపారు. వివరాలు అందిస్తే మా విచారణ మరింత వేగవంతంచేస్తామని అన్నారు.

ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులుసమర్పించే కానుకల హుండీ ఆదాయం లెక్కించే పరకామణిలో అక్రమాలు జరిగాయనేది తెలిసిందన్నారు. ఇప్పటికే తిరుమల పరకామణిలో అవకతవకలపై విచారణ మొదలుపెట్టామని డిజి తెలిపారు. పరకామణిలో జరిగిన అవినీతిపై అప్పటి టిటిడి అధికారులు, గత బోర్డు సభ్యులు, పోలీస్ అధికారులు, ఇతర సిబ్బందిని విచారణ చేస్తామన్నారు. ఐదు టీమ్‌లుగా పరకామణి కేసు దర్యాప్తు చేపడతామని చెప్పారు. పరకామణిలో అధికారుల విధులు, వారి పాత్ర, బాధ్యత, జీయర్‌వ్యవస్థ బాధ్యతలు వంటి అంశాలపై విచారణ చేయనున్నామన్నారు. 1980వ సంవత్సరం నుండి సివి రవికుమార్ తిరుమల పెద్దజీయర్ మఠంలో పనిచేస్తూ పరకామణిలో గుమస్తాగా ఉన్నారన్నారు. అప్పటినుండి ఆయన వ్యవహారాలపై విచారణ చేస్తామన్నారు. ఆదాయం, ఆదాయానికి మించిన ఆస్తులు, బ్యాంకులా ఖాతాలు, లావాదేవీలు, సిసికెమెరాలు పుటేజీల రికార్డులు, ఇతర అంశాలపై దర్యాప్తు మొదలవుతుందన్నారు. అతనికి సంబంధించి ఆస్తులు తిరుపతి, కర్నాటక, హైదరాబాద్ మరికొన్నిచోట్ల ఉన్నట్లు తెలిసిందన్నారు. నిందితుడు రవికుమార్ హైదరాబాద్‌లో ఉన్నాడని తెలిసిందని, అతడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే శ్రీవారికానుకల క్రింద అతని నుండి గత బోర్డు రాబట్టిన 14కోట్ల రూపాయలు ఆస్తులు టిటిడికి అప్పగించినవే దానివిలువ మార్కెట్‌లో 40కోట్ల రూపాయల మేర ఉంటుందనే విషయాన్ని డిజి రవిశంకర్ మీడియాకు వెల్లడించడం సంచలనంగామారింది. అదేగాక రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని డాక్యుమెంట్‌లు, గిఫ్ట్‌డీడ్ రూపంలో రిజిష్టర్ జరిగినవి పరిశీలించాల్సి ఉందన్నారు.ఈ మీడియా సమావేశంలో సిఐడి బృందం పాల్గొంది.

## వారం - వర్జ్యం

06-11-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
పాడ్యమి మ.2.56, స్వాతి కార్తె
భరణి ఉ.6.34, కృత్తిక తె.3.28
వర్జ్యం : ఉ.10.35-1.23
దు.ఉ.9.57-10.43, 2) మ.2.33-3.19
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలోని నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**వృషభం:** మీ కృషిని, పట్టుదలను అందరూ మెచ్చుకుంటారు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు.

**మిథునం:** దానధర్మాల వంటి పుణ్యకార్యాచరణ పట్ల మక్కువ పెరుగుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణకు తగినంత ఆర్థిక వనరులు సమకూరడం కష్టమవుతుంది. ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం.

**సింహం:** వృత్తి విషయంలో కొంత ఓర్పును పాటించుట అవసరమవుతుంది.ఆభరణాలు కొనుగోలుచేస్తారు. వాహన సౌఖ్యం కలదు.

**కన్య :** మధ్యవర్తిత్వానికి దూరంగా ఉండండి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**తుల :** సహోదర, సహోదరీ వర్గము కొన్ని కారణముల వలన దూరంగా ఉంటారు. ఆర్థిక పరిస్థితి సానుకూలంగా ఉండదు.

**వృశ్చికం:** సంతాన స్థిరత్వం, మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది. వస్తు, వాహనాలు కొనుగోలుచేస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. ఆస్తి తగాదాలు తీరి లబ్ధి పొందు తారు. బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు.

**మకరం:** అందరిలోనూ ప్రత్యేకంగా గుర్తింపు లభిస్తుంది.సభలలో పాల్గొంటారు.షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** వాహనాలు, భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**మీనం:** ఆస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. మానసిక ప్రశాంత పొందుతారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్టీ లైన్ దాటితే చర్యలు

**-ఇక ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి**

**- 15లోగా గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి**

**- టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు ఆదేశం**



టెలీకాన్ఫరెన్స్‌లో టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 5:** నియోజకవర్గాల్లో సరిగా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించి ఉంటే మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్' కు 4వేల మంది ఎందుకు వస్తారు? అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షుడు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించార తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయాలి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టడంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు.

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కార్తికపౌర్ణమి వేళ కపిలేశ్వరునికి అన్నాభిషేకం



**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేళ కపిలేశ్వరునికి అన్నాభిషేకం జరిగింది. ఉదయం 2గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి అనంతరం అభిషేకం, అర్చన నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12గంటల నుండి 4గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. సాయంత్రం భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. మళ్లీ సాయంత్రం ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేశారు. రాత్రి 7.30గంటల నుండి 8.30గంటల వరకు సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా నిర్వహించడంతో కార్తీకపౌర్ణమి ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,నవంబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు 7వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్‌తో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## గరుడసేవతో భక్తుల పులకింత



**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో కార్తీకపౌర్ణమి రోజు గరుడ్మంతునిపై గరుడాద్రివాసుడు ఆలయ మాఢవీదుల్లో ఊరేగిభక్తులను కటాక్షించాడు. బుధవారం రాత్రి అత్యంత విశిష్టమైన, పౌర్ణమి సందర్భంగా గరుడసేవ జరిగింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి సాయంత్రం నిత్యకైంకర్యాలు అనంతరం వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూర హారతులిచ్చి వాహనాన్ని బయలుదేరించారు. గరుడునిపై మలయప్ప ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడసేవకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తిరుమలలో జరిగే గరుడసేవరోజు భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకుంటే తమ పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని ప్రశస్తి.ఈ వాహనసేవలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి ,అర్చకులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకపౌర్ణమి రోజు బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని సినీప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కొరియోగ్రాఫర్ రాజు, సుందరం మాస్టర్‌తో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలి

**విజయవాడ, ప్రభాతవార్త నవంబర్ 5:** విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు రాష్ట్ర రెవిన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని కోరారు. ఒకే క్యాడర్లో 17 సంవత్సరాలుగా సర్వీస్ చేస్తున్న విఆర్వోలకు 15 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి డిప్యూటీ తాహసిల్దార్ పే స్కేల్ ఇవ్వాలని, 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించాలని, 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీ మ్నారాయణ లతో కలిసి రెవిన్యూ శాఖ మంత్రిని శాలువ తో సత్కరించి భీమవరం మావుళ్ళమ్మ మెమెంటో అందించారు.

### జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన వైసీపీ మాజీ ఎంఎల్ఏ,నేతలపై కేసు

**విజయవాడ,నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పామర్రు మాజీ ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్ పలువురు వైసీపీ నేతలపై కృష్ణాజిల్లా పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటనలో వీరంతా పోలీసు నిబంధనలను అతిక్రమించారని,విధులకు ఆటంకం కల్గించారని అందులో పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం,గోపువానిపాలెం వద్ద హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించవద్దని సిఐ చిట్టిబాబు మంగళవారం వైకాపా నేతలను కోరారు. ఈ క్రమంలో తమ ఇష్టంమటూ అనిల్,ఇతర వైకాపా నేతలు,పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో వారిపై బుధవారం కేసు నమోదు చేశారు. డ్రోన్ విజువల్స్ ద్వారా గుర్తించి మిగిలిన వారిపైనా కేసులు పెడతామని సిఐ చిట్టిబాబు తెలిపారు.

## మూడు దశల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కుల అభివృద్ధి

**- ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులు - మౌలిక వసతుల కల్పనకు హాడ్కో రుణం**

**విజయవాడ,నవంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని 175 నియోజక వర్గాల్లో దశల వారీగా ఎంఎస్ఎంఈ పార్కులు/ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది., యువతకు, మహిళలకు విస్తారంగా స్వయం ఉపాధి కల్పన.ఉత్పత్తులకు మార్కెటింగ్ తదితరంశాల్లో ప్రోత్సాహించే దిశలో ప్రభుత్వం దశల వారిగా ఈ పార్కులు ఏర్పాటు చేస్తుంది.మొదటి దశలో 56 పార్కులను అభివృద్ధి చేస్తోంది. మిగిలిన వాటి అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఏపీఐఐసీకి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అవసరమైన చోట ప్రైవేటు భూములను కూడా సేకరించాలని కలెక్టర్లను కోరింది. మొత్తం 175 పార్కుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122,ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను రుణంగా తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతించింది. మొదటి దశలో 56 పార్కులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇందులో 11 పార్కులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 39 పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. మూడు నియోజక వర్గాల్లో ఇప్పటికే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక పార్కులు ఉన్నాయి. మూడు చోట్ల మౌలిక సదుపాయాలను కల్పించింది. మిగిలిన పార్కుల అభివృద్ధికి అవసరమైన భూములను సేకరించడంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసే పార్కులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది.మిగిలిన 119 పార్కులను రెండు దశల్లో అభివృద్ధి చేస్తారు. వీటిలో 102 పార్కులకు అవసరమైన భూములకు సంబంధించి వివిధ జిల్లాల కలెక్టర్ల నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. 66 చోట్ల మాత్రమే భూములు ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అనువైనవిగా ఉన్నట్లు పరిశ్రమల శాఖ అధికారులు భావిస్తున్నారు. పూర్తిగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న 25 పార్కులను రెండో దశలో పూర్తి చేస్తారు.సాధ్యమైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి, మూడో దశలో పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ప్రైవేటు పార్కుల విధానం కింద 3 పార్కులను అభివృద్ధి చేసేందుకు అధికారులు అనుమతించారు. 14 పార్కుల కోసం భూములను గుర్తించాల్సి ఉంది.మౌలిక సదుపాయాలు కల్పించే భాధ్యత ఏపీఐఐసీ అప్పగించింది., ఏర్పాటుకు అవసరమైన భూములు సేకరించడంతో పాటు, వాటిలో మౌలిక సదుపాయాలను ఏపీఐఐసీ కల్పిస్తోంది. ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణకు హాడ్కో నుంచి రూ.5వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు రుణాన్ని ఇచ్చేందుకు హాడ్కో కూడా అంగీకరించింది.

## పిఎంజెవికె పనుల కోసం రూ.203.69కోట్లు విడుదల

**- రాష్ట్రంలో మైనార్టీల వికాసానికి 'జన్ వికాస్' ద్వారా విస్తృత మౌలిక వసతులు**

**- రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



సచివాలయంలోని మంత్రి పేషి వివరాలు వెల్లడిస్తున్న ఎన్ఎండి ఫరూక్

**సచివాలయం,నవంబర్ 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం (పిఎంజెవికె) ద్వారా మైనార్టీల సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్ర బడ్జెట్ 2025-26ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనార్టీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్‌లో పిఎంజెవికె కింద రూపొందించిన పనులు,అభివృద్ధి ప్రణాళిక,ఆర్థిక తోడ్పాటు తదితర వాటి పూర్తిగా రూ.203.69కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు.మైనార్టీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి,సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో,రాష్ట్రాల భాగస్వామ్యంతో పిఎంజేవికే పథకానిన అత్యంత పటిష్టంగా,పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు,కేంద్ర మైనార్టీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనార్టీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-26ఆర్థిక సంవత్సరాలో పీఎంజేవికే పనుల కోసం నిధులు విడుదల చేయడంతో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కోసం ఎఐ పోర్టల్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం ఏఐ పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. దేశం లోనే తొలి ఏఐ టెక్నాలజీ ఆధారిత పోర్టల్‌గా ఇది నిలవనుంది. 'నైపుణ్యం' పేరిట అందుబాటులోకి రానున్న ఈ పోర్టల్ రాష్ట్రంలో యువతకు నైపుణ్యం శిక్షణ,ఉపాధి కల్పించేందుకు వేదిక కానుంది. అభ్యర్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు కృత్రిమ మేథతో ఇంటర్వ్యూను ప్రవేశపెడుతోంది. ప్లంబర్ నుంచి బీటెక్ టెక్నాలజీ విద్య వరకు ప్రతి అభ్యర్థి సామర్థ్యాన్ని పోర్టల్ లోని ఏఐ అంచనా వేస్తుంది. నిరుద్యోగులు తమ అర్హతలతో ఏఐని వినియోగించి రెజ్యూమ్‌ను సైతం ఇందులో తయారు చేసుకోవచ్చు. నవంబరు 14,15 తేదీల్లో విశాఖలో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఈ పోర్టల్‌ను ఆవిష్కరించనున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద నున్న అన్ని రకాల డేటాను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ 'ఈ-శ్రమ్,ఆధార్,డిజి లాకర్,ఈపీఎఫ్, ఆదాయ పన్ను చెల్లింపుదారుల వివరాలను పోర్టల్‌కు అనుసంధానించనున్నారు. అంటే వీటి ద్వారా ఎవరైనా ఇప్పటికే ఉద్యోగంలో ఉంటే ఆ వివరాలు కూడా తెలుస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నున్న పాఠశాల స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్య వరకు ఉన్న వివిధ విభాగాల డేటాను అనుసంధానిస్తారు. ఆర్థికశాఖ వద్ద నున్న ఉద్యోగుల డేటాను లింక్ చేస్తారు.

## రామచంద్రపురంలో బాలిక హత్యా? ఆత్మహత్యా? దర్యాప్తు ప్రారంభించిన ఎస్పీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూరో, నవంబర్ 5, (ప్రభాతవార్త):** కోనసీమ జిల్లా రామచంద్రపురం లోని ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న చిర్రా రంజిత (10) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని వెంకటజీవిగా పడి ఉన్నది. పాఠశాల నుంచి ఇంటికి రాగానే తల్లికి ఫోన్ చేయగా నేను త్వరగా వస్తాను నువ్వు ఇంట్లో ఉండు అని తల్లి చెప్పగా సరేనని బదిలిచ్చినది.అనంతరం తల్లి సునీత ఇంటికి వచ్చి తలుపులు ఎంతసేపటికి తీయకపోవడంతో బద్దలు కొట్టి చూడగా ఫ్యాన్ కి ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించడంతో స్థానికుల సహాయంతో ముళ్ళు ఇప్పడానికి ప్రయత్నించగా అవి చాలా కష్టతరంగా ఉండటంతో, తన కూతురిది ఆత్మహత్య కాదని హత్య అని వాపోయింది. మూడు సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉండడంతో ఇంటి యజమాని కుమారుడు జాకీర్ హుస్సేన్ పై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు హుస్సేన్ అదుపులో తీసుకుని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం న్యాయం చేయాలన్నారు.

## కారు సహా 5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**- తమిళ స్మగ్లర్ అరెస్టు**

**యర్రావారిపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త:** కారుతో సహా 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్‌ను అరెస్టు చేసినట్లు చిత్తూరు జిల్లా భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలిపారు. ఎర్రచందనం కించ ప్రాంతం నుండి యల్లమంద మీదుగా వేలూరుకు ఎర్రచందనం అక్రమ రవాణా అవుతోందని అందిన రహస్య సమాచారం మేరకు భాకరాపేట రేంజ్ అటవీ సిబ్బందితో కలసి ఉస్తికాయల పెంట బీట్ పరిధిలోని యల్లమంద వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. తీసుకొని అందులోని తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన అజిత్ కుమార్ మురళి అను స్మగ్లర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కారు తో సహా 5 ఎర్రచందనం దుంగలు అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. కారు ఎర్రచందనం తో సహా వాటి విలువ సుమారు 5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ లు వై.రాజేష్ కుమార్, ఎం. సదాశివయ్య, సి. ప్రదీప్ చంద్, సి.రవి, జె.బి. నిఖిల్, డ్రైవర్ లు హెచ్. శంకర్, ఎన్. రోహిత్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో కేసన శంకరరావు, బిసి నేతలు

## బిసిల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలి

**రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు**

**గుంటూరు విద్య, నవంబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించి, ఆపై జనాభా దామాషా మేరకు బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. స్థానిక గుంటూరు చుట్టగుం లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో ఆ మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల9 న విజయవాడ రాఘవయ్య పార్కు ఎదురుగా ఉన్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం లో ఉదయం 10 గంటల నుండి జరుగు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం,బీసీల అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలైన ..చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరపాలన్నా,ముందుగా కుల గణన చేయడం తప్పనిసరన్నారు. బీసీలలో ఏఏ కులాలవారు ఎంతెంత మంది ఉన్నా రో తెలియకుండా,ఎవరికి ఎంతని రిజర్వేషన్లు అమలు చేయాలో తెలియదన్నారు. న్యాయ రాజ్యాంగపర ఆటంకాలు రాకుండా, డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఏంపరికల్ డేటా తో సమగ్ర కుల గణన జరగాలన్నారు. బీసీ రిజర్వేషన్ల లో కూడా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరగాలంటే ఏబిసిడిలుగా వర్గీకరించాల్సి ఉందన్నారు. సుప్రీం కోర్టు 50 శాతం పరిమితిని అధిగమించేలా మరో చట్టం చేయాల్సి ఉందన్నారు. అందుకు పార్లమెంటుచే రాజ్యాంగ సవరణలు చేయించి,బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్9 లో పెట్టించాలన్నారు. 2026 మార్చి కల్లా స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్నందున ఆరు నెలలు అటు ఇటుగా ఎన్నికలు నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నందున,ఈ మొత్తం ప్రక్రియను త్వరితగతన పూర్తి చేసి,స్థానిక సంస్థలలో బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.

## ఎపిఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో ఇ-వి చార్జింగ్ స్టేషన్లు: సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతిరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారుల వెంట ఎలక్ట్రిక్ వెహికల్ (ఈ-వి) చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసే అంశాన్ని ఏపిఎస్పీడిసిఎల్ పరిశీలిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. బుధవారం తిరుపతి వున్న ఏపిఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నుండి డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, కె.గురవయ్య, కె,రామమోహన్ రావులతో కలిసి 9జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరేన్స్‌లో సిఎండి మాట్లాడుతూ 'సంస్థ పరిధిలోని 9జిల్లాల్లో జాతీయ రహదారి పక్కనున్న సబ్ స్టేషన్ల ప్రాంగణాల్లో ఈ-వి చార్జింగ్ స్టేషన్లకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఉన్న చార్జింగ్ స్టేషన్లను పరిశీలించి, వాటి పనితీరును అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ స్టేషన్లతో పాటు ప్రభుత్వ భూములు, ఆసుపత్రులు తదితర ప్రాంతాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశంపై వారంలోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఎస్ఈలకు ఆదేశాలు జారీ చేసారు. ఏపిఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలోని 9జి ల్లా ల్లో ఒక్కో జిల్లాలో 100మంది విద్యుత్ ఉద్యోగుల గృహాల్లో ప్రయోగత్మకంగా ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రణాళిక ఉందన్నారు. ఈ-వాలెట్ రీచార్జ్ ప్రక్రియ, ఎస్ఎంఎస్ అలర్టులు వంటి అంశాలను పరిశీలించి, పూర్తిస్థాయిలో నమ్మకం కలిగిన తర్వాతే వినియోగదారులకు అమలు చేయాలని ఆయన సూచించారు. అలాగే 11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల అమర్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్ల వ్యవస్థాపనను సకాలంలో పూర్తి చేయాలని సిఎండి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ జె.రమణాదేవి, సూపరింటెండింగ్ ఇంజనీర్లు చంద్రశేఖర్‌రావు, ఇస్మాయిల్ అహ్మద్, రాఘవేంద్ర, శేషాద్రి శేఖర్, రమణ, ప్రదీప్‌కుమార్, సుధాకర్, సంపత్ కుమార్, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**ముఖేష్ కుమార్ మీనా**

**విజయవాడ నవంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సాధారణ పరిపాలన రాజకీయం, అబ్కారీ, గనులు ) ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. మంగళగిరి అబ్కారీ కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఆయా జిల్లాల అబ్కారీ అధికారులు, అసిస్టెంట్, డిప్యూటీ కమిషనర్ల తో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ములకల చెరువు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. నేరం జరిగిన సందర్భంలో పాటించాల్సిన సాధారణ ప్రోటోకాల్ ను అనుసరించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై రాష్ట్ర స్థాయిలో అబ్కారీ కమీషనర్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ లు 15 రోజులకు ఒకసారి, ముఖ్య కార్యదర్శిగా తాను నెలకు ఒకసారి అన్ని విషయాలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. అబ్కారీ శాఖలో వ్యవస్థీకృత అవినీతి కథనాలు వస్తున్నాయని, ఏ ఒక్కరు అక్రమార్జనకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారాలలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారని చెప్పారు. అబ్కారీ శాఖ పనితీరును మరింత మెరుగు పర్చుకునే స్థితిలో పని తీరు ఉండాలన్నారు.అబ్కారీశాఖ సంచాలకులు చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ వాస్తవ ఉత్పత్తి సామర్థ్యం కల్లు విక్రయాల పరిణామాలను తరచు గమనిస్తూ ఉండటం తప్పని సరి అన్నారు. అధికారులు దేవ కుమార్, అనసూయదేవి,నాగ లక్ష్మి,అరుణరావు, ఎప్టీ చంద్రశేఖర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

6-11 pg4.qxd:6 -11 pg4.qxd 1/1/02 7:16 AM Page 1



వార్త

కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు. అప్పుడు అన్నీ పొరపాటే చేస్తావు.

న-బల్తజాన్

# ట్రంప్ జాతకం తలకిందులు!


అమెరికాలో రాష్ట్రాల గవర్నర్‌ల ఎన్నికల్లోట్రంప్ పార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు కట్టకట్టుకొనిఓటమి పాలయ్యారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులు గెలిచి విజయకేతనం ఎగురవేశారు. ఆనాడు ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టిన నాటి నుంచి తీసుకున్న నిర్ణయాలు చాలా సందర్భాల్లో ఎదురొచ్చాయి. చాలా నిర్ణయాలను అమెరికన్లే వ్యతిరేకించారు. కళ్లకు కనపడిన వారందరినీ హెచ్చరికలు చేసి భయభ్రాంతులను చేయడం, విచక్షణ లేని వాగాడంబరం ఆయన్ని పరాజయం అంచున నిలబెట్టింది. మంచి నిర్ణయాలు తీసుకున్నారని జనం భావిస్తే వాటికి తుది ఆమోదముద్రగా ముందున్న ఎన్నికల్లో ప్రజలు అభినందన పూర్వకంగా ఓట్లిచ్చి ఆయా పార్టీల అభ్యర్థులను ఆదరించేవారు. లేకంటే తిరస్కరించడం మామూలే. గవర్నర్, మేయర్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ బంధువు ఒకరు సిన్సినాటి మేయర్ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. వివిధ రాష్ట్రాల్లో ట్రంప్ వ్యతిరేకులపైనే జనం మొగ్గు చూపారని అర్థమౌతోంది. అమెరికాలో ఎన్నికల్లో ఎదురుపడేవి రెండే రెండు పార్టీలు. ఒకరు ఓడితే మరొకరు నెగ్గినట్లే.ఎప్పుడూ ఇవే అంచనాలుప్రాతిపదికగా జనంలో అభిప్రాయాలు ఏర్పడుతాయి. ఈసారి ఎన్నికల్లో మాత్రం ట్రంప్ పార్టీ అభ్యర్థులకు అపజయం తప్పదనే విషయం మీడియ ముందుగానే అంచనావేసింది. అందుకే వీలుగానే విశ్లేషణలను వెలువరించింది.కాగా బ్యాలెట్ పేపర్లపై తన పేరు లేకపోవడం వల్లనే రిపబ్లికన్ అభ్యర్థులంతా ఓటమి పాలయ్యారని ట్రంప్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. ఎన్నికల్లో గెలుపోటములు ఎలా ఉంటాయో చెప్పలేకపోయినా వాటి పర్యవసానాలు ఏమి సూచిస్తున్నాయో విశ్లేషించడం తేలిక. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలపై కక్షకార్పణ్యాలున్నట్లు ఈర్ష్యాసూయలతో ట్రంప్ వరుసగా ఒక పద్ధతి లేకుండా సుంకాలు విధిస్తూ లొంగి వచ్చిన వారికి సుంకాలు తగ్గిస్తూ, రాని వారికి రాలేని వారికి సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాలు విమర్శలకు గురయ్యారు. ఏదో మిశ్రమ స్పందన అయి ఉంటే కొన్నిసీట్లేనా రిపబ్లికన్ పార్టీ గెలిచి ఉండేది. కానీ ఒక్కటంటే ఒక చోట కూడా గెలిచిన సందర్భం లేదు. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడి హోదాలో భారత దేశం మీద కాలుదువ్వడం అక్కడున్న భారతీయులెవరికీ రుచించలేదు.పైగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు, ట్రేడ్ డీల్ కుదరకపోతే ఇక చూస్కో! అనే గంతులు భారతీయేతరులకు కూడా నచ్చలేదు.కేవలం యేడాది పాలనలోనే ట్రంప్‌పై తీవ్ర వ్యతిరేకతలు ఉండబట్టే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులకు తగినన్ని ఓట్లు పడలేదు. ఒకసారి గెలిపించి అత్యున్నత స్థానానికి పంపిన వారు, తమకు, తమ మనుగడకు ఏమాత్రం ఇబ్బంది అవుతోందన్నా వేచి చూసి అనంతర ఎన్నికల్లో ఓటర్లు చాచికొడతారన్న ఎన్నికలతత్త్వం ట్రంప్‌కుబోధపడినట్లు లేదు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో న్యూయార్క్ ఎన్నికలలో భారీ ఓటింగ్ నమోదైంది. సుమారు రెండు మిలియన్లకుపైగా నగర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.న్యూయార్క్ నగర తొలి ముస్లిం మేయర్‌గా భారతీయ మూలాలున్న జోహ్రాన్ మామ్దానీ (34) చారిత్రక విజయం సాధించారు. ఆయన బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ మీరానాయర్ కుమారుడు.వామపక్ష అభిలాషలున్న వ్యక్తి. ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్య వంటి భరోసా ఇవ్వడం వలనే గెలిచి ఉండొచ్చునని విశ్లేషకుల అంచనా. టారిఫ్‌లపై ఫెడరల్ చట్టాల్ని ఉల్లంఘించారన్న ఆరోపణలతో ట్రంప్ నిర్ణయాలపైదాదాపు 50 కేసులు నమోదయ్యాయి. పైగా షట్‌డౌన్ కూడా ట్రంప్ అనుకూల అభ్యర్థుల ఓటమికి కారణం. ఈ విషయాన్ని ట్రంప్ కూడా అంగీకరించారు. నిజానికి అమెరికా చట్టసభ సభ్యులు మధ్య కీలక బిల్లులపై సయోధ్య కుదరకపోవడంతో 36 రోజులుగా 'షట్‌డౌన్' కొనసాగుతోంది.ఇదికూడా అమెరికా రాజకీయాల్లోనేకాదు ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. ఇలాంటి షట్‌డౌన్ కారణంగా అమెరికా వ్యవస్థ బలహీనమైందనే ఆరోపణలు ప్రజల్నించి వినవస్తున్నాయి. గతంలో ట్రంప్ రాజ్యమేలినప్పుడు కూడా 35 రోజుల పాటు సుదీర్ఘ షట్‌డౌన్ కన్నా ఈసారి మరికొన్ని రోజులు కొనసాగే అవకాశాలు కనపడుతున్నాయి. రేపెప్పుడో ట్రంప్ దిగివచ్చినా జరిగిన నష్టాన్ని కూడగట్టడం సాధ్యం కాదు. ఇంతవరకు జరిగిన షట్‌డౌన్ కాలంలో 90వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీసు లెక్క తేల్చింది. హైదరాబాద్ మూలాలున్న భారతీయ సంతతి నేత గజాలా హష్మీ వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికయ్యారు. అమెరికాలో షట్‌డౌన్ కారణంగా ఆహార సంక్షోభం తలెత్తింది. ఫెడరల్ ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆహార సహాయంఅందడం లేదు. ఇంత జరుగుతున్నా ట్రంప్ కిమ్మన్నాస్తిగా ఉండిపోయారు. ప్రధానంగా వాణిజ్య రాజధానిగా చెప్పబడే న్యూయార్క్‌పై తీవ్ర ప్రభావం పడడంతో ఆ రాష్ట్రం స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీగా ప్రకటించుకుంది. అమెరికాలో కోట్లాది మంది అల్పాదాయ కుటుంబాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.ఇలాంటి ఆహార సంక్షోభాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ట్రంప్‌దే. కానీ ఆయనలో చిత్తశుద్ధి లేకనే రోజుల తరబడి ఆహార సదుపాయాలు నిలిచిపోయినా జోక్యం చేసుకోవడం లేదని విపక్షాలు తమ ఎన్నికల ప్రచార ప్రస్తావనలతో ప్రజల్ని ఆకట్టుకోగలగడమే ట్రంప్ అభ్యర్థులకు ఓటమి తెచ్చిపెట్టాయి. అంతర్గత సమస్యలు పరిష్కరించుకునే తరుణంలో ఇతర దేశాల కింద కయ్యానికి కాలు దువ్వుతున్న ట్రంప్‌కు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠం కాగలదు. విజ్ఞతతో వ్యవహరిస్తే ఆయనకే మేలు.

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజులకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.



మహాత్మా గాంధీ


# సమాజాన్ని సంస్కరించే విద్యా వ్యవస్థ రావాలి

*తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కేవలం ఉద్యోగాలు చేసే యంత్రాలుగా కరెన్సీ నోట్లకు ప్రతిరూపాలుగా చూడడం వలనే సమాజం అధోగతి పాలైపోతున్నది.ఒకరితో ఒకరికి సంబంధాలుండడం లేదు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనన్న నానుడి నిక్కమైకూర్చున్నది. మితిమీరిన ధనాపేక్ష,యుక్తాయుక్త విచక్షణ మరచిన అహంకారతత్వం కలుపుగోలుతనాన్ని, సంఘటితంగా మెసలేతత్వాన్ని మంటగల పడం బాధాకరం.అష్టవంకరలతో అడ్డదిడ్డంగా మారినసామాజికవ్యవస్థను సరిచేసే బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కంధాలపైఉంది. అందుకు తగిన మార్పులను ప్రభుత్వాలు నేటి విద్యావ్యవస్థలో తీసుకురావాలి.సంస్కారాన్ని, వినయాన్ని, వివేకాన్ని,సామాజిక స్పృహను కలిగించే రీతిలో పాఠ్యాంశాలలో మార్పులు రావాలి.'ధనమే పరమావధి' అనే ధోరణి మారాలి. విలువల ఆధారంగా సమాజం నడవాలంటే విద్యావ్యవస్థపై తీవ్రమైన మేథోమధనం జరగాలి. దిగజారిపోతున్న విలువలను చదువులతో సంస్కరించాలి.*



సుంకవల్లి సత్తిరాజు

సాంకేతిక వ్యవస్థ ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమానంలో ఇక నుంచి చదువులకు కూడాఅర్థం మారిపోయే అవకాశముంది. ఇప్పటికే చదువులకు, చేస్తున్న ఉద్యోగాలకు పొంతన లేకుండా పోయింది. ఉపాధికి పనికి రాని చదువులెందుకనే అభిప్రాయం నేటి యువతలో ప్రబలింది. విద్యాధికుల కంటే అరకొర చదువులతో లోక జ్ఞానం సంపాదించుకుని,తాము చేస్తున్న వృత్తిలో నైపుణ్యం సంపాదించుకుని, సంపాదనలో ముందంజలో దూసుకుపోతున్న వారిని చూసి ఆశ్చర్యపడక తప్పదు. ఆస్తులమ్ముకుని చాలీచాలని జీతాలతో జీవితాలను భారంగా నెట్టుకొస్తున్న వారికష్టాలను చూస్తుంటే నేటి విద్యావ్యవస్థను సంస్కరించవలసిన తరుణం తరుముకొచ్చిందనే భావించాలి. మానసిక వికాసాన్ని,జ్ఞానాన్ని అందించిన విద్యల సేద్యంలో సమూల మార్పులు రావాలి. నేటి విద్యార్థుల్లో చేతి వ్రాత కనుమరుగైపోతున్నది. అక్షరాలు సరిగా వ్రాయలేకపోతున్నారు.ఉచ్చారణలో స్పష్టత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. సాంకేతిక పరిజ్ఞానం మానవ మేథస్సును మింగేస్తున్నది. సాంఘిక మాధ్యమాలు సంస్కారాన్ని పాతి పెడుతున్నాయి. చరవాణి పుణ్యమా అని చిన్న వయసునుండే అశ్లీల దృశ్యాలను చూసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. చదువు సంస్కారాన్ని ప్రసాదించాలి కాని దుర్గుణాలను పెంపొందించకూడదు. దురదృష్టవశాత్తూ నేడు జరుగుతున్నది అదే. ఈ పరిస్థితులు మారాలి. వర్తమానంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు సమాజాన్ని అధోగతి పాలు చేస్తున్నాయి. ఆధునిక మానవుడు ఆటవిక ప్రవృత్తిని సంతరించుకుని, ఆటవిక ప్రస్థానం వైపు వడివడిగా అడుగులు వేస్తున్నాడు. కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతున్నది. పెళ్లిళ్ళు పెటాకులైపోతున్నాయి వివాహవ్యవస్థ ఇక గతంలా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆత్మీయబంధాలు అటకెక్కుతున్నాయి. బంధాలు,బంధుత్వాలు తెగిపోతున్నాయి.రక్తసంబంధాల మధ్య కార్చిచ్చు రగులుతున్నది. పెరటి చెట్టు వైద్యానికి పనికి రాదన్నట్లుగా కుటుంబ సభ్యులు పగవారిగా మారుతున్నారు.పరాయివారు ఆత్మీయులుగా మారుతున్నారు. 'ఎవరికి వారే యమునా తీరే' అనే రీతిలో ఒకరి పొడ మరొకరికి గిట్టడంలేదు. సంస్కారం అడుగంటి, వినయం నశించి,సద్గుణాలు లోపించి సమాజం ఒక విష సంస్కృతిలోకి నెట్టబడుతున్నది. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితులకు మూల కారణం నేటి మన విద్యావ్యవస్థఅని చెప్పక తప్పదు. పాఠ్యపుస్తకాలు కేవలం బట్టీ పట్టడానికి, పరీక్షల్లో మార్కులు సంపాదించడానికే ఉపకరిస్తున్నాయి. చదువులంటే కేవలం సంపాదన కోసమేనన్న దురభిప్రాయంఏర్పడింది. నైతిక ప్రవర్తనకు సంబంధించిన అంశాలు పాఠ్యపుస్తకాల్లో లోపించడం, విలువల గురించి బోధించకుండా కేవలం మార్కుల వైపే దృష్టి సారించడం వంటి ఆధునిక వ్యాపార దృక్పథం వలన సమాజం వికృత పరివర్తన దిశగా సాగుతున్నది. ఇప్పటికైనా మేల్కొనకపోతే మానవ ప్రపంచంలో మనిషి లక్షణాలనేవి మిగలవు. ఇప్పటికే నైతిక విలువలు అడుగంటి పోయాయి.స్వార్థం,అరాచకం,అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పసి పిల్లలపై కూడా అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల జరుగుతున్న కొన్ని సంఘటనలు క్రూరమృగాల వేటను తలపిస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయాలి. మంచి చెడుల విచక్షణ నేర్పించాలి. సాంకేతిక నైపుణ్యాన్ని నవసమాజ నిర్మాణానికి వినియోగించాలి. విద్యను స్వీయ ప్రయోజనాల కోసం,పరపీడన కోసం వినియోగించడం వలన విద్యకున్న ప్రాశస్థం నశిస్తుంది. విద్యావంతుల శాతం పెరుగుతున్నా, సమాజంలో సరైన మార్పు రావడం లేదు. అరాచకాలు,హత్యలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి. పూర్వకాలం నాటి చదువుల్లో ఉండే విలు



వలు నేటి చదువుల్లో లేవు. మనిషిని మనిషిగా గౌరవించే రోజులు పోయాయి. ఇలాంటి పరిస్థితులు ఏర్పడడానికి కారణం మంచి చెడుల గురించి చెప్పే వారు లేకపోవడమే. నేటి విద్యార్థులకు పుస్తకాలు బరువైనాయి.నేటి పుస్తకాల్లో నైతిక విలువలను బోధించే పాఠ్యాంశాలు కరువైనాయి. చదువుకు అందం సంస్కారం. వినయానికి విలువలు ఆభరణాలు. సకల సద్గుణాలకు ఆయువు పట్టు విద్య.అలాంటి చదువులను పుస్తకాల ద్వారా విద్యార్థుల మస్తకాల్లో ప్రేరేపించాలి. విద్యావ్యవస్థలో కాలానుగుణంగా అనేకమైన మార్పులు చోటు చేసుకుంటున్న మాట వాస్తవం.రాబోయే రోజుల్లో వీటి ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. విద్యావ్యవస్థ సరిగా లేకపోవడమే సమాజం సరైన దిశలో నడవలేకపోవడానికి కారణమన్న వాదన అక్షరసత్యం.చదువు సమాజానికి ఉపయోగపడడం లేదు. స్వార్థానికి, ధనదాహానికి, ఇతరులను అణగద్రొక్కే నైజానికి నేటి విద్య జీవం పోస్తున్నదనడంలో సందేహం లేదు. నేటి సమాజంలో విద్యావంతులు పెరుగుతున్నారు.అయినా విద్యావంతులను గౌరవించే పరిస్థితి కూడా నేటి సంఘంలో కొరవడింది. కారణం విద్యావంతులలో కూడా సంస్కారం, వినయం కొరవడడమే. విద్యావంతుల కంటే విద్యావిహీనులే నయం అన్నభావన ఒక్కోసారి కలగకమానదు.ఇది చాలా దురదృష్టకరం. ధనానికి దాసోహమయ్యే పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కూడా మార్పు వచ్చి వివేకానికి, సంస్కారానికి విలువ పెరిగితేనే సమాజవికాసం 'మూడు పువ్వులు ఆరుకాయలు' అన్నట్టుగా వర్ధిల్లుతుంది. ఈ మార్పు రావాలంటే విద్యావ్యవస్థ మెరుగుపడాలి.పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వలన ప్రపంచమంతా వేగంగా పరుగెడుతున్నది. విదేశీ సంస్కృతి స్వదేశీ విలువలను ధ్వంసం చేస్తున్నది. ఇతర దేశాల సంస్కృతిలోని మంచిని గ్రహించి, మన దేశ సంస్కృతిని కాపాడుకోవాలి. మన చదువుల్లో విలువలకు ప్రాధాన్యత పెరగాలి. పాతకాలం నాటి నైతిక విలువలతో కూడిన విద్యతో ఆధునిక విద్యావ్యవస్థ సమ్మిళితమై వెలుగొందాలి. "విద్యాదదాతి వినయం వినయాద్యాతి పాత్రతాం' అన్నాడు భర్తృహరి. విద్య వలన వినయం, వినయం వలన పాత్రత సిద్ధిస్తుంది. అయితే నేటి విద్యావ్యవస్థ కేవలం ధనార్జనకు, ఉద్యోగ సంపాదనకే అధిక ప్రాధాన్యతనివ్వడం వలన వినయమనే విశిష్టమైన ఆభరణం సమాజమనే కిరీటంలో చేరలేక పోతున్నది. సంస్కారం స్థానంలో కృత్రిమమైన నటనా వైదుష్యంతో కూడిన కుసంస్కారం వ్రేళ్ళూనుతున్నది.మంచికి వంచన జరుగుతున్నది. నిజమైన సంస్కారానికి, వినయానికి చోటు మృగ్యమైపోతున్నది. స్వకార్యాలను చక్కబెట్టుకోవడానికే చదువు ఉత్ప్రేరకంగా ఉపయోగపడుతుంది కాని సమాజ సేవకు కొరగావడం లేదు. కొద్దో గొప్పో సమాజంపై అవగాహన ఉన్నవారు ఆదిలోనే హంసపాదులా నేటివ్యవస్థలో పేరుకుపోయిన అహంకార జాఢ్యమనే మనో వికారాలతో అణగద్రొక్క బడుతున్నారు. 'చిన్నినా పొట్టకు శ్రీరామరక్ష' అనుకుంటూ మనం బ్రతికితే సంఘం బ్రతికినట్టే, మనకెందుకులే అనే ధోరణి ప్రబలిపోయింది. సచ్చరిత్ర గల ఎవరూ సమాజంలో ఇమడలేక నలిగిపోతున్నారు. ఆత్మాభిమానం చంపుకోలేక,అవకాశవాదానికి తలొగ్గడం ఇష్టంలేక మౌనముద్ర వహిస్తున్నారు. అరాచకాలు, అత్యాచారాలు, అసాంఘిక కార్యకలాపాలు నేటి వ్యవస్థలో పెచ్చుమీరిపోతున్నాయి. ధనం,అధికారం, అహంకారం ముందు మంచితనం వీగిపోతున్నది. దిగజారిపోతున్న విలువలు అణగారిపోతున్న మానవ సంబంధాల నేపథ్యంలో 'త్వంశుంఠ..త్వశుంఠ" అనుకుంటూ వారినీ వీరినీ తిట్టుకోవడం పరిపాటిగా మారిపోయింది. యాంత్రికమైన చదువుల వల్ల విలువలు పడిపోతున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కేవలం ఉద్యోగాలు చేసే యంత్రాలుగా కరెన్సీ నోట్లకు ప్రతిరూపాలుగా చూడడం వలనే సమాజం అధోగతి పాలైపోతున్నది.ఒకరితో ఒకరికి సంబంధాలుండడం లేదు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనన్న నానుడి నిక్కమై కూర్చున్నది. మితిమీరిన ధనాపేక్ష, యుక్తాయుక్త విచక్షణ మరచిన అహంకారతత్వం కలుపుగోలుతనాన్ని, సంఘటితంగా మెసలేతత్వాన్ని మంటగల పడం బాధాకరం.అష్టవంకరలతో అడ్డదిడ్డంగా మారినసామాజికవ్యవస్థను సరిచేసే బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కంధాలపైఉంది. అందుకు తగిన మార్పులను ప్రభుత్వాలు నేటి విద్యావ్యవస్థలో తీసుకురావాలి. సంస్కారాన్ని, వినయాన్ని, వివేకాన్ని, సామాజిక స్పృహను కలిగించే రీతిలో పాఠ్యాంశాలలో మార్పులు రావాలి.'ధనమే పరమావధి' అనే ధోరణి మారాలి.విలువల ఆధారంగా సమాజం నడవాలంటే విద్యావ్యవస్థపై తీవ్రమైన మేథోమధనం జరగాలి. దిగజారిపోతున్న విలువలను చదువులతో సంస్కరించాలి.

# అతి అన్ని విషయాల్లో అనర్థదాయకం!

ఐ.ప్రసాదరావు

కాశీబుగ్గలో జరిగిన దర్శన తోపులాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం మన అందరి హృదయాలను కలచివేసింది.ఇది ముమ్మాటికీ మానవ తప్పిదమే అని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మన దేశంలో ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం 'క్రమశిక్షణ' పాటించకపోవడం. బస్సు ఎక్కాలన్నా, రైలు ఎక్కాలన్నా, చివరికి విమానం ఎక్కే సమయంలో కూడా చివరికి చదువుకున్న వారు కూడా ఒకరిని ఒకరు తోసుకుంటూ విమానం ఎక్కుతున్న పరిస్థితి. ఇక ఇటీవల కాలంలో దేవాలయాల్లో దర్శనాలు సందర్భంగా, నదుల్లో పుణ్య స్నానాలు చేసే సమయంలో అనేక మంది అకాల మరణం చెందడానికి ప్రధాన కారణం క్రమశిక్షణ పాటించకపోవడం. ఆత్రుతతో తోపులాటలు జరగడం వల్ల అనేకమంది భక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.ముఖ్యంగా ప్రజలు, యువత, భక్తులు, ప్రయాణికులు ప్రతీ సందర్భంలోనూ ఓర్పు ,సహనం, క్రమశిక్షణ పాటిస్తేనే, ఇటువంటి అకాల మరణాలు నివారించగలం అని గ్రహించాలి. కొంతమేరకు విజ్ఞతతో వ్యవహరించాలి. మూఢ నమ్మకాలు,మూఢ విశ్వాసాల విసర్జించాలి. పూర్వ కాలంలోనూ,అంతగా చదువులేని కాలంలో ప్రజలు సంయమనంతో దర్శనాలు చేసుకునే వారు, సురక్షితంగా ఇంటికి చేరుకునే పరిస్థితి ఉండేది. నేడు అనేక మంది విద్యావంతు లు, అనేక విషయాలపై ప్రమాదాల్లో చిక్కుకోవడం, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది..దీని అంతటికీ కారణం'అత్యుత్సాహం' మాత్రమే. ఇకప్రభుత్వాలు, వివిధ ఆధ్యాత్మికసంస్థలు, బాబాలు, స్వాములు ఇటీవల కాలంలో ప్రజల్లో మత పరమైన కార్యక్రమాలు ఎక్కువగా చొప్పించడం జరుగుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే 'భక్తిని పూర్తిగా వ్యాపారమయం చేయడం' జరుగుతుంది. దీనికితోడు సామాజిక మాధ్యమాల్లో, యూ ట్యూబ్‌లు, వివిధ ఛానెల్స్ మతపరమైన భావజాలం విచ్చలవిడిగా ప్రచారం చేస్తూ,ప్రజలను దైవ కార్యక్రమాల్లో మితిమీరి ముంచితేల్చడం జరుగుతుంది.ప్రభుత్వాలు సామాజిక మాధ్యమాలు ప్రజలను, యువతను సమాజంలో విజ్ఞానవంతులుగా, వివేకవంతులుగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించే విధంగా, నైపుణ్యాలు నేర్చుకునే విధంగా, అప్పుల ఊబిలో కూరుకుపోకుండా స్వయం సమృద్ధి సాధించే విధంగా మన రాష్ట్రాన్ని, దేశాన్ని అతి త్వరలో" వికసిత భారత్'గా తీర్చిదిద్దే విధంగా దిశానిర్దేశం చేయాలిగాని, మితిమీరిన భక్తిలో మునిగి తేలేటట్లు చివరికి ప్రాణాలు కోల్పోయే విధంగా ప్రోత్సహించడం ఏమాత్రం శ్రేయోష్కరం కాదు. ఇక మనదేశంలో ప్రాచీన కాలం నుండి ప్రాచుర్యం పొందిన అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయి.అయితే, ఇటీవల కాలంలో భూస్వాములు, సంపన్నులు, కార్పొరేట్ వర్గాలు, బాబాలు, స్వాములు, ధనికులు 'పేరు' కోసం, రకరకాల కొత్త దేవాలయాలు, ఆశ్రమాలు నిర్మిస్తూ ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే, 'ప్రైవేటు దేవాలయాలు, ఆశ్రమాలు' ఎక్కడబడితే అక్కడ నిర్మిస్తున్నారు. ప్రతీరోజూ,ప్రతీఘడియ రకరకాల పండుగలు, పర్వదినాలు అనేక పేర్లతో ప్రజలను మత భావోద్వేగానికి గురయ్యేటట్లు చేస్తున్నారు. ప్రజలు కూడా ఆ ప్రభావంలో పడిపోవడం శోచనీయం. ఇకనైనా ప్రజలు భగవంతుడు అన్ని చోట్లా ఉన్నాడు అని, మనసు మంచిదైతే అంతా మంచి జరుగుతుంది అని ఆలోచన చేయాలి.సెక్యులర్ భావంతో పనిచేయవలసిన ప్రభుత్వాలే మత క్రతువులు ప్రోత్సహించడం, కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా ప్రభుత్వాధినేతలే మత క్రతువుల్లో పాల్గొనడం వల్ల, ప్రజలు కూడా ఉద్వేగభరితంగా పాల్గొన్నడం జరుగుతుంది. దీంతో కొన్ని చోట్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ప్రజలు ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించకుండా ఉండటానికి కూడా ఈమత క్రతువులు ఉపయోగపడుతున్నాయి.'అధిక ధరలు,ప్రైవేటీకరణ,నిరుద్యోగం' వంటి పలు సమస్యలు ప్రజలు ప్రభుత్వాలను నిలదీయకుండా ఉండటానికి మాత్రం ఈమత క్రతువులు ఉపయోగపడు

# ప్రజావాక్కు



## ప్రణాళిక అవసరం

**దేవాలయాలు,** యాత్రలు, ఉత్సవాలు ఇవి మనసును పవిత్రం చేసి,శాంతి నింపాల్సిన ప్రదేశాలు. కానీ ఇటీవలి రోజుల్లో రద్దీ,నిర్వాహణలో నిర్లక్ష్యం, భక్తుల్లోని ఆతురత కలిసి అవే ప్రదేశాలు విషాదానికి వేదికలవుతున్నాయి. కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం మనను ఆలోచింపజేయాలి. ఈఏడాదిలోనే దేశవ్యాప్తంగా రద్దీ కారణంగా 100కి పైగా మంది మరణించడం అనేది కేవలం సంఖ్య కాదు. ప్రతి సంఖ్య ఒక కుటుంబ రోదన. ఈపరిస్థితిని మార్చడం ప్రభుత్వాలు, దేవాలయ నిర్వాహ కులు, భక్తులు అందరి బాధ్యత. పుణ్యక్షేత్రాల్లో రద్దీని నియంత్రించేందుకు శాశ్వత భద్రతా బలగాలు, శిక్షణ పొందిన వాలంటీర్లు, వైద్య సిబ్బంది, అంబులెన్స్‌లు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక కావాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

## ఉపాధ్యాయ వృత్తికే అవమానం

**పిల్లలకు** పాఠాలుచెప్పాల్సిన పంతులమ్మ వారిచేత చాకిరీ చేయించుతూతానుఏంచేసినా అడిగేవారులేరని విర్రవీగిన టీచర్ దారుణంగా ప్రవర్తించారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయురాలుసెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న ఘటన అమానుషం. విద్యార్థులపై జులుం ప్రదర్శించిన టీచర్ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన టీచర్ దర్జాగాకుర్చీలో కూర్చొని సెల్ఫోన్‌లో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని దెబ్బ తీశారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## రాయితీ ఇవ్వాలి

**సాధారణంగా** సీనియర్ సిటిజన్ అన్న భావం కేవలం వయస్సు మాత్రమే60 దాటినవారే మాత్రంకాదు, ఉద్యోగం లేక కుటుంబ జీవితంలో ఎన్నో అవాంతరాలు, సమస్యలు ఎదుర్కొని నిలబడినవారు.వారికి మిగిలిన పౌరులతో పాటు ఏదైనా ప్రజా వ్యవహారాల్లో రాయితీ ఇవ్వడం ప్రభుత్వంవారికిచ్చే గౌరవం,ఉన్నతత్వం.గానీ మన రైల్వే సేఖ కోవిడ్ తర్వాత దాన్ని ఇచ్చేందుకు ఆర్థిక భారాన్ని చూపి నిరాకరించింది.

## వ్యవసాయంపై వాతావరణ మార్పుల ప్రభావం

**మన** దేశఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు ఈ రంగంపై తీవ్రప్రభావాన్నిచూపుతున్నాయి.వర్షపాతం విధానం అస్థిరంగా మారడం, ఉష్ణోగ్రతలు పెరగడం,కరవు పరిస్థితులు ఏర్పడటం, వరదలు రావడం వంటి అంశాలు రైతులకు పెద్ద సవాలుగా మారాయి. వర్షాలు సమయానికి పడకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు అధిక వర్షాలు పడి నీట మునిగే పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోతున్నాయి. ఈ పరిస్థితులు పంటదిగుబడిని తగ్గించడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తున్నాయి. మట్టి నాణ్యత తగ్గడం, కొత్త తెగుళ్ల వ్యాపించడం కూడా వాతావరణ మార్పుల ఫలితమే. ఈ సమస్యను ఎదుర్కొనడానికి ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు కలిసిపనిచేయాలి.నీటిసంరక్షణ,సేంద్రీయవ్యవసాయం, తక్కువ నీరు అవసరమయ్యే పంటలసాగు, వంటిచర్యలు తీసుకోవాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## బీహార్ కుల రాజకీయాలు

**బీహార్** అనగానే కుల రాజకీయాలు వలస కార్మికులు మాత్రమే గుర్తొస్తారు.మరికులం,వలసలు మాత్రమే తమ బిడ్డలకు అన్నం పెట్టవని అక్కడ ప్రజలు గుర్తించాలి. బీహార్ అభివృద్ధికి కావాల్సిన వనరులు అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా అక్కడి పరిస్థితి తయారు అయ్యింది. అక్కడ కావాల్సింది యువతకు ఉపాధి ఉద్యోగాలు కావాలె. కానీ ఇప్పటి వరకు అక్కడి పరిపాలకులు ఎవరైనా సరే కులం ఆధారంగా , వలస కార్మికులు ఆధారంగామాత్రమే రాజకీయాలు చేశారు కానీ వాళ్లకు ఒక అభివృద్ధి ప్రణాళికను ముందు ఉంచడంలో విఫలం అయ్యారు. అంటే ప్రణాళిక రహితమైన పరిపాలన ద్వారా మాత్రమే ఈ దుర్గతి ఆ రాష్ట్రానికి సంభవించింది.

-భారత అవినాష్, జనగామ

## విషాద సంఘటనలు

**ఈమధ్య** రహదారి ప్రమాదాలు, వాటి కారణంగా అనేక అమాయక ప్రాణాలు హరించుకుపోతున్నాయి.రోడ్లు నిర్మించకపోతే గతకులు గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయని గోలగోల చేస్తారు. అద్దంలాంటి రోడ్లువేస్తే హద్దులేని వేగంతో ప్రమాదాలను సృష్టిస్తారు. ప్రమాదాలను సూచించే హెచ్చరికల బోర్డులుంటాయి.వాటినిపట్టించుకోరు.ఈ రెండు మూడురోజులలో రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీవల్ల స్థానిక జీవజాలం, స్థానికజనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం, వనరులను పరిరక్షించడానికి తగినవిధానాలను అను సరించలేకపోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది.ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం,నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానికప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్టదినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు,మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం.అడవుల నరికివేత,భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించిపోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి. పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, ఇతర వ్యర్థ కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమేకాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం.దీనివలన వాయుకాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది.దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావర




ణంలో అతివృష్టి, కరవు వంటి ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించకపోయినా,దీర్ఘకాలం లో వీటి ప్రతికూల ప్రభావం పెద్దస్థాయిలో ఉంటుంది. కాలుష్యంవల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటికాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలు తున్నాయి. శరీరంలో విష పదార్థాలు చేరటంవల్ల కేన్సర్,జన్యువ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాల ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి.ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకుదేశాల మధ్య సహకారాన్నిపెంపొందిస్తున్నాయి.ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం సొంత చట్టాలను రూపొంది స్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలుచేస్తున్నాయి.కాలుష్యనియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడంవల్ల ప్రజలు తమ జీవనశైలినిసవరించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు.శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్నిప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బనఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తనవంతు బాధ్యతను నిర్వర్తించాలి.వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలుచేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయుకాలుష్యం తగ్గించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచు కోవడం,ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం,మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి.అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు,సంస్థలు, ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యా వరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం.

6-11Pg5.qxd:6-11Pg5.qxd 1/1/02 7:19 AM Page 1



## టివికె పార్టీ ఒంటరి పోటీ

### సిఎం అభ్యర్థిగా పార్టీ చీఫ్ విజయ్

### పార్టీ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం



**చెన్నై, నవంబరు 5:** తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఒంటరిగానే దిగనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మహాబలిపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విజయ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 41 మందికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ విషాద ఘటన తమకు ఒక బాధాకరమైన గుణపాఠం అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పార్టీ పేర్కొంది. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ రాజకీయ, విధానపరమైన వైఖరిని స్పష్టం చేస్తూ మొత్తం 12 తీర్మానాలను ఆమోదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు. శ్రీలంక నౌకాదళం పదేపదే తమిళ మత్స్యకారులను అరెస్ట్ చేస్తున్నా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాయని టీవీకే విమర్శించింది. తమిళనాడులో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని ఆరోపిస్తూ, కోయంబత్తూరు కళాశాల విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఉదాహరణగా చూపింది. మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడింది. ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులపై, పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న ధాన్యంపై ఆందోళన వ్యక్తం చేసింది. చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఎన్నికల పొత్తులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఆ అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో తమ పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని తీర్మానాల్లో స్పష్టం చేశారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా వేదిక వద్ద ఏర్పాటు చేసిన పార్టీ బ్యానర్లు, జెండాలను పోలీసులు తొలగించారు.

# న్యూయార్కు మేయర్‌గా తొలి ముస్లిం డెమొక్రాట్!

## స్థానిక ఎన్నికల్లో ట్రంప్‌కు ఎదురు దెబ్బ

**న్యూయార్కు, నవంబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు స్థానిక ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన నేతృత్వంలోని రిపబ్లికన్ పార్టీ పలు కీలక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ట్రంప్ ఏడాది పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది. మరోవైపు, డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థులు సంచలన విజయాలు నమోదు చేశారు. ఈ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షించిన విజయం న్యూయార్క్ మేయర్ ఎన్నిక. ఇక్కడ భారత సంతతికి చెందిన ముస్లిం అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ (34) చారిత్రక విజయం సాధించారు. న్యూయార్క్ నగరానికి తొలి ముస్లిం మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. అంతేకాకుండా, గడిచిన శతాబ్ద కాలంలో ఇంత పిన్న వయసులో మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా కూడా ఆయన చరిత్రకెక్కారు. మమ్దానీ వచ్చే ఏడాది జనవరి ఒకటవ తేదీ నగర మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం భారీగా నమోదైనట్లు నగర ఎన్నికల బోర్డు వెల్లడించింది. సుమారు 2 మిలియన్లకు పైగా నగరవాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ ఫలితాలు రిపబ్లికన్ పార్టీకి, ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద షాక్‌గా మారాయి. విజయం అనంతరం తన మద్దతుదారులను ఉద్దేశించి జొహ్రాన్ ప్రసంగించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చారిత్రక ప్రసంగం ట్రిస్ట్ విత్ డెస్టినీ లోని వాక్యాలను గుర్తుచేసుకున్నారు. "ఒక శకం ముగిసి, నవశకం వైపు అడుగు వేస్తున్నప్పుడు చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి. సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి గళం వినిపించిన సమయం ఇది" అని తన గెలుపును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌ను నేరుగా హెచ్చరించడం చర్చనీయాంశమైంది. ట్రంప్, మీరు ఇదంతా చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా దగ్గర నాలుగు మాటలున్నాయి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే, మా అందరినీ దాటి రావాలని సవాల్ విసిరారు.

సోషలిస్టు భావజాలం కలిగిన జొహ్రాన్, ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ, ప్రఖ్యాత భారతీయ సినీ దర్శకురాలు మీరా నాయర్‌ల కుమారుడు. తన ప్రసంగంలో తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, "నన్ను తీర్చిదిద్దింది మీరే. మీ కుమారుడినైనందుకు గర్వంగా ఉందని అన్నారు.



## వర్జీనియా గవర్నర్‌గా తెలంగాణ మూలాలున్న డెమొక్రాట్



**వర్జీనియా, నవంబరు 5:** అమెరికా రాజకీయాల్లో భారత సంతతికి చెందిన, అందులోనూ హైదరాబాద్ మూలాలున్న మరో మహిళ సత్తా చాటారు. డెమొక్రాట్ పార్టీకి చెందిన గజాలా హష్మి వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోరులో ఆమె రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై గెలుపొందారు. ఈ విజయంతో గజాలా గతంలో ప్రాతినిధ్యం వహించిన 15వ సెనెటోరియల్ డిస్ట్రిక్ట్ స్థానానికి ఇప్పుడు ప్రత్యేక ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించిన గజాలా హష్మి, అనూహ్య రీతిలో రిపబ్లికన్ల అధీనంలో ఉన్న స్టేట్ సెనేట్ సీటును గెలుచుకుని సంచలనం సృష్టించారు. వర్జీనియా సెనేట్‌కు ఎన్నికైన తొలి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్‌గా ఆమె చరిత్ర సృష్టించారు. ఐదేళ్ల తర్వాత, 2024లో ఆమె సెనేట్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ కమిటీకి ఛైర్‌గా నియమితులయ్యారు. ఇప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై మరో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. గజాలా హష్మి 1964లో హైదరాబాద్‌లోని మలక్‌పేటలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు జియా హష్మి, తన్వీర్ హష్మి. తన నాలుగో ఏట తల్లి, సోదరుడితో కలిసి అమెరికాలోని జార్జియాకు ఆమె వలస వెళ్లారు. ఆమె తండ్రి ప్రొఫెసర్ జియా హష్మి అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ పూర్వ విద్యార్థి కాగా, తల్లి తన్వీర్ హష్మి కోఠిలోని ఉస్మానియా యూనివర్సిటీ మహిళా కళాశాలలో చదువుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు గజాలా సుమారు 30 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఎమోరీ యూనివర్సిటీ నుంచి అమెరికన్ లిటరేచర్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారు.

## జెడియు సీనియర్‌నేత లలన్‌సింగ్‌పై కేసు నమోదు



**పాట్నా, నవంబరు 5:** బీహార్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు కేంద్ర మంత్రి, జేడీయూ సీనియర్ నేత రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్) తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ఎఫ్ఐఆర్ నమోదైంది. మొకామా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో లాలన్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అయింది. "పోలింగ్ రోజు కొందరు నాయకులను ఇళ్ల నుంచి బయటకు రాకుండా చూడాలి. ఒకవేళ వాళ్లు మరీ బతిమాలితే, మీతోపాటే తీసుకెళ్లి ఓటు వేయించి, తిరిగి ఇంటికి తీసుకొచ్చి పడుకోబెట్టండి. వాళ్లను ఇంట్లోనే ప్యాక్ చేయాలి. సమయం లేదు, ఇప్పుడే బాధ్యతలు తీసుకోండని ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై ప్రధాన ప్రతిపక్షమైన రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) తీవ్రంగా పరిగణించి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. లలన్ సింగ్ ఎన్నికల సంఘం ఛాతీపై బుల్డోజర్ నడుపుతున్నారు. నేతలను ఇంట్లో బంధించి, బ్రతిమాలితే ఓటుకు తీసుకెళ్లమని చెబుతున్నారు. ఈసీ ఎక్కడుంది అని ఆర్జేడీ తీవ్రంగా విమర్శించింది. ఆర్జేడీ ఫిర్యాదుతో స్పందించిన ఈసీ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీంతో భారతీయ న్యాయ సంహిత, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని పలు సెక్షన్ల కింద పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## సిఎం కుర్చీ కోసం నేతల 'మ్యూజికల్‌ఛైర్'!




**బెంగళూరు, నవంబరు 5:** కర్ణాటక ప్రభుత్వంలో 'నవంబర్ విప్లవం' చోటుచేసుకోనుందని, దీనికోసం ఇప్పటికే కౌంట్ డౌన్ ప్రారంభమైందని బీజేపీ వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. ముఖ్యమంత్రి కుర్చీ కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు 'మ్యూజికల్ చెయిర్' ఆట ఆడుతున్నారని ఎద్దేవా చేసింది. ఈ నెలతో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో తీవ్ర తాత్సారం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పీఠం కోసం సీనియర్ నేతలు సిద్దరామయ్య, డీకే శివకుమార్ లు పట్టుబట్టడం వల్లే ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైందని అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో హైకమాండ్ మధ్యేమార్గంగా చెరో రెండున్నర సంవత్సరాలు సీఎం సీటును పంచుకోవాలంటూ ఇరువురు నేతలకు రాజీ కుదర్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది. తాజాగా రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తుండడంతో ఈ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి మార్పు జరగనుందని తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి పదవిని డీకే శివకుమార్ కు అప్పగిస్తారని కర్ణాటకకు చెందిన కొంతమంది నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే, సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్దరామయ్య అంగీకరించడంలేదని, పూర్తికాలం తానే పదవిలో కొనసాగుతానని పేచీ పెడుతున్నారని సమాచారం. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వస్తే తాను సూచించిన వ్యక్తికే సీఎం కుర్చీ అప్పగించాలని హైకమాండ్ ఎదుట డిమాండ్ పెట్టినట్లు సమాచారం. ఈ వార్తలపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. కర్ణాటకలో ప్రభుత్వ పెద్దలు ప్రజల సమస్యలను పక్కన పెట్టి కుర్చీ కోసం కొట్లాడుతున్నారని తీవ్ర విమర్శలు చేసింది. ముఖ్యమంత్రి పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు మ్యూజికల్ చెయిర్ ఆట ఆడుతున్నారని ఆరోపించింది. ఏఐ సాయంతో ఓ వీడియో తయారు చేసి పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## రాత్రికి రాత్రే రూ.11 కోట్ల జాక్‌పాట్



**అమృత్‌సర్, నవంబరు 5:** రాత్రికిరాత్రే లాటరీతో ఒక చిరువ్యాపారి కరోడ్‌పతి అయ్యాడు. తోపుడు బండిపై కూరగాయలు అమ్ముకుని జీవనం సాగించే ఓ పేద వ్యాపారి తలరాతను లాటరీ టికెట్ మార్చేసింది. స్నేహితుడి దగ్గర అప్పు చేసి కొన్న టికెట్‌కు ఏకంగా రూ.11 కోట్ల జాక్‌పాట్ తగిలింది. పంజాబ్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్‌లోని జైపూర్ జిల్లా కోట్‌పుత్లికి చెందిన అమిత్ సెహ్రా బతుకుదెరువు కోసం తోపుడు బండిపై కూరగాయలు అమ్ముతుంటాడు. ఇటీవల పంజాబ్ పర్యటనకు వెళ్లిన ఆయన, భటిండాలోని ఓ దుకాణంలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే "దీపావళి బంపర్ 2025" లాటరీ టికెట్‌ను చూశాడు. దానిని కొనడానికి తన వద్ద డబ్బు లేకపోవడంతో, తన స్నేహితుడి వద్ద అప్పు తీసుకుని కొనుగోలు చేశాడు. అక్టోబర్ 31న లాటరీ డ్రా ఫలితాలు వెలువడగా అమిత్ కొన్న టికెట్‌కే మొదటి బహుమతి అయిన రూ.11 కోట్లు దక్కింది. ఈ విషయం తెలుసుకున్న అమిత్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తన సంతోషాన్ని పంచుకుంటూ, "లాటరీ బహుమతి అందుకోవడానికి చండీగఢ్ వెళ్లేందుకు కూడా నా దగ్గర డబ్బుల్లేని పరిస్థితి. దేవుడే కరుణించి చప్పర్ ఫాడ్ కే (ఊహించని విధంగా భారీ బహుమతి) ఇచ్చాడు అంటూ భావోద్వేగానికి గురయ్యాడు.

లాటరీలో గెలిచిన ఈ డబ్బును తన ఇద్దరు పిల్లల చదువుల కోసం వినియోగిస్తానని అమిత్ తెలిపాడు. అంతేకాకుండా,

కష్టకాలంలో లాటరీ టికెట్ కొనడానికి డబ్బులిచ్చి ఆదుకున్న తన స్నేహితుడు ముఖేశ్‌కు రూ.1 కోటి ఇస్తానని ప్రకటించి తన గొప్ప మనసును చాటుకున్నాడు. అదృష్టం, స్నేహితుడి సాయం తన జీవితాన్నే మార్చేశాయని సంతోషం వ్యక్తం చేశాడు.

# ఢిల్లీలో కాలుష్యనివారణకు సాయం చేస్తాం!

## భారత్‌లో చైనా ఎంబసి ప్రతినిధి వెల్లడి




**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయిన నేపథ్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలు తీవ్రమైన వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) గణాంకాల ప్రకారం చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400 మార్కును దాటింది. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో చైనా గణనీయమైన విజయాలు సాధించిందని, ఈ విషయంలో భారత్‌కు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ సోషల్‌మీడియాలో తెలిపారు. ఒకప్పుడు తమ దేశం కూడా తీవ్రమైన పొగమంచుతో ఇబ్బంది పడిందని, అలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారితో తమ అనుభవాలను పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని యూజింగ్ పేర్కొన్నారు. భారత్ త్వరలోనే ఈ పరిస్థితి నుంచి బయటపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. గతంలో పొగమంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చైనా, గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఒకప్పుడు బీజింగ్‌తో పాటు పలు చైనా నగరాలు, పారిశ్రామిక కేంద్రాల్లో కాలుష్యం తీవ్రంగా ఉండేది. దీనిని గుర్తించినా చైనా ప్రభుత్వం కఠినమైన నియంత్రణ చర్యలు చేపట్టింది. గాలి నాణ్యత ప్రమాణాలను నిర్దేశించి వాటిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు శిక్షలు కూడా అమలు చేసింది. ఫలితంగా గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో చైనా వేగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లింది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో కాలుష్య కారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు కొన్ని కర్మాగారాలను పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించింది. ఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుపడింది. ఢిల్లీతో సహా భారత్‌లోని నగరాల్లో కూడా చైనా తరహా కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందన్నారు.

## మంచుదుప్పటి కప్పుకున్న గుల్మార్గ్

### భూతల స్వర్గంగా హిమాలయ ప్రాంతం



**శ్రీనగర్, నవంబరు 5:** భూతల స్వర్గం జమ్ము కశ్మీర్ లో గత రెండు రోజులుగా భారీగా మంచు కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు కనుచూపు మేర శ్వేతవర్ణాన్ని సంతరించుకున్నాయి. కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం గుల్మార్గ్ పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. నిరంతరం మంచు వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లు, ఇళ్లను మంచు కప్పేసింది. స్కీయింగ్ సిటీ ఎటు చూసినా శ్వేత వర్ణం సంతరించుకుని పర్యాటకులను ఆహ్వానిస్తోంది. స్థానికులు, పర్యాటకులు శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. గుల్మార్గ్‌తోపాటూ ప్రముఖ పర్యాటక ప్రాంతాలు సోనామార్గ్, జోజిలా, గగాంగిర్, కుప్వారాలో కూడా మంచు పడుతోంది. శ్రీనగర్ వాతావరణ కేంద్రం ప్రకారం.. గడిచిన 24 గంటల్లో గుల్మార్గ్‌లో 7.6 సెంటీమీటర్ల మేర మంచు పడింది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో కూడా గత 24 గంటల్లో 2.1 సెంటీమీటర్ల మంచు, 16.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సమ్మర్ క్యాపిటల్ శ్రీనగర్‌లో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం, మంచు కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

## రాజకీయాల్లోకి ఆర్మీని లాగొద్దు

### - సైన్యానికి కుల, మతాలు లేవు : రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ ఫైర్

**జముయి(బీహార్), నవంబరు 5:** సైన్యానికి కుల, మతాలుండవు, ఆర్మీని రాజకీయాల్లోకి లాగొద్దని రాహుల్‌గాంధీకి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హితవు పలికారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా, సైనికులు ధైర్యం, శౌర్యం ప్రదర్శించి భారత్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. భారత సైన్యం అగ్రవర్ణాల గుప్పిట్లో ఉందని రాహుల్ వ్యాఖ్యలను రక్షణమంత్రి తీవ్రంగా తప్పుబట్టారు. బీహార్‌లోని జముయిలో నిర్వహించిన ఎన్నికల సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... సాయుధ దళాల్లో రిజర్వేషన్లు డిమాండ్ చేయడం ద్వారా దేశంలో అరాచకత్వాన్ని సృష్టించడానికి రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడికి పాల్పడితే ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్‌లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాలను తుదముట్టించామన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కాస్త విరామం ఇచ్చామన్నారు. భారత్ వైపు కన్నెత్తి చూస్తే, వారి అంతుచూస్తామని పాక్‌కు పరోక్షంగా హెచ్చరికలు చేశారు.

## జకీర్‌నాయక్‌కు బంగ్లాదేశ్‌లో అనుమతి నిరాకరణ



**ఢాకా, నవంబరు 5:** భారత్‌కు మోస్ట్ వాంటెడ్, వివాదాస్పద ఇస్లాం మత ప్రచారకుడు జకీర్ నాయక్‌కు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. ఆయన దేశంలోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించింది. నవంబర్ 28 నుంచి డిసెంబర్ 20 వరకు జకీర్ నాయక్ బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారని అక్టోబర్ చివరిలో వార్తలు వచ్చాయి. అయితే, కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ పర్యటనను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేసింది. 2016లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని హోలీ ఆర్టిజన్ కేఫ్‌పై జరిగిన ఉగ్రదాడిలో 29 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు జకీర్ నాయక్ ప్రసంగాల ద్వారానే ప్రేరణ పొందారని దర్యాప్తులో తేలింది. దీంతో అప్పటి షేక్ హసీనా ప్రభుత్వం ఆయనకు చెందిన పీస్ టీవీ ఛానల్‌ను నిషేధించడంతో పాటు, జకీర్ నాయక్ బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించింది. ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వం కూడా పాత నిషేధాన్ని కొనసాగిస్తూ ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో రెచ్చగొట్టే ప్రసంగాలు, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చడం, మనీ లాండరింగ్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న జకీర్ నాయక్ 2016లో దేశం విడిచి పారిపోయాడు. అప్పటి నుంచి ఆయన మలేషియాలో ఆశ్రయం పొందుతున్నాడు. ఆయనపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని భారత్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించినప్పటికీ సరైన ఆధారాలు లేవంటూ ఆ అభ్యర్థన తిరస్కరణకు గురైన విషయం తెలిసిందే.

## సంక్షిప్తంగా..

### ఆధ్యాత్మికవేత్త రవిశంకర్‌కు 'వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ' అవార్డు!



**బోస్టన్, నవంబర్ 5:** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ '2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ' అవార్డును అందుకున్నారు. బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఎఐ వరల్డ్ సొసైటీ ఆధ్వర్యంలో అమెరికాలోని బోస్టన్‌లో ఆయన్ను ఘనంగా సన్మానించారు. భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి, పరిరక్షణ, నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషికి గాను ఈ పురస్కారంతో గౌరవించారు. వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికిగాను గురుదేవ్‌ను ఎంపిక చేశారు. ఈ అవార్డును ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచ శాంతికి సంబంధించి నైతిక, వ్యూహాత్మక మూలాలను బలోపేతం చేసిన అసాధారణ వ్యక్తులను సన్మానిస్తున్నారు.

### నడిరోడ్డుపై దేశాధ్యక్షురాలికి లైంగిక వేధింపులు!



**మెక్సికో, నవంబర్ 5:** మెక్సికోలో దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. ఏకంగా దేశాధ్యక్షురాలే నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. మెక్సికో దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మంగళవారం ఓ బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ ఆమె ప్రజలతో మాట్లాడుతుండగా వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి అధ్యక్షురాలిపై చేయి వేస్తూ ఆమెను ముద్దుపెట్టుకోబోయాడు. వెంటనే అధ్యక్షురాలి భద్రతా సిబ్బంది అతడిని పక్కకు నెట్టారు. అయినప్పటికీ అతడు క్లాడియాను అయినప్పటికీ అతడు క్లాడియాను అసభ్యంగా తాకుతుండటంతో ఆమె ఇబ్బంది పడుతూ అతడి చేతిని పక్కకు నెట్టిన దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి. దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశాధ్యక్షురాలికే భద్రత లేకపోతే సాధారణ మహిళల పరిస్థితేంటంటున్నారు.

### టేకాఫ్ సమయంలోనే కుప్పకూలిన రవాణా విమానం

**లూయిస్ విల్లే, నవంబరు 5:** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. లూయిస్‌విల్లే నగరంలో టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో ఓ కార్గో విమానం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదాన్ని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) అధికారికంగా ధ్రువీకరించింది. యూపీఎస్‌కు చెందిన ఫ్లైట్ నంబర్ 2976 కార్గో విమానం లూయిస్‌విల్లే నుంచి హోనులులుకు బయలుదేరింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:15 గంటలకు టేకాఫ్ అవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాల్లోకి ఎగురుతున్న సమయంలో విమానంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, అదుపుతప్పి కిందకు పడిపోయింది. మెక్‌డోనెల్ డగ్లస్ ఎండీ11 రకానికి చెందిన ఈ విమానం పూర్తిగా దగ్ధమైంది.

### ఉపాధిలేక నిట్టూరిస్తున్న పాక్ యువత!



**ఇస్లామాబాద్, నవంబరు 5:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో నిరుద్యోగం తాండవిస్తోంది. దేశంలోని మూడింట ఒక వంతు యువత 15-35 ఏళ్ల మధ్యవయసు వారు ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో తొలిసారిగా నిర్వహించిన డిజిటల్ జనాభా లెక్కల ప్రకారం, నిరుద్యోగ రేటు 7.8 శాతంగా నమోదైంది.

అంటే, మొత్తం 24.15 కోట్ల జనాభాలో దాదాపు 1.87 కోట్ల మందికి పని లేదని అర్థం. ఈ సంక్షోభం కనిపించే దానికంటే చాలా లోతుగా ఉంది. చదువు, ఉద్యోగం లేదా శిక్షణ వంటివి ఏవీ లేకుండా ఖాళీగా ఉన్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. వీరికి తోడు, మహిళల్లో ఉద్యోగ భాగస్వామ్యం ఈ ప్రాంతంలోనే అత్యంత తక్కువగా ఉండటం సమస్యను మరింత జఠిలం చేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో అక్కడి విద్యావ్యవస్థ విఫలమవుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

6-11pg6exHMNWJQE.qxd:6-11pg6exHMNWJQE.qxd 1/1/02 8:58 AM Page 1



## కార్తీక పౌర్ణమి శోభ

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు


విజయవాడ: శివాలయంలో కార్తీక దీపారాధన


విజయవాడ కృష్ణానదీ తీరంలో మహిళల కార్తీక దీపారాధన

విజయవాడ, నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం నుండి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలో పాటు అన్ని ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. చాలా ఆలయాల్లో ఉదయం 4 గంటల నుంచి దర్శనం కోసం బారులు తీరారు. కార్తీక దీపాలు వెలిగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. మహాశైవ క్షేత్రాలన్నింటిలోను వేకువ జామునే కార్తీకదీపారాధ, సాయంత్ర జ్వాల తోరణం కార్యక్రమాలు జరిగాయి. పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లను చేశారు. కార్తీక పౌర్ణమి కావడంతో దేవాలయాలు భక్తులు ప్రమీదల్లో తైల దీపాలను వెలిగించి లింగాకృతిలో అలంకరణ చేయడంతో కార్తీక శోభతో కళకళలాడాయి. రాజమండ్రిలోని గోదావరి నది ఒడ్డున ఉన్న పుష్కర్ ఘాట్‌కు వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. గోదావరిలో కార్తీక స్నానం ఆచరించి, పవిత్రంగా దీపాలు వదిలారు. పుష్కర్ ఘాట్, దాని పక్కనే ఉన్న కోటి లింగాల ఘాట్లు శివనామస్మరణతో మార్మోగాయి. ఘాట్ సమీపంలోని శివాలయాలలో శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అప్రత్తమయ్యారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కమీషనరేట్ పరిధిలోని దేవాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసు కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలను తీసుకున్నారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

## శ్రీకాళహస్తీశ్వరాలయం

# భక్తులతో కిటకిట

శ్రీకాళహస్తి, నవంబరు 5 ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం, పట్టణం మహాశివ రాత్రికి కూడా రానంత మహిళా భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఆలయం చుట్టూ ఉన్న వీధు ల్లో జనమే జనం అన్నట్లు మారింది. ముఖ్యంగా మొదటి గేటు బిక్షాల గాలిగోపురం నుంచి అడుగువేయటానికి కూడా స్థలం లేకుండా మారింది. ఓ వైపు దీపాలు వెలిగించుట మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు విపరీతమైన రద్దీ చోటు చేసుకుంది. ఏర్పాట్లును ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయాధికారులు ఎఇఓలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ వవెంకటస్వామి, సుదర్శనం నాయుడు, పర్యవేక్షణాధికారి నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రదోష నందిసేవలో ఆమె పాల్గొన్నారు. చిన్నవెండి నందివాహనంపై స్వామి వారిని ప్రతిష్టించి ఆలయంలో ఉత్సవాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంతో పాటు చుట్టుపక్కల పురాణ ప్రసిద్ధి చెందిన శివాలయాల్లో విశేష పూజలు జరిగాయి. ముఖ్యంగా సువర్ణముఖి నదీ తీరాన వెలసిన అర్ధనారీశ్వ రాలయానికి భక్తులు తరలి వచ్చి పూజలు జరిపి దీపాలు వెలిగించారు. కైలాసగిరుల్లో వెలసిన వేయి లింగాలకోనలో కొండకోనల్లో వెలసిన స్వామి చెంతకు వచ్చిన భక్తులతో కిటకిట లాడింది. పనస కోనలో వెలసిన స్వామి వారికి రాజీవ్‌నగర్, కైలాసగిరికాలనీతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు వరుస కట్టారు.

# కోనలో శ్రీవారికి వైభవంగా ఏకోత్తర సహస్ర కళశాభిషేకం

రాపూరు (నెల్లూరు), నవంబరు 5 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీశ్రీశ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారికి బుదవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకోని ఏకోత్తర సహస్ర కళశాభిషేకం (1001) వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం ప్రతిష్టించిన కళాశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి హోమం నిర్వహించారు. తదుపరి కళాశాలలోని జలాలతో స్వామి వారికి సహస్ర కళాశాభిషేకం వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సినీయర్ సహాయుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వామలు మధు స్వామి, వినోధ్ స్వామి, వెంకట బాలాజీ స్వామి,వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, మోక్షజ్ఞ స్వామి తదితరులున్నారు.



# గుడిమల్లం ఆలయంలో బారులు తీరిన భక్తులు



శ్రీకాళహస్తిరూరల్, నవంబరు 5 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లం అతి పురాతనమైన ఆలయం. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ బత్తల గిరిబాబునాయుడు పర్యవేక్షణలో ధార్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఏకదినసాధ్య లక్ష్య బిల్వార్చన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. చుట్టుపక్కల అడువుల్లోంచి బిల్వ పత్రాలను సేకరించి స్వామి వారికి సమర్పించుటకు ఊరే గింపుగా తీసుకొని వచ్చారు. బిల్వాలతో స్వామి అమ్మ వారిని పూజించారు. అలాగే ఆలయ ఆవరణలో లక్ష దీపో త్సవం నిర్వహించి దీపాల వెలుగుతో నింపారు. అలాగే ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు సహపంక్తి వన భోజనాలు ఏర్పాటు చేసారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు పర్యవేక్షించారు.

# కాణిపాకం గణనాధునికి ఘనంగా అన్నాభిషేకం

## ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణ... ఆలయానికి పోటెత్తిన భక్తులు

కాణిపాకం, నవంబరు 5 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారికి అన్నాభిషేకంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించ డం ఆనవాయితీ. ఈమేరకు బుధవారం స్వామివారికి ఈ కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన దివంగత సల్లా సుబ్బరాయలు శెట్టి కుమారులు సల్లా వాసు, సల్లా హరిలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం మంగళవాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకు రాగా ఆలయంలో అర్చక స్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా పంచామృ తాభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామివారిని అన్నంతో శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా వివిధ రకాల పిండి వంటలు, పండ్లును స్వామివారికి నైవేధ్యంగా సమ ర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. అన్నాభిషేకం సందర భంగా ఉభయ దారులచే ఆలయంలో చేపట్టిన ప్రత్యేక అలంకరణ ఎంతో అకట్టుకుంది. ఈమేరకు ప్రధాన ఆలయంతో పాటు బంగారు ధ్వజ స్థంభం, అన్వేటి మండపం, సుపథమండపంలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన తీరు ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్య క్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, శ్రీధర్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు బాలాజి నాయుడు, చిట్టిబాబు, ఉత్సవ ఉభయదారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.


కాణిపాకం ఆలయంలో భక్తులను విశేషంగా ఆకట్టుకున్న బంగారు ధ్వజస్తంభానికి చేసిన ప్రత్యేక అలంకరణ



# బీహార్- కర్ణాటక మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, నవంబరు 5 ప్రభాతవార్త: సాధరణ తరగతి ప్రయాణీకుల డిమాండ్ మేరకు ఆంధ్రప్రదేశ్ మీదుగా బీహార్‌లోని బాగల్‌పూర్- యశ్వంతపూర్ మధ్య వేర్వేరు మార్గాల మీదుగా అన్ రిజర్వుడు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బాగల్ పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 03403 అన్ రిజర్వుడ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 7 శుక్రవారం రాత్రి 10:30 గంటలకు బీహార్‌లోని బాగల్‌పూర్ నుంచి బయలుదేరి, 9వ తేది ఆదివారం రాత్రి 11:50 గంటలకు యశ్వంతపూర్ చేరు కుంటుంది. రాష్ట్రంలోని పలస, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కర్ణాటక రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలువనుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి బాగల్ పూర్ వెళ్ళే నంబర్ 03404 అన్ రిజర్వుడు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10న సోమవారం ఉదయం 07:00 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయలుదేరి ఈనెల 12న బుధవారం ఉదయం 07:30 గంటలకు బాగల్ పూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు రాష్ట్రంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, డోన్, గుంటూరు, విజయవాడ, దువ్వాడ, కొత్తవలస, విజయ నగరంలతో పాటు బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## జర్నలిజంలో డిప్లమా కోర్సు

# 'సప్లిమెంటరీ పరీక్షలో 14 మంది ఉత్తీర్ణత

విజయవాడ, నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: సిఆర్ మీడియా అకాడమీ అధ్వర ంయలో నిర్వహించిన జర్నలిజంలో డిప్లమో కోరు ్స సప్లిమెంటరీ పరీక్షల్లో 14 మంది ఉత్తీర్ణత సాధించారని మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆగస్టు నెలలో నిర్వహించిన ఈ పరీక్షలకు గతంలో ఉత్తీర్ణులు కాని 50 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 28 మంది పరీక్షలకు హాజరుకాలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలకు హాజరైన వారిలో 8 మంది ఉత్తీర్ణులు కాలేదని ఆ ప్రకటనలో తెలిపారు. ఫలితాలు నాగార్జున యూనివర్సిటీ వెబ్‌సైట్ (హెచ్‌టిటిపిఎస్// డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. నాగార్జునయూనివర్సిటీ.ఎసి.ఇన్)లో 'రిజల్ట్స్'లో అభ్యర్థులు తమ రిజిష్టర్ నెంబరును ఎంటర్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

# రెండేళ్లలో బిటిపి పూర్తి చేసి చెరువులకు నీరిస్తాం

- కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలో వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తు న్నామని, అందులో భాగంగా బిటిపి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి చెరువులకు నీరు ఇస్తామని స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రహదారులు, స్కూళ్ల అభ్యు న్నతికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభాత వార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కళ్యాణదుర్గం అభివృద్ధికి తాను తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు. బిటిపి ప్రాజెక్టు అనేది కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక. ఎన్నికల సమయంలో నాతోపాటు మంత్రి నారా లోకేష్ తదితరులు హామీలు ఇచ్చామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం బిటిపి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటోందన్నారు. ప్రస్తుతం బిటిపి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. భూ సేకరణ సమస్య పెండింగ్‌లో ఉండటం వల్ల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 14, 16 నెలలు ఆలస్యమైందని ఇందుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాబోయే రెండేళ్లలో బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. సివిల్ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఇందుకు సంబంధించి కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు వెల్లడించారు.

### పిఎం జిఎస్‌వై కింద 24 రోడ్లు మంజూరు

అనంతపురం జిల్లాలో పిఎస్‌ఓ కింద 39 రోడ్లు మంజూరు అయితే ఒక్క కళ్యాణదుర్గం నియోజకవర్గానికే రూ.100 కోట్లతో 24 రోడు ్ల మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు. రోడ్ల అభ్యున్నతికి ఎక్కువ దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు. రఘువీరారెడ్డి కళ్యాణదుర్గం శాసనసభ్యునిగా ఉన్నప్పుడు చుట్టూ రింగు రోడ్లు మాత్రమే వేశాడని, నియోజకవర్గంలో రోడ్ల గురించి పట్టించు కోలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 24 రోడ్లను కొత్తగా నిర్మించేందుకు పిఎం జిఎస్‌వై కింద మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అదే సమయంలో స్కూళ్ల అభివృద్ధిని కూడా దశల వారీగా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. కళ్యాణదుర్గం రూరల్ మండలం పాలవాయి స్కూల్‌లో దాదాపు 70 లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని, బాస్కెట్‌బాల్ కోర్టు, టాయిలెట్లు, ఇతర పనులు చేసినట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సురేంద్ర బాబు వెల్లడించారు.



తిమ్మసముద్రం వద్ద పరిశ్రమల కోసం 1000 ఎకరాలను ఏపిఐఐసికి అప్పగించి నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ కింద 300 ఎకరాలను రూ.4 కోట్ల సివిల్ పనులతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కళ్యాణ దుర్గానికి రెండు డిఫెన్స్ కంపెనీలు వచ్చాయన్నారు. 150 ఎకరాల్లో ఎయిర్ స్ట్రిప్ పరిశ్రమ వస్తోందన్నారు.

### కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత కళ్యాణదుర్గం మున్సిపాలిటీపైన కూడా దృష్టి పెట్టినట్లు సురేంద్ర బాబు తెలిపారు. ప్రస్తుతం రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వాల్మీకి సర్కిల్‌ను అభివృద్ధి చేస్తున్నాం, అక్కడ 10 అడుగల హంస విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వాల్మీకి సర్కిల్‌లో రూ.80 లక్షల ఖర్చుతో వివిధ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్ అండ్ బి సర్కిల్‌లో ఆక్రమణలను తొలగించి రోడ్ల విస్తరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 7, 8 తేదీల్లో మంత్రి లోకేష్ వస్తున్నందున మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు.



# జీవ ఎరువులతో భూమాతకు రక్ష

విజయవాడ, నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులకు (బయో ఫెర్టిలైజర్స్) ప్రోత్సహించాలని, వీటిని విరివిగా వాడేలా రైతుల్ని చైతన్యపర్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి భూమాత రక్షణ కమిటీ (మదర్ ఎర్త్ ప్రొటక్షన్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలఆరోగ్యాన్ని కాపాడేందుకు, సుస్థిర వ్యవసాయ పద్దతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం భూమాత రక్షణ కార్యక్రమాన్ని (మదర్ ఎర్త్ ప్రొటెక్షన్ ప్రోగ్రాం) చేపట్టిందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా సబ్ డివిజన్, గ్రామ స్థాయిలలో వివిధ శాఖల అధికారులతో భూమాత రక్షన కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. 12వ తేదీ నాటికి కమిటీలను ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా సొసైటీల వారీగా ఎరువుల వినియోగాన్ని పరిశీలించాలన్నారు. రైతులకు రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాల న్నారు. డ్రోన్లు ఉన్న గ్రామాల్లో లిక్విడ్ యూరియా/ నానో యూరియా వినియోగించాలని చెప్పారు. ఎరువులు పక్కదారి పట్టకుండా ఈ కమిటీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి భూమాత రక్షణ కమిటీ సభ్యులైన జడ్పీ సీఈఓ జె.కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎస్ విజయకుమార్, పోలీస్ అధికారి తిరుమలేశ్వరరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి త్రినాథ్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రవికిషోర్, ఏడిఏ అనిత, ఎరువుల కంపెనీల ప్రతినిథులు పాల్గొన్నారు.

# చెప్పిందే చేస్తాం.. చేసేదే చెప్తాం

కోవూరు (నెల్లూరు), నవంబర్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ చేనేత కాలనీలో బుధవారం సాయంత్రం ఇటీవల కురిసిన మొంథా తుపాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ 214 చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చిన బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము చెప్పిందే చేస్తామని.. చేసేదే చెప్తామన్నారు. ఇటీవల కురిసిన తుపాన్‌లో కూటమి నాయకులు సమిష్టిగా కృషి చేసి తనకు మరింత పేరు తెచ్చారని ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని మధ్యవర్తుల ప్రమేయం లేదన్నారు.

# మహిళా హాస్టల్ బాత్రూమ్‌లో సిసి కెమెరా



## ఉద్యోగినుల ఆందోళన... ఓ యువతి అరెస్ట్

కుప్పం, నవంబరు 5 ప్రభాతవార్త: ఓ ప్రముఖ సంస్థకు చెందిన మహిళల హాస్టల్ భవనంలోని బాత్రూమ్‌లో సిసి కెమెరా ఉ ండడంతో మహిళా ఉద్యోగినులు ఆందోళన చేసిన సంఘటన తమిళనాడు రాష్ట్రం హోసూరులో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కృష్ణగిరి జిల్లా పోలీసులు ఓ మహిళను అరెస్ట్ చేశారని సమాచారం. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. హోసూరు నగరంలోని కెలమంగళం వద్ద ఓ ప్రముఖ కంపెనీ హాస్టల్ ఉంది. ఈ హాస్టల్‌లో పలువురు మహిళా ఉద్యోగులు ఉంటున్నారు. అయితే హాస్టల్‌లోని బాత్రూమ్‌లో సిసి కెమెరాలను చూసిన మహారాష్ట్రకు చెందిన ఓ మహిళ ఆందోళనకు గురై సహచర ఉద్యోగులకు తెలిపింది. దీంతో హాస్టల్‌లోని ఉద్యోగినులు పెద్ద ఎత్తున మంగళవారం రాత్రి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని హాస్టల్‌లో తనిఖీలు చేశారు. కాగా ఈ సంఘటనకు సంబంధించి కృష్ణగిరి పోలీసులు ఒడిశాకు చెందిన 22 ఏళ్ల యువతిని అరెస్ట్‌చేసి విచారిస్తున్నట్లు సమాచారం.

# ఆదరణ 3.0 ద్వారా బిసిలకు ఆధునిక పనిముట్లు

- చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం
- బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత




విజయవాడ, నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: బిసిలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. గొల్లపూడిలోని బిసి సంక్షేమ భవన్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బిసి కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్.సవిత హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. కుల, చేతివృత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వృత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని, దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందిస్తామన్నారు. అంతకుముందు 17 బిసి కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బిసి కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బిసి సంక్షేమ శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# విశాఖ పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్‌కు పరదీప్ పోర్ట్ డిప్యూటీ చైర్మన్‌గా పదోన్నతి



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి. వేణుగోపాల్‌కు పరదీప్ పోర్ట్ అథారిటీ డెప్యూటీ చైర్మన్‌గా పదోన్నతి పొందారు. ఆయనను పరదీప్ పోర్ట్ డిప్యూటీ చైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర పోర్టులు నౌకా జల రవాణా శాఖా మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. వేణుగోపాల్ 1995లో విశాఖపట్నం పోర్టులో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం పోర్టులోని వివిధ విభాగాల్లో పలు పదవుల్లో సేవలందించారు. 2019లో ఆయన కార్యదర్శిగా పదోన్నతిపై దీన్ దయాళ్ (కాండ్లా) పోర్ట్ అథారిటీలో సేవలు అందించారు. 2020లో తిరిగి విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో కార్యదర్శిగా బదిలీ అయ్యి ఇప్పటివరకు సేవలు అందిస్తున్నారు. తన పదవీకాలంలో ఆయన బింస్టెక్, ఇండియన్ మేరిటైమ్ కాన్‌క్లేవ్‌లు, ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభోత్సవం, అంతర్జాతీయ క్రూయిజ్ నౌకల విశాఖ పోర్ట్ సందర్శనలు వంటి అనేక ప్రధాన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. తన 8వ పేజీలో

# ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

నోములు నోచుకున్న మహిళలు -ప్రముఖ శివాలయాలు వద్ద జ్వాలా తోరణాలు -శివ, కేశవులు ఆలయాలు భక్తులతో రద్దీ - ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు గస్తీ





8లో

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# ఏసీబీ తనిఖీలు



8లో

లంచం, అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ -మధురవాడ, గాజువాక, జగదాంబ సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో కీలక దస్త్రాలు స్వాధీనం -ఏసీబీ ఎంట్రీతో డాక్యుమెంట్ రైటర్లు పరార్

## ఇంజనీరింగ్ వైద్య, విద్య కోర్సులకు శిక్షణ ఇస్తున్న అలెన్ ఇన్స్టిట్యూట్ బ్రోచర్ ఆవిష్కరణ



8లో

## డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ)గా బాధ్యతలు చేపట్టిన వి.ఎన్.మణికంఠ చందోలు

8లో

## శ్రీరాధాకృష్ణ మహోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి అవంతి



( ప్రభాతవార్త -విశాఖపట్నం)

భీమిలి బీచ్ వద్ద అంగరంగ వైభవంగా శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై వేద పండితులు 8వ పేజీలో

## అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా దీపోత్సవం : భీమిలి ఎమ్మెల్యే గంటా



9లో

# శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి గిరిప్రదక్షిణ





11లో

# మసాజ్ ముసుగులో పాడు పనులు

విశాఖలో వెలుగులోకి చీకటి దందా - వివిపి, ఆర్కిడ్ వెల్ నేస్ అండ్ స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం - టాస్క్ ఫోర్స్,త్రీ టౌన్ పోలీసులు సంయుక్తంగా దాడులు - నలుగురు అరెస్ట్ .పరారీలో నిర్వాహకులు - పది మంది యువతులు రెస్క్యూ హెూంకు తరలింపు



8లో

## ప్రజలు ఆరోగ్యంగా.. ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

డిజిటలైజ్ విధానంలో వైద్య సేవలను అందరికీ చేరువ చేస్తున్నాం..-రూ.2 కోట్లతో కేజీహెచ్ లో డయాలసిస్ యూనిట్ పునఃప్రారంభించిన మంత్రి డీవీబీ స్వామి



8లో

## విశాఖ సాగర తీరాన కెనరా బ్యాంక్ అధికారుల సంఘం 20వ త్రైవార్షిక జాతీయ సమ్మేళనం

8లో

## గీతం అసోసియేట్ ప్రొఫెసర్ పెరుమాల్ సుందరయ్య మృతి



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త:

గీతం యూనివర్శిటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆచార్య పెరుమాల్ సుందరయ్య గుండె పోటుతో మంగళవారం రాత్రి మృతి చెందారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ విభాగంలో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథ మెటిక్స్, స్టాట స్టిక్స్'కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన స్వస్థలం విజయ నగరం జిల్లా బొబ్బిలి. సుందరయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. 2008లో ఆయన ఏయూలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో ఆయన నిష్ణాతులుగా పేరొందారు. సుందరయ్య ఆకస్మిక మృతిపట్ల సహచర ఉద్యోగులు, సిబ్బంది సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. పలువురు నివాళులర్పించారు.

## రాత్రి సమయాల్లో పనిచేసేందుకు మహిళలకు అనుమతి

### అమల్లోకి ఏపీ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ సవరణ చట్టం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఏపీ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ సవరణ చట్టం అమలుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఈ చట్టం సోమవారం నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. వారానికి 48 గంటల పని విధానాన్ని కొనసాగిస్తూనే కార్మికుల రోజువారీ పని గంటలను 8 నుంచి 10కి పెంచారు. ప్రస్తుతం వారానికి 14గంటలు ఓవర్ టైం ఉండగా.. దీన్ని మూడు నెలలకు 144 గంటలుగా నిర్ణయించారు. రాత్రి సమయాల్లో పని చేసేందుకు మహిళలకు అనుమతించారు. మహిళా సిబ్బంది సమ్మతితో రాత్రి 8గంటల నుంచి ఉదయం 6గంటల వరకు పనికి అనుమతించేలా చట్ట సవరణ చేశారు. రాత్రి విధుల్లో వారికి అన్నిరకాల సదుపాయాలు కల్పించాలి. 20 మంది లోపు సిబ్బంది ఉన్న సంస్థలకు కొన్ని రిజిస్టర్ల నిర్వహణ నుంచి మినహాయింపునిచ్చారు. సిబ్బంది రిజిస్ట్రేషన్, రెన్యూవల్, సెలవులు, తొలగింపు లాంటి రిజిస్టర్లను మాత్రం తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంటుంది.

## భాగస్వామ్య సదస్సు పనులు జీవీఎంసీకి ప్రతిష్టాత్మకం

**జరుగుచున్న పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి -అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తాను -వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి -నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



విశాఖపట్నం నవంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు చేపట్టిన పనులు జీవీఎంసీకి చాలా ప్రతిష్టాత్మకమని, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాల నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్ లో ఈ నెలలో జరిగే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు చేస్తున్న అభివృద్ధి పనులతో పాటు జీవీఎంసీ అన్ని వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులపై జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు చేపడుతున్న అభివృద్ధి, నగర సుందరీకరణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని, పనులలో లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని మేయర్ తెలిపారు. భాగస్వామ్య సదస్సుకు చేపడుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తానని మేయర్ తెలిపారు. భాగస్వామ్య సదస్సుకు విశాఖ నగరానికి దేశ విదేశాల నుండి ఎంతోమంది ప్రతినిధులు వస్తున్నందున జీవీఎంసీ నిధులతో చేపడుతున్న నగర సుందరీకరణ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా చేపడుతూ త్వరితగతిన ఆకర్షణీయంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అలాగే జీవీఎంసీ అన్ని వార్డులలో చేపడుతున్న పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని, వార్డులలో ఇప్పటి వరకు ఎన్ని పనులకు టెండర్లు పిలిచారని, అవి ఏ ఏ దశలో ఉన్నాయని, ఇంకా పిలవ వలసిన టెండర్లు ఎన్ని ఉన్నాయని, నగరంలో చేపడుతున్న కళ్యాణ మండపాలు, రోడ్లు, కాలువలు, కల్వర్టులు, సెంట్రల్ మీడియన్ అభివృద్ధి, ఎలక్ట్రికల్ పనులతో పాటు నగర సుందరీకరణ పనులు, పెయింటింగ్, వాల్ పెయింటింగ్ తదితర పనుల స్థితిగతులను అన్ని జోనల్ పరిధిలోని పర్యవేక్షక ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు సకాలంలో పనులు ప్రారంభించక పోయినా, పూర్తి చేయకపోయినా యెడల వారిని బ్లాక్ లిస్టులో ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బీచ్ తీర ప్రాంతాలను మరింత సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, గోవిందరావు, కె.శ్రీనివాస రావు, రాయల్‌బాబు, శాంతిరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు పాల్గొన్నారు.

## బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ తనిఖీ చేసిన ఇన్‌చార్జ్ మంత్రి డా. దోలా



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త:

ప్రభుత్వం అందించే కోచింగ్ సద్వినియోగం చేసుకొని బాగా చదివి సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విద్యార్థులకు సూచించారు. బుధవారం మధ్యాహ్నం ఋషికొండ వద్ద గల బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ, కంప్యూటర్ రూమ్, సెమినార్ హాల్ తదితర వసతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్‌లో కోచింగ్ పొందుతున్న విద్యార్థులతో మంత్రి మాట్లాడుతూ తీసుకునే కోచింగ్ సద్వినియోగం చేసుకొని బాగా చదివి సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించాలని సూచించారు. విద్యార్థుల వసతి, పాఠశాల వాతావరణం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు నివసిస్తున్న హాస్టల్‌ను పరిశీలించి, వసతులు మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్ చుట్టూ ఉన్న ప్రాంగణాన్ని శుభ్రపరచి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరగా విద్యార్థిని విద్యార్థులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డీడీ సోషల్ వెల్ఫేర్ రామారావు, జిల్లా గురుకుల పాఠశాల కోఆర్డినేటర్ మిసెస్ గ్రేస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కె.కె రాజు

( ప్రభాతవార్త -విశాఖపట్నం )

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కే కే రాజు మర్యాద పూర్వకంగా బుధవారం కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలపై జగన్ తో కేకే రాజు చర్చించారు.

## భక్తులతో కిటకిటలాడిన సత్యదేవుని ఆలయం

( ప్రభాతవార్త -విశాఖపట్నం )

ఇసుక కొండ పై వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుక మంగళ ధ్వని వేద మంత్రములతో అంగరంగ వైభవంగా జరిగింది . శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు ఫణిహారం నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు , అర్చనలు , కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు . ఇటు ఘాట్ రోడ్ నుండి అటు కేజీహెచ్ నుండి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి క్యూ కాంప్లెక్స్ ద్వారా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు . వెయ్యి మందికి పైగా దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు . వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు . స్వామి వారిని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి తదితరులు దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఏర్పాట్లను ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి పర్యవేక్షణ లో చేశారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శ

**డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై మంత్రి డా. స్వామి ప్రత్యేక శ్రద్ధ -ఇప్పటి వరకు తీవ్ర అనారోగ్యానికి గురైన 37 మంది విద్యార్థుల ప్రాణాలు కాపాడిన మంత్రి డా.స్వామి**

విశాఖ, నవంబర్, 05, ప్రభాతవార్త

తీవ్ర అనారోగ్యానికి గురై విశాఖలోని మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాకుళం జిల్లా కొల్లివలస డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి బోనెల చరణ్ ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి బుధవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని మంత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి చరణ్ ని మంత్రి స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నేడు విద్యార్థిని పరామర్శించారు. డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై మంత్రి డా. స్వామి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ విద్యా సంవత్సరంలో తీవ్ర అనారోగ్యానికి గురైన 37 మందికి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక చొరవతో వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.



## విశాఖ పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్‌కు పరదీప్ పోర్ట్ డిప్యూటీ ఛైర్మన్‌గా పదోన్నతి

7వ పేజీ తరువాయి ..

అంకితభావం, ప్రతిభావంతమైన సేవలను కేంద్ర మంత్రిత్వశాఖ గుర్తించి సముచితంగా గౌరవించింది. వేణుగోపాల్ పదోన్నతి పట్ల విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయన తన నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇంజనీరింగ్ వైద్య, విద్య కోర్సులకు శిక్షణ

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

దేశంలో ఇంజనీరింగ్ వైద్య విద్య కోర్సులు ప్రవేశ పరీక్ష తయారీకి శిక్షణ ఇస్తున్న ప్రముఖ సంస్థ అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. విశాఖలో క్లాస్ రూమ్ ప్రారంభిస్తున్న తరుణంలో బుధవారం బీచ్ రోడ్లో నోవాటెల్ లో బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటువంటి గొప్ప విద్యా సంస్థ ఏర్పాటు చేయడం అభినందించదగిన పెద్ద విషయమని విద్యార్థిలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు , ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీరాధాకృష్ణ మహోత్సవ ..

7వ పేజీ తరువాయి ..

మంత్రోచ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో పూజ లో పాల్గొని దైవ ప్రసాదంతో పాటు శ్రీ కృష్ణ భగవానుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం భీమిలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనపై ఉన్న అభిమానంతో చుట్టి ముట్టడం తో అందరితో ఆయన కాసేపు సంభాషించి అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతీ ఏటా శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు లో తాను ఆధ్యాత్మికంగా పాల్గొనడం జరుగుతుందని, సమస్త మానవాళిని కాపాడేది దైవమన్నారు. దైవ ఆధ్యాత్మిక నామ స్మరణలో మానసిక చింతలు తొలగిపోయి ప్రశాంతత చేకూరుతుందన్నారు. తన జీవితంలో ఎన్ని సిరి సంపదలు.. పేరు ప్రఖ్యాతలు.. అధికారాలు ఉన్నా.. తొలి ప్రాధాన్యత ఆధ్యాత్మికతకే ఇస్తానని, నిత్య దైవ ఆరాధికుడు గా పూజా కార్యక్రమాలు అంటే తనకు చాలా ఇష్టమని వివరించారు. బుధవారం శ్రీ రాధాకృష్ణ మహోత్సవ పూజ లో మీ అందరితో పాటు పాల్గొవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సర్వేజనో సుఖినోభవంతు అనేది నా ఆధ్యాత్మిక నినాదం అని, అందరకి ఆ శ్రీకృష్ణ భగవానుడి ఆశిస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరారు.

## మసాజ్ ముసుగులో పాడు పనులు

**థాయ్ రాజా థాయ్..! మీరు చదివింది కరెక్టే..! కాయ్ రాజా కాయ్ అనడానికి ఇది బెట్టింగ్ వ్యవహారం కాదు. మసాజ్ ముసుగులో బ్రోతల్ దందా..!కేటుగాళ్లు ఎందరో యువతుల్ని ఈ రొంపిలోకి దింపుతూ వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఈ తరహా డర్టీ కల్చర్ పై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పోలీసులు ఫోకస్ పెట్టారు. తాజాగా విశాఖ నగరంలో విఐపి రోడ్ సమీపంలో ఉన్న ఆర్చిడ్ వెల్ నేస్ అండ్ స్పా సెంటర్ పేరిట జరుగుతున్న పాడు దందాను టాస్క్ ఫోర్స్, త్రీ టౌన్ పోలీసులు బయటపెట్టారు..**

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)






బయటకు మాత్రం వెల్ నెస్ స్పా, ఫిట్ నెస్ స్పా, మసాజ్ సెంటర్ .. కానీ వీళ్లు చేసేది మసాజ్ ముసుగులో బ్రోతల్ దందా..! ఎందరో యువతుల్ని ఈ రొంపిలోకి దింపుతూ వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారు కేటుగాళ్లు. ప్రతి ఏరియాలో ఇదో పాడు కల్చర్‌గా మారింది.విశాఖ లో మసాజ్ ముసుగులో హైటెక్ వ్యభిచారం సాగుతోంది. హైఫై మసాజ్ సెంటర్ల నుంచి వీధిలో ఉన్న స్పా సెంటర్ల వరకు అంతా డర్టీ పిక్చరే. తాజాగా విశాఖలో విఐపి రోడ్ సమీపంలో ఉన్న ఆర్చిడ్ వెల్ నేస్ అండ్ స్పా సెంటర్ పేరిట జరుగుతున్న పాడు దందాను టాస్క్ ఫోర్స్, త్రీ టౌన్ పోలీసులు బయటపెట్టారు.. పోలీసులకు అందిన సమాచారం మేరకు టాస్ఫోర్స్ సిఐ భాస్కరరావు , త్రీటౌన్ సిఐ పైడయ్య తమ బృందాలతో కలిసి మంగళవారం రాత్రి విఐపి రోడ్ సమీపంలో ఉన్న ఆర్చిడ్ వెల్ నేస్ అండ్ స్పా సెంటర్ పై దాడి నిర్వహించారు. ఈ మేరకు అక్కడ ప్రభుత్వ నియమాలను , నిబంధనలను ఉల్లంఘించి వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు గుర్తించారు.?స్పా మేనేజర్లు కల్లూరు పవన్ కుమార్(36),?జానా శ్రీనివాస్( 35) లను ప్రశ్నించారు..దీంతో స్పా యజమానులు కాసిరెడ్డి అరుణ్ కుమార్, రాహుల్ పేరిట వ్యాపారం చేస్తున్నట్టు వెల్లడించారు. థాయ్ స్పా మసాజ్ ముసుగులో డబ్బు కోసం మహిళలను లైంగిక దోపిడీకి ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. అనంతరం పోలీసులు గదులను తనిఖీ చేయగా ఒక వ్యక్తి, పది మంది మహిళలు అక్కడ ఉన్నట్టు గుర్తించారు.. బాడీ మసాజ్ జరుగుతున్నట్టు,దీనికి కస్టమర్ల నుండి రూ. 3 వేలు నగదు రూపంలో వసూలు చేస్తున్నట్టు, స్పాలో పనిచేసేవారికి డబ్బులు ఇచ్చి, మసాజ్ చేయమని , లైంగికంగా పాల్గొనమని ఆదేశిస్తున్నట్లు కూడా స్పా మేనేజర్లు పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు స్పాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు..అక్కడ ఓ గది లోపల, చీలి రామచంద్ర ప్రసాద్ అనే వ్యక్తి ఒక అమ్మాయినీ గుర్తించారు. మిగిలిన తొమ్మిది మంది అమ్మాయిలు వారి వారి విశ్రాంతి గదులలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.. ఈ మేరకు ?పోలీసులు కల్లూరు పవన్ కుమార్ నుండి ఐఫోన్ 13, జానా శ్రీనివాస్ నుండి నథింగ్ ఫోన్, చీలి రామచంద్ర ప్రసాద్ (కస్టమర్) నుండి శాంసంగ్ ఫోన్ అనే 3 మొబైల్ ఫోన్‌లను , మధ్యవర్తుల సమక్షంలో రూ. 7 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేశారు.. బాధిత మహిళలను సురక్షిత హోమ్కు తరలించారు.. ప్రధాన నిందితులు కాసిరెడ్డి అరుణ్ కుమార్ ,రాహుల్ పరారీలో ఉన్నారు..

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో..

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఏపీ వ్యాప్తంగా ఏసీబీ అధికారుల బృందాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మెరుపు దాడులు నిర్వహించారు.అందులో భాగంగ విశాఖలోని జగదాంబ సెంటర్ లోని టర్నర్ చౌల్ట్రీ,పెద్ద గంట్యాడ, మధురవాడ, ఆనందపురం ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అధికారులు మెరుపు దాడులు చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు పనిచేయడంతో పాటు ఏజెంట్లు సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది కొమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని అంశాల మీద విచారణ జరిపారు. కార్యాలయాల తలుపులు మూసి లోపల రికార్డులు పరిశీలించారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ముఖ్యంగా మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఇక్కడి సబ్ రిజిస్టార్ చక్రపాణి పై తీవ్ర స్థాయిలో అవినీతి ఆరోపణలు ఉన్నాయి.. ఈ మేరకు ఏసీబీకి ఫిర్యాదులు కూడా అందడంతో దస్తావేజుల విభాగంలో లావాదేవీలపై సమగ్రంగా తనిఖీలు చేపట్టారు. అధికారుల నుంచి పలు రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే మధురవాడ, గాజువాకలో కొన్ని కీలకమైన విషయాలను ఏసీబీ అధికారులు గుర్తించారు.రిజిస్ట్రేషన్లో ఉల్లంఘనలు, రిజిస్ట్రేషన్ కోసం పెండింగ్లో ఉంచిన పత్రాలను కూడా అధికారులు గుర్తించినట్లు తెలుస్తుంది.. లంచం, అక్రమ రిజిస్ట్రేషన్లపై వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ఈ సోదాలు జరిపినట్టు తెలుస్తుంది.. ఇది ఇలా ఉండగా విశాఖలోని పలు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఏసీబీ తనిఖీలు జరుగుతున్నట్లు తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్లు పరారైనట్టు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 120కి పైగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలపై ఏసీబీ దాడులు చేపట్టింది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

విశాఖపట్నం, నవంబర్ 5 ప్రభాతవార్త

కార్తీక మాసం మహాశివుని అనుగ్రహం కోసం పౌర్ణమి పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేగువ జాము నుండి విష్ణు ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ప్రముఖ శివాలయాల రాజగోపురం వద్ద జ్వాలా తోరణాన్ని కట్టారు. ఈ తోరణాన్ని చీకటి పడిన తర్వాత వెలిగించి మండుతున్న తోరణాల కింద నుండి మహాశివుని విగ్రహ ఊరేగింపు తో కలిసి ప్రదక్షిణ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న గంట స్తంభం వద్ద నేటి దీపాలు వెలిగించి పూజలు చేశారు. అదేవిధంగా ఉసిరికి చెట్టు వద్ద కూడా పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఈ దీపాలు వెలుతురులో ఆలయాలు ఎంతో శోభాయమానంగా వెలిగాయి. వేకువ జాము నుండి విష్ణు ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు ప్రముఖ ఆలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దస్తి నిర్వహించారు.

## నేడు జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

**జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి**

విశాఖపట్టణం, నవంబరు 5 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 6న ( గురువారం) ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి.హాలులో మరియు జడ్పీ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.30గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు.ఉదయం 10.00 గంటలకు 2,వ స్థాయీ సంఘ సమావేశం, ఉదయం 10.30గంటలకు 3వ స్థాయీ సంఘ సమావేశం, 11:00 గంటలకు 4వ స్థాయి సంఘ సమావేశం, 11:30 గంటలకు 5వ స్థాయీ సంఘ సమావేశం, 12.30 గంటలకు, 6వ స్థాయి సంఘ సమావేశం 1,7వ సాయి సంఘ సమావేశములు 12:00 జరుగుతాయని వివరించారు. సంబంధించిన ప్రగతి నివేదికలతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని, ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## విపత్తులు, వైపరీత్యాల్లో చేతులెత్తేస్తున్న ప్రభుత్వం: మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త



ప్రజలు, రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది తలెత్తినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా చేతులెత్తేయం చంద్రబాబు ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాన్ ప్రభావంతో రైతులు నష్టపోతే, నష్టం అంచనాకు క్షేత్రస్థాయిలో కనీసం పర్యటించలేదని ఆక్షేపించారు. పంటలు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి పరిహారం కూడా ప్రకటించలేదన్న ఆయన, తెస్తున్న అప్పంతా ఏమవుతోందని నిలదీశారు. కాశీబుగ్గ ఆలయ ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్న బొత్స సత్యనారాయణ, శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తేల్చి చెప్పారు. అన్నం పెట్టే రైతన్న చేయి పెట్టేవాడిగా ఉండాలే తప్ప.. చేయి పట్టేవాడిగా ఉండదరాన్న స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలే వైయస్సాస్ కాంగ్రెస్ పార్టీ విధానం. మా హయాంలో అదే తరహాలో రైతులకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి అడుగులో రైతుల చేయి పట్టించుకుని నడిపాం. విత్తనం మొదలు పంటల అమ్మకం వరకు ఆర్బీకేలు రైతులకు తోడుగా నిలబడ్డాయి. ప్రతి ఎకరాకు పక్కాగా ఈ%-%క్రాప్ చేశాం. తద్వారా పంట పండించిన రైతులు అధిక వర్షాలు, కరువు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోతే వారికి, ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించే ఏర్పాటు చేశాం.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టింది. ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించే విధానానికి స్వస్తి చెప్పి.. మరలా పూర్వపు పద్ధతిలో పంట ఇన్సూరెన్స్‌ను రైతులే కట్టాలనే నిబంధన తీసుకొచ్చారు. ఒకవేళ రైతులు కట్టకపోతే వారిని ప్రోత్సహించి.. కట్టేలా చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఇవాళ తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు వల్ల రైతులు పంట నష్టపోయారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తుపాన్ ప్రభావం ఉంది. వరి, అరటి, ప్రత్తి, చెరకు, పూలతోటలు అన్ని రకాల రైతులు నష్ట పోయారు. వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రులు మాటలు మాత్రమే చెబుతున్నారు. ఎక్కడా చేతలు కనిపించడం లేదు. పంట పొలాల్లో నుంచి నీరు పోయినా ఇప్పటి వరకూ పంట నష్టంపై ప్రకటన చెయ్యలేదు. నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇంత సాయం చేస్తామని భరోసా కల్పించే ప్రకటన ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకూ లేదు. రైతు శ్రేయస్సు గురించి ఆలోచించే మనస్సు ఈ ప్రభుత్వానికి లేదు. దీనిపై మాట్లాడితే మా మీద బురద జల్లుతున్నారు.

## విశాఖ సాగర తీరాన కెనరా బ్యాంక్ అధికారుల..

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త:

కెనరా బ్యాంక్ అధికారుల సంఘం 20 వ త్రైవార్షిక జాతీయ సమావేశాలు నవంబర్ 8, 9, 10వ తేదీల్లో విశాఖ పట్నం రాడిసన్ బ్లూ హోటల్లో జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 50 వేల మంది కెనరా బ్యాంక్ అధికారుల సభ్యత్వం కలిగిన ఈ సంఘానికి తెలుగువారైన శ్రీ కె. రవికుమార్ జనరల్ సెక్రటరీగా నాయకత్వం వహిస్తున్నారు. ఎనిమిదో తేదీన జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ శ్రీ కె.సత్యనారాయణ రాజు విచ్చేయుచున్నారు మరియు ఈ సమావేశాలకు దేశం నలుమూలల నుండి 6500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ రమా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యంగా.. ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రజలు ఆరోగ్యంగా.. ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దానిలో భాగంగానే వైద్య సేవలను యూనివర్సల్ డిజిటలైజ్డ్ విధానంలో ప్రజలకు చేరువ చేస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సీఎస్సార్ కింద ఎన్టీపీసీ సమకూర్చిన రూ.2 కోట్ల ఆర్థిక సహాయంతో కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఆధునికీకరించిన హీమో డయాలసిస్ యూనిట్ ను ఆయన బుధవారం పునఃప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ముందుగా యూనిట్ లోపల కలియ తిరిగిన ఆయన రోగులతో మాట్లాడారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని దానిలో భాగంగా అందరికీ ఉపయోగపడేలా రూ.25 లక్షలతో సార్వత్రిక ఇన్సూరెన్స్ కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. కుప్పంలో సంజీవని పేరుతో పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని, దశల వారీగా రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటలైజ్డ్ వైద్య సేవలను చేరువ చేస్తామని చెప్పారు. కేజీహెచ్ నెఫ్రాలజీ విభాగంలో ఇప్పటికే 13 సబ్ యూనిట్లతో సేవలు అందుతున్నాయని, అదనంగా ఎన్టీపీసీ సాయంతో మరొక 10 కొత్త సబ్ యూనిట్లను సమకూర్చగలిగామని మంత్రి వివరించారు. ప్రమాదకర వ్యాధులున్న వారికి ఇక్కడ సేవలందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలందరికీ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ డా. రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ డా. కేవీఎస్ సంధ్యాదేవి, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, సూపరింటెండెంట్ డా. ఐ.వాణి, ఆర్ఎంవో డా. శ్రీహరి, నెఫ్రాలజీ విభాగం ఇన్చార్జి హెచ్వోడీ డా. రత్నప్రభ, ఎన్టీపీసీ ప్రతినిధులు పాత్రో, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Rama Hospitals, Behind Gurudwara, Visakhapatnam - 530013, will discard all old medical records and documents dated before 01.01.2019. Anyone who needs information from these records should contact the hospital office within 7 days from this notice.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మద్దిలపాలెం బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 93263 58710

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 14.11.2025 శుక్రవారం మ।। 3.00 గం।।లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్దిలపాలెం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులకు (నామినీ) వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నగల బరువు |
|---|---|---|
| 587106630008289 | అనిల్‌కుమార్ చేకూరి | 177.30 గ్రాములు |
| 587106630008301 | | 168.30 గ్రాములు |
| 587106630008299 | | 112.30 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 14.11.2025 తేదీన మధ్యాహ్నం 2.00 గంటలలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "మద్దిలపాలెం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 04.11.2025 సం/- బ్రాంచ్ మేనేజర్



## ఘనంగా మన్యుసూక్త హెూమం

విశాఖపట్నం, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఘనంగా మాన్యుసూక్త హెూమం జరిగిందని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథ రావు తెలిపారు. ఈ హెూమం వలన నరఘోషా, శత్రు ఘోషా, ఋణబాధ, గ్రహదోష నివారణ, కార్యసిద్ధి కలుగునని తెలిపారు.

## ఘనంగా జాతీయ స్థాయి కుడో విజేతల అభినందన సభ

గాజువాక,నవంబర్ 5,ప్రభాతవార్త :



క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి చూపాలని బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్, రాష్ట్ర కుడో సంఘం గౌరవ అధ్యక్షులు డా.కర్ణంరెడ్డి నర్సింగరావు, న్యూ పోర్ట్ సీఐ కామేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సూరత్‌లో జరిగిన కుడో ఫెడరేషన్, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో సత్తా చాటిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను పెదగంట్యాడ కల్చర్ ఫౌండేషన్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా సిఐ కామేశ్వర రావులు పాల్గొని వారి చేతులు మీదుగా క్రీడాకారులను సన్మానించి మెడల్స్ సర్టిఫికేట్లు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో 24 నుంచి 31 వరకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఇండోర్ స్టేడియంలో 6వ కుడో ఫెడరేషన్ కప్,16వ కుడో నేషనల్ టోర్నమెంట్ మరియు 17వ అక్షయ్‌కుమార్ ఇంటెర్నేషనల్ కుడో టోర్నమెంట్స్ ఘనంగా జరిగాయని అన్నారు. ఈ పోటీలలో 32 రాష్ట్రాలు నుంచి సుమారు 3700 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 40 మంది బాల బాలికలు పాల్గొనగా అన్ని విభాగాలలో అద్భుత ప్రదర్శన కనబరిచి 41 పతకాలు సాధించి అంధ్రప్రదేశ్ ఖ్యాతిని కనబరిచారన్నారు. అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్రీడా కారులకు టిఎ, డిఎలతో పాటు ట్రాక్ సూట్లు అందజెశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారుల కోచ్ రమణ, టీం మేనేజర్, బల రామకోటిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కుడో ప్రసిడెంట్ ఆలూరి. శశిధర్,వైస్ ప్రసిడెంట్ అడే.కిరణ్ కిషోర్, సెక్రెటరి ఎ.రవిబాబు, ట్రజరర్ ఎ.అనురాధ పాల్గొన్నారు.

## పంచముఖి శివాలయంలో శివునికి పంచామృతాభిషేకాలు



గాజువాక,నవంబర్ 5 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం కణితి కళింగ వీధిలో నూతనంగా నిర్మించిన పంచముఖి శివాలయంలో ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకుల సమావేశంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. సాయంత్రం జ్వాలాతోరణం వెలిగించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా దీపోత్సవం : భీమిలి ఎమ్మెల్యే గంటా

పద్మనాభం, నవంబరు5, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఈనెల 19న జరగనున్న అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ దీపోత్సవంపై బుదవారం కుంతీమాధవస్వామి ఆలయంలో ఈఒ.పి ఎల్ఎన్ రాజు ఏర్పాటు చేసిన నాయకులు, అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన సంఘటన దృష్ట్యా ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. బారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఆర్‌డిఒ సంగీతమాదూర్, ఎసిపి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి పది కొండమెట్లకి ఇద్దరు పోలీసులు, రెవిన్యూ అధికారి, వాలంటీర్లను నియమిస్తారుని అన్నారు. అలాగే వైద్యశిబిరాలను, కొండపైన,మెట్లమార్గంలోను, కొండదిగువన, అలాగే మూడు 108 వాహనాలను ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఎంపీపీ కె.రాంబాబు, టీడీపి అధ్యక్షుడు కె.రమణ, ఎఎంసి చైర్మెన్ రామస్వామినాయుడు, నాయకులు దాము, టి.పద్మనాభం, బి.సత్యనారాయణ, కె.సత్యనారాయణ,గంగరాజు, జగన్నాదం, పైల శ్రీను తహాశీల్దారు ఆనందరావు, ఎపిడిఒ రూపేష్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయ అఖండ దీపారాధనకి భక్తుల నుండి విశేష స్పందన

పద్మనాభం,నవంబరు 5, ప్రభాతవార్త :



మండలంలో గెద్దపేట గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుదవారం రాత్రి ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ దీపారాధనకి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయం భక్తులతో నిండిపోయింది.ముందుగా ఆలయం ముందున ఏర్పాటు చేసిన జ్వాలాతోరణంను పూర్ణచంద్రరావు దంపతులు వెలిగించారు. అనంతరం ఆలయ అర్చకులు నాగబాస్కర సంతోషశర్మ వేద మంత్రాలతో 365 మట్టిలింగాలతో మహాలింగార్చన గావించారు.అనంతరం అఖండదీపారాధన చేసారు. దీంతో ఆలయం దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగింది. శివనామంతో ఆలయ పరిసర ప్రాంతాలు హెూరెత్తాయి. ఈ కార్యక్రమంలో గెద్దప్రసాదు, ఎర్రినాయుడు,రాజారావు, అప్పలనాయుడు,పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన సత్యదేవుని ఆలయం

విశాఖపట్నం, నవంబరు 5, ప్రభాతవార్త



ఇసుక కొండపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుక మంగళ ధ్వని వేద మంత్రములతో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు ఫణిహారం నంసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఇటు ఘాట్ రోడ్ నుండి అటు కేజీహెచ్ నుండి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి క్యూ కాంప్లెక్స్ ద్వారా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. వెయ్యి మందికి పైగా దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. స్వామి వారిని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఏర్పాట్లను ఈఓ టి.రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో చేశారు.

## వైభవంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం



ఆరిలోవ నవంబర్ 5 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి మహా పర్వదినం పురస్కరించుకొని బుధవారం స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న ఉసిరిక వనంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మణశాస్త్రి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పుట్టమన్నుతో శివలింగాన్ని తయారుచేసి సహస్ర లింగార్చ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం భక్తులచే నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకంలో పాల్గొని మహా శివుని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణతో పాటు కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టడంతో ఉత్సాహంగా రుద్రాభిషేకం జరిగింది.

## సమస్య పరిష్కార దిశగా విఎంఆర్డిఏ చైర్మన్ సూచనలు

మాధవధార, నవంబర్ 5 ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో సాయిరాం, నగర్ సత్యనగర్ గత మూడు దశాబ్దాల నుండి రోడ్డు సమస్యను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పెనుమత్స కుమార్ రాజు విఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం.ప్రణవ గోపాల్ సందర్శించి సమస్యను పరిష్కార దిశగా సూచనలు చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ మన్యపురి శ్రీనివాసరావు బీజేపీ వార్డ్ అధ్యక్షులు వెంకటరావు. సనపల రామకృష్ణ ఎక్స్ కార్పొరేటర్ ఎడ్ల మర్యాదస్, బంగారయ్య, శేఖర్, కూర్మారావు, స్థానికులు రామారావు, విఎంఆర్‌డిఎ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నవరంలో కార్తీక శోభ ...

### లక్షలాదిగా తరలివచ్చిన సత్యదేవునిభక్తులు..



అన్నవరం,నవంబర్ 5, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధి కార్తీక మాసం మహా పర్వదినం పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు, శ్రీ స్వామి వారి వ్రతం దర్శనార్థం అధిక సంఖ్యలో విచ్చేశారు. పౌర్ణమి సందర్భంగా అర్ధరాత్రి 12:30 నుంచి వ్రతముల టికెట్లు ఇవ్వడం ప్రారంభించారు. రద్దీ దృష్ట్యా గమనించిన దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు పలు విభాగాల అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బందికి తగు సూచనలు సూచిం చారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచి వచ్చిన భక్తులకు శ్రీ స్వామి అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించారు. వచ్చిన భక్తులకు రామాలయం ఎదురుగా ఉన్న సెక్యులర్ మండపం వద్ద పులిహెూర దద్దోజనం పంపిణీ చేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. అనంతరం ఉదయం 8 గంటలకు కొండపై నుంచి కొండకు దిగువునకు శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఆసీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణ మధ్య, మంగళ వాయిద్యాలు నడుమ కొండదిగువ తొలి పావంచాలా వద్దకు తోడ్కొని వెళ్లి పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు సమర్పించి దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్ ఈవో సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

## వైభవంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

ఆరిలోవ నవంబర్ 5 ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి మహా పర్వదినం పురస్కరించు కొని బుధవారం స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న ఉసిరిక వనంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మణశాస్త్రి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పుట్టమన్నుతో శివలింగాన్ని తయారుచేసి సహస్ర లింగార్చ మహన్యాస పూర్వక రుద్రాభిషేకం భక్తులచే నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకంలో పాల్గొని మహా శివుని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణతో పాటు కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టడంతో ఉత్సాహంగా రుద్రాభిషేకం జరిగింది.

## రాధాకృష్ణుడు ఆలయంలో పాలు, పెరుగు, ఎదుమేలా కార్యక్రమం

### ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్



ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బీచ్ రోడ్ గోకుల్ పార్క్ నందు ఉన్నటువంటి రాధా కృష్ణ గుడిలో పాలు, పెరుగు, ఎదుమేలా కార్యక్రమం విశాఖ జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభావంగా జరిపారు. ఈ సందర్బంగా మహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రసాదం వితరణ చేశారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి నాడు జగద్గురు ఐనాటివంటి శ్రీ కృష్ణుడుని పాలు పెరుగుతో పూజించటం అనదిగా వస్తున్నటి వంటి ఆచారం. ఈ కార్యక్రమానికి విశాఖ నలుమూలల ఉన్నటు వంటి యాదవ సోదర సోదరిమానులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టెన్త్‌లో ఫెయిల్.. తల్లి మందలింపు.. బాలుడు ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యి స్నేహితులతో తిరుగుతున్నావు అంటూ బాలుడ్ని తల్లి మందలించింది.. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆ బాలుడు ఉరి వేసుకుని ఉసురు తీసుకున్నాడు. ఈ విషాద ఘటన పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసుల సమాచార మేరకు మంగళవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మధురవాడ భరత్ నగర్, చంద్రంపాలెంకు చెందిన గేదెల మోజేష్ (16) తన ఇంటి ఆస్బెస్టాస్ షెడ్ వద్ద చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పీ.ఎం.పాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై తల్లిదండ్రులు, స్థానికులను విచారించారు. అతని కుమారుడు ఇటీవల 10వ తరగతిలో ఫెయిల్ అయ్యి స్నేహితులతో తిరుగుతున్నాడని, దీనిపై తల్లి మందలించగా, మానసిక వేదనతో ఈ ఘటనకు పాల్పడినట్లు మృతుడు తండ్రి గేదెల వెంకటరావు పోలీసులకు తెలిపాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. పీ.ఎం.పాలెం సిఐ బాలకృష్ణ నేతృత్వంలోని ఫిర్యాదుదారుడి వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు, స్నేహితులు,పెద్దలు, పిల్లలపై పరీక్షల్లో వైఫల్యం లేదా వ్యక్తిగత కారణాలపై ఒత్తిడి చేయకుండా, మానసికంగా ధైర్యం ఇవ్వాలనీ ఈ సందర్భంగా సిఐ బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## అనాధ శవానికి అంత క్రియలు నిర్వహించిన రెడ్ క్రాస్



విశాఖపట్నం, నవంబర్ 5 ప్రభాతవార్త

అనాధ శవానికి రెడ్ క్రాస్ సిబ్బంది బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వద్ద జగన్నాధస్వామి ఆలయం సమీపంలో పడి ఉన్న సుమారు 65 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి. అనారోగ్యంతో బాధపడుతు ఉండగా అక్కడి వారు 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌కి తెలియ జేశారు. దీంతో అక్కడికి చేరుకొని 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల రెండవ తేదీన మృతి చెందాడు. రెడ్ క్రాస్ సిబ్బంది తెలియపరచి స్టేషన్ సీఐ ఆదేశాల మేరకు గుర్తుతెలియని వ్యక్తినీ అంత క్రియలు చేయాలని చేపటంతో అతన్ని జ్ఞానపురంలో స్మశాన వాటికలో 3 టౌన్ హెచ్‌సి ఈశ్వర్ సమక్షంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హెూం లెస్ షెల్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## డాక్ యార్డ్ బ్రిడ్జి పనులు పూర్తి.. 11నుంచి రాకపోకలకు అనుమతి

### ప్రభుత్వ విప్,పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

గాజువాక,నవంబర్ 5,ప్రభాతవార్త




సర్దార్ వల్లభాయ్ పటేల్ డాక్యార్డ్ బ్రిడ్జి రిపేర్ పనులు పూర్తయ్యాయని ఈ నెల 11 తేదీ నుంచి వాహనాలు రాకపోకలు సాగించొచ్చని పూర్తిస్థాయిలో ప్రజలకు వినియోగంలోకి వస్తుందని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు బుధవారం తెలిపారు. శిధిలావస్థకు చేరుకున్న బ్రిడ్జ్ గత ఏడాదిగా వాహనదారులకు అందుబాటులో లేదు. దింతో గాజువాక నుంచి రాకపోకలు చేయడానికి అనేక ఇబ్బందులు ఎదురుకోవలసి వచ్చేది. నగరానికి రాకపోకలు సాగించాలంటే మారుతీ సర్కిల్ మీదుగా వెళ్ళవలసి వచ్చేది. దీని వలన దూరం పెరిగి సమయంతో పాటు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా అత్యవసర సమయంలో రోగులు హాస్పిటల్‌కి వెళ్లాలంటే కత్తిమీద సామె. అయితే 11తేదీ నుంచి డాక్‌యార్డ్ బ్రిడ్జ్ అందుబాటులోకి వస్తుందన్న సమాచారం తెలుసుకున్న పారిశ్రామిక ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## రవీంద్రనగర్‌లో కోటి సంతకాల సేకరణ

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు 55వ బూత్ రవీంద్ర నగర్‌లో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో వార్డు నాయకులు, కార్యకర్తలతో కలసి గడప గడపకు వెళ్ళి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఉపయోగాలను, అలాగే పేదలకు వాటికి అనుబంధంగా వచ్చే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తే.. పేద ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందని అలాగే వెనుకబడిన రాష్ట్రం సతీష్గఢ్ లాంటి రాష్ట్రాల్లో ప్రభుత్వం ప్రైవేటుకు ఇచ్చిన మెడికల్ కాలేజీలు తిరిగి ప్రభుత్వంలోకి తీసుకుంటుంటే మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటు వైపు మొగ్గు చూపడం. ఇటు మెడిసిన్ విద్యార్థులకు అలాగే పేదలకు వైద్యం దూరం చేస్తున్న విధానాలను వార్డు ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించి కోటి సంతకాల సేకరణ అప్లికేషన్ పైన సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ విభాగం అధ్యక్షులు ఎ.గోవింద్, కార్యవర్గ సభ్యులు మాచర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణం

### భక్తులతో కిటకిటలాడిన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం



ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో మహా శివునికి పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపార్చన, జ్వాలాతోరణం కార్యక్రమా నికి విశేషంగా భక్తులు తరలివచ్చి ఎంతో ఆకర్షితులయ్యారు. శివనామ స్మరమ్మతో జ్వాలాతోరణం చుట్టూ భక్తులు, మహిళలు శివనామస్మరణతో ప్రదక్షిణలు చేశారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా భక్తులకు కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## బాలలు గృహాలలో దత్తత ప్రక్రియపై అవగాహన

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త



విశాఖ వేలీ స్కూల్ దగ్గర గల ప్రభుత్వ ప్రత్యేక బాలికల సదనము, పరిశీలన గృహములో ఇందిరా నగర్ ఆనంద మార్గ బాలలు గృహంలో బాలల సంరక్షణ విభాగం జాతీయ దత్తత మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో పిల్లలకు దత్తత ప్రక్రియ మీద అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి కె హరికృష్ణ మాట్లాడుతూ దత్తత ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి బాలలు కుటుంబ వాతావరణంలో పెరిగితేనే ఆ బాలలు సామాజికమైన అవరోదాలు లేకుండా ఉన్నత భవిష్యత్తు పొందగలరని అన్నారు. ప్రతీ చైల్డ్ ఉన్నతమైన జీవితాన్ని పొందటమే ఈ దత్తత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. ఈ నవంబర్ నెల మొత్తం అవగాహనా కార్యక్రమాలు జరుగుతాయిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల హెూమ్ సూపరింటెండెంట్ సి నయోమి, ఆనంద మార్గ్ హెూమ్ నిర్వాహకులు సౌమ్యనంద అవధూత, ఆర్ ఎ పాత్రో, ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## డేటా సెంటర్ పేరుతో దళితులకు అన్యాయం చేస్తే సహించం

ఆనందపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



పరిశ్రమలు ఏర్పాటు పేరుతో ఆనందపురం మండలం తర్లువాడ దళిత రైతులకు అన్యాయం చేస్తే సహించమని సీపీఐ సభ్యుల బృందం హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వం అనందపురం మండలం తర్లవాడ పంచాయతీలో గూగుల్ డేటా సెంటర్ కోసం కేటాయిం చిన దళితుల అసైన్డ్ భూములను సిపిఐ విశాఖ జిల్లా ప్రతినిధి బృందం బుధవారం సందర్శించించింది. సిపిఐ విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ 1971లో అప్పటి ప్రభుత్వం దళితులకు రెండు ఎకరాల చొప్పున 48 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారని ఆ భూముల్లో ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో బోరుబావులు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. ఆ భూములను అర్ధాంతరంగా ఎటువంటి నోటీసులు లేకుండా డేటా సెంటర్‌కి ఇస్తాననడం సరైన చర్యకాదన్నారు. ఆ భూములను వారి వద్ద నుండి ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తే వారి జీవన భృతి దెబ్బతింటుందని అన్నారు. ఒకవైపు రైతులు కోర్టులకు వెళ్తే చర్యలు తీసుకుంటామని రైతులను రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పారు. గతంలో అదాని డేటా సెంటర్ పేరుతో కేటాయించిన 400 ఎకరాల భూమి అదాని చేతులోనే ఉన్నాయని ఆ భూమ ల్లో డేటా సెంటర్ నిర్మించాలని అంతే తప్ప దళితుల భూములను లాక్కోవడం సరైన చర్య కాదని అన్నారు. ఒకవైపు డేటా సెంటర్ వల్ల భవిష్యత్తులో నీటి, విద్యుత్ కొరతను విశాఖ నగర ప్రజలు ఎదుర్కోవలసి వస్తుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎం.మన్మధరావు, వనజాక్షి, ఎండి బేగం, నెయ్యల నాగభూషణ రావు పాల్గొన్నారు.

## నేడు చినగదిలిలో ఉచిత వైద్య శిబిరం

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త

చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో హెల్త్ సిటీలో ఉన్న శ్రీ సత్య హెల్త్ సెంటర్ గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనుంది. ఈ శిబిరంలో ఉచితంగా మధుమేహము, రక్తపోటు పరీక్షలతో పాటు సాధారణ వైద్య సేవలు వైద్య నిపుణులు అందించి అవసరమైన వారికి మందులు పంపిణి చేస్తామని ఆస్పత్రి ఎండి, గైనికాలజిస్ట్ డాక్టర్ శోభ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని ముడసర్లోవ, ఆరిలోవ పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## డిపిపిఎల్ విజేతలకు బహుమతులు అందజేత

విశాఖపట్నం, నవంబర్ 5 ప్రభాతవార్త




నేటి యువత అన్ని రంగాలతో పాటు క్రీడారంగంలో కూడా ముందుకు రావాలని విశాఖ పార్లమెంట్ అధ్య క్షులు గండి బాబ్జి అన్నారు. బుధవారం పోర్ట్ స్టేడియంలో డాన్ ప్రసాద్ కుటుంబ సభ్యులు నిర్వహించిన బోరా వెంకట ప్రసాద్ యాదవ్ డాన్ ప్రసాద్ ప్రీమియం లీగ్(డిపిపిఎల్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జితోపాటు 54వ వార్డు అధ్యక్షులు కార్తీక్ కుట్ట పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు. నేటి తరంలో యువత క్రీడలపై దృష్టి సాధించాలని తెలుగువారి కీర్తి దేశంతో పాటు ప్రపంచమంతా చాటి చెప్పే విధంగా తయారు కావాలని వారు ఆకాంక్షించారు. జీవీఎంసీ 48వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పారావు 49వ వార్డు అధ్యక్షులు సంగు వాసు కోన శ్రీను, డాన్ మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు, గండి బాబ్జి చేతుల మీదుగా విజేతలు మహేష్ లక్ష రూపాయలు అందుకున్నారు. కెవిఆర్ టైటాన్స్ 60 వేలు, ట్రోఫీలు నగదు బహుమతి అందజేశారు.

### విశాఖ వేదికగా...

## 7 నుండి 10వ తేదీ వరకు అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు

### విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి

ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 11వ ఆంధ్రప్రదేశ్ పురుషులు,మహిళల అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు విశాలాక్షినగర్‌లోని బి.వి.కె. హైస్కూల్ వేదికగా నవంబర్ 7వ తేదీ శుక్రవారం నుంచి 10వ తేదీ సోమవారం వరకు నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయని, ఉమ్మడి 13 జిల్లాల నుండి 350మంది క్రీడాకారులు, 30 మంది రెఫరీలు, మేనేజర్లతో పాటు కోచ్‌లు పాల్గొనున్నట్లు విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు జి.భూషణరావు విడిబిఎ కార్యదర్శి 9966753209కి సంప్రదించాలని కోరారు.

Main tab page 5_23_Main tab page 5_23.qxd 11/5/2025 10:36 PM Page 1






## సంతలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించిన ఐటీడిఏ.పిఓ

**చింతూరు నవంబర్ 5 ప్రభాతవార్త**



చింతూరులోని వారపు సంతలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరన్ రాజ్ సందర్శించారు. ఐసిడిఎస్, జిసిసి పట్టుపురుగుల శాఖ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో పాటు ఏపీఓ రామతులసి, విసిసి మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాదిగుమ్మి..భలే అందాల రాక్షసి సుమీ....!

**- జలపాతం వద్ద పోలీసుల ముందుజాగ్రత్త హెచ్చరిక ఫ్లెక్సీలు**

**కొయ్యూరు నవంబర్5 ప్రభాతవార్త**



చూడటానికి ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా కనిపించే గాదిగుమ్మి జలపాతం, కనిపించని ఖిఅందాల రాక్షసిఖి అని, పర్యాటకులు జాగ్రత్త వహించాలని, లేదంటే ప్రాణముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కొయ్యూరు పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని గాదిగుమ్మి జలపాతం వద్ద కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిశోర్ వర్మ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు బుధవారం ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలలోఈ జలపాతం వద్దకు వచ్చిన పర్యాటకుల్లో అనేకమంది పర్యాటకులు జలపాత అందాలను వీక్షిస్తూ, ఆ తన్మయత్వంలో జలపాతంలో చిక్కుకొని సుమారు 45 మందికి పైగా మృత్యువాత పడిన నేపథ్యంలోనే, మరలా ఇటువంటి ప్రమాదం చోటు చేసుకోకూడదన్న ముందు జాగ్రత్తతో పోలీసులు ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసారు.

## తొమ్మిదిమంది పేకాటరాయుళ్ల అరెస్ట్..!

**కొయ్యూరు నవంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని మర్రివాడ పంచాయతీ, దొడ్డవరంలో మంగళవారం అర్ధరాత్రి కొయ్యూరు పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి తొమ్మిది మంది జూదరులను అరెస్టు చేశారు. ఈ విషయమై కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు సమాచారం ప్రకారం దొడ్డవరం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి, 9 మంది జూదరులను పట్టుకుని వారి వద్ద నుండి రూ. 11,300లు నగదు స్వాధీన పరుచుకొని, వారిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు.

## కళాశాల విద్యార్థినులకు కరాటే వస్త్రాల పంపిణీ

**కొయ్యూరు నవంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. కె.సుధ అలాగే అలాగే పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిట్టబ్బాయి ఆధ్వర్యంలో పీఎం ఉషా పథకంలో భాగంగా కళాశాల విద్యార్థినులకు కరాటే వస్త్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ డిఫెన్స్ కోచ్ పాండురాజు, కళాశాల విద్యార్థినులలో 50 మందికి కరాటే వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ ప్రాముఖ్యతపై వివరించారు. కరాటే సాధన ద్వారా ఆత్మవిశ్వాసం మరియు శారీరక సామర్థం పెంపొందుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. వి.కె.టి మహాలక్ష్మి, పీడీ ఎల్.రమణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అమరజీవి బత్తుల భీష్మారావుకు ఘన నివాళి

**చింతూరు నవంబర్ 5 ప్రభాతవార్త**



అమరాజీవి కామ్రేడ్ బత్తుల భీష్మారావు 40వ వర్ధంతిని పురస్కరించుకుని చింతూరులోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద ఉన్న ఆయన స్తూపం వద్ద భీష్మారావ్ భీష్మారావు చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం చింతూరు మండల కార్యదర్శి పలపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ కుటుంబ సభ్యులు బత్తుల లెనిన్ కుమార్తె సృజన అల్లుడు మహేందర్, అన్నదమ్ములు మరియు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రంగమ్మ, లక్ష్మణ్, కారం సుబ్బారావు, మడకం సిన్నయ్య మల్లం సుబ్బమ్మ, పిడగయ్య, చింతా రాంబాబు, బివి రమణ, సోడి చిన్నామి కమల, తదితరులు పాల్గొన్నారు.

## వందనం ఓమోజయాః అన్నదాన మహోత్సవం

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**



కార్తీకపౌర్ణమి సందర్భంగా ఓమోజయః ఏకోపాసన మహా ధర్మం వారి ఆధ్వర్యంలో పాడేరు శ్రీశ్రీ శ్రీ మోదకొండమ్మ ఆలయం ప్రాంగణంలో "వందనం ఓమోజయాః అన్నదాన మహోత్సవం" భక్తి శ్రద్ధలతో గురువారం నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ పరమపూజ్య మహాగురు ఆది పరబ్రహ్మ జైమహావిభోశ్రీ వారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని మహాగురువారి దివ్య ప్రసాదాన్ని స్వీకరించారనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి డి. అరుణ్ చంద్ర చేతుల మీదుగా 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం నిర్వహించడానికి, సహాయ సహకారాలు అందించిన ఆలయ కమిటీ సభ్యులకు, సేవకులకు సంస్థ నిర్వాహకులు, సత్యోమోజయులు ధన్యవాదాలు తెలిపారు.

# హోం టూరిజం విజయవంతం చేయాలి

**- 35 రాయితీతో 40 వేల హోం స్టేల ఏర్పాటుకు ప్రణాళిక**

**: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త:**





జిల్లాలో హోం పర్యాటకాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఐటీడీఏ పాడేరు సమావేశ మందిరంలో హోం స్టే నిర్వాహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ మరియు పీఎం జుగా పథకం కింద జిల్లాలో ఇప్పటికే 150 గృహాలకు హోంస్టే ఏర్పాటుకు అనుమతులు లభించాయని కలెక్టర్ తెలిపారు. నలభై లక్షల గడప ఉన్న జిల్లాలో 40వేల హోంస్టేలు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు. అరకు రీజియన్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి ఒక పాలసీ రూపంలో తీసుకురావడం గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హోం స్టేల ఏర్పాటులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాయితీతో కూడిన రుణాలు ఇప్పించడం జరుగుతుంది. హోం స్టేను ఎంఎస్ఎంఈ పరిశ్రమగా పరిగణించి, ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ కింద పరిశ్రమల శాఖ ద్వారా 35 శాతం రాయితీ లభిస్తుంది. ప్రభుత్వ అనుమతి ఉన్న హోం స్టేలకు పెట్టుబడిలో 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. హోం స్టేలపై పెట్టిన పెట్టుబడి రెండు సీజన్లలోనే తిరిగి వస్తుందని, నిర్వాహకులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. నిర్వాహకులలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడానికి ఒక నైపుణ్యం గల బృందం ద్వారా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా సౌకర్యాలను బట్టి హోం స్టేలను సిల్వర్ మరియు గోల్డ్ కేటగిరీలుగా విభజించారు. పర్యాటకుల భద్రత విషయంలో నిర్వాహకులు రాజీ పడాల్సిన అవసరం లేదని, ప్రతి గ్రామ, మండల, జిల్లా పరిధిలో భద్రతా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పది, పదిహేను హోం స్టేలు ఒక దగ్గర ఉంటే డీఆర్‌డీఏల ద్వారా హోం స్టే సంఘాలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామన్నారు. ఇన్‌చార్జ్ జేసి, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, హోం స్టేల ద్వారా ఈ ప్రాంత గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలుస్తాయని, తద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన ఆర్థిక పరిస్థితులు లభిస్తాయని చెప్పారు. హోం స్టే స్టేట్ నోడల్ ఆఫీసర్ వై. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ, హోం స్టే మంజూరు కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సాంకేతిక సమస్యల పరిష్కారానికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, డీఆర్‌డీఏ పీడీ మురళి పాల్గొన్నారు.

## మద్యం దుకాణం నిర్వహణకు రీనోటిఫికేషన్

**- నవంబర్ 10 వరకు దరఖాస్తుకు గడువు**

**- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్ గౌరిశ్వరరావు**

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**



రాష్ట్ర కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న జి. మాడుగుల మండలంలో మద్యం దుకాణం నిర్వహణకు గాను అధికారులు రీనోటిఫికేషన్ జారీ చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ దుకాణం నిర్వహణ కోసం జరుగు ఆక్షన్‌లో (వేలం) పాల్గొనాలని ఆయన కోరారు. ఇందుకోసం, వేలంలో పాల్గొనేవారు తిరిగి చెల్లించబడని రూ /2 లక్షలు (రెండు లక్షల రూపాయలు) చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ నవంబర్ 10, 2025 సాయంత్రం 05:00 గంటల వరకు అని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. గౌరీశ్వరరావు గురువారం ఒక పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని, ఆక్షన్‌కు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం పాడేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## గిరికైలాస క్షేత్రం దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**





పవిత్ర కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించు కోవడానికి బుదవారం తెల్లవారు జామునే భక్తులు బారులు తీరారు. శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి అభిషేక సేవలో ఆలయ గౌరవ చైర్మన్ డా.తమర్బ నర్సింగరావు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అలాగే దర్శనం అనంతరం భక్తులకు అలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో ధర్మకర్త మండలి సభ్యులు సి హెచ్ రమాదేవి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ఆధ్యాత్మిక బృంద సభ్యులు శివరాత్రి శ్రీనివాస్ కుమార్,రాజబాబు,పోతురాజు తదితరులు ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఏతె ల్టిక్స్‌లో ఎంపికైన పెదబయలు గురుకులం విద్యార్థి

**పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి ఏతె ల్టిక్స్‌లో ఎంపికైన పెదబయలు గురుకులం విద్యార్థి పాతుని చంటిబాబు స్థానిక బాలురా రెసిడెన్సియల్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పాతుని చంటి బాబు స్పోర్ట్స్ మరియు ఏతేల్ టిక్స్ లో 800 మీటర్ల పరుగుల పందెంలో ద్వితీయ స్థానం పొందటం తో సంబంధిత స్పోర్ట్స్ అధికారులు రాష్ట్ర స్థాయిలో ఎంపికకా బడ్డారని, ప్రిన్సిపాల్ డి. ఎస్ సూర్య శంకరావు బుధవారం విలేకరులకు తెలిపారు 2025నవంబర్ 4 కైలాస గిరి లో జిల్లా స్థాయిలో నిర్వహించిన 69 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మీట్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరచి పాతూని చంటి బాబు ద్వితీయ స్థానం సాధించినందుకు గా ను రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డి ఎస్ శంకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో రానించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి గిరి వరప్రసాద్ పి, ఈ,టి, డి రాం బాబులు ఉపాధ్యాయులు విద్యార్థులు చంటి బాబును అభినందించారు

## మాతా శిశు మరణాలు తగ్గించాలి

**- ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ**

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**



పాడేరు ఐటీడీఏ పరిధిలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. సికిల్సిలేమియా స్క్రీనింగ్ టెస్ట్‌ల సంఖ్యను పెంచి, వాటి ద్వారా సంభవించే మరణాలను తగ్గించడంపై దృష్టి సారించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అన్నారు. పిహెచ్సి పోర్టల్ నందు గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, ప్రభుత్వం కల్పించిన వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందించాలని, యాంటెనాటల్ కేర్ పరీక్షలను నిర్వహించి, అనారోగ్య సమస్యలను గర్భధారణ ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. పిల్లలలో సంక్రమించే మీజిల్స్, గవదబిల్లలు మరియు రుబెల్లాను గుర్తించి, లీలీళి టీకా ఇప్పించి ప్రాణాపాయం నుంచి కాపాడాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. అంతేకాకుండా, ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ పాఠశాలల్లోని కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయాలని ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. సీడీపీవోలందరూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి అంగన్‌వాడీలలో టీకాలు సక్రమంగా వేసే విధానం, సంపూర్ణ పోషణ మెనూ అమలు, స్టాక్, రికార్డులను పరిశీలించాలని ఆదేశించారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో ప్రజలను తరలించడానికి ఫీడర్, 108, 104 అంబులెన్స్‌లను 24 గంటలూ సిద్ధంగా ఉంచాలని, ఆరోగ్య కేంద్రాలలో అవసరమయ్యే మందులు, టెస్టింగ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చడానికి గ్రామాలలో పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్, స్ప్రేయింగ్ నిరంతరం చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు సకాలంలో మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీ రామ్‌పడాల్, జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగి ఆలయంలో భవానీదీక్షలు కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



కార్తీకపౌర్ణమి సందర్భంగా జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో బుధవారం గురుభవానీలు తోట సూరిబాబు, మాడెం కళ్యాణం 60 మందికి భక్తులకు భవానీ మాలదారణ చేయడం జరిగింది. ఈసందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ మానవుడు సత్ప్రవర్తన కు దీక్షలు దోహదపడుతాయని గురుభవాని తోట సూరిబాబు అన్నారు. జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో 100 మంది భక్తులు భవానీ మండల దీక్షలను చేపట్టారు. 41 రోజులు పాటు దీక్ష నియమాలను సూరిబాబు వివరించారు. దీక్షలో పూర్తిగా బ్రహ్మచర్యం పాటించాలన్నారు. డిసెంబరు 15 న దీక్ష విరమణ జరుగుతుందన్నారు. చికిలింత, కరుదేవపాలెం, వాతంగి, ఒకుర్తి, బడదనాంపల్లి, గొబ్బిలమడుగు, కొట్టంపాలెం, వీరభద్రపురం, కోనలోవ, వట్టిగడ్డ గ్రామాల నుండి బారీగా భక్తులు తరలివచ్చారు. కింద్ర లో కూడా గురుభవాని రాజు భవానీ భక్తులకు మాలధారణ చేశారు.

## భారత్ ఆదివాసీ పార్టీ మండల యువజన అధ్యక్షులు లోవప్రసాద్

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



భారత ఆదివాసీ పార్టీ మండల యువజన అధ్యక్షులుగా గుమ్మడి లోవప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఆదివాసీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మద్దేటి. అంజిరెడ్డి సమక్షంలో బుధవారం లాగరాయి గ్రామంలో సమావేశం జరిగింది. ఈ పార్టీ ఆదివాసీ ప్రజలకు ఆదివాసీ యువకులు కు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించుట, అధికార పార్టీకి అగ్రవర్ణాల పార్టీలను ప్రశ్నిస్తామని లోవప్రసాద్ అన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యాదల నాగరాజు, గుమ్మడి సత్యనారాయణ, వంతు. నచ్చికేతా, పోతుబంది. వెంకటేష్, గుమ్మడి. బాపన్నదొర, దట్టెం. శ్రీను, తీగల. వరప్రసాద్, పామి. అప్పనబాబు పాల్గొన్నారు

## షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలి

**- ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**

**- 9వ తేదీ నుండి చట్టం కొరకు యాత్ర**

**పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివాసులకు ఇచ్చిన హామీ ప్రకారం "షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం" వెంటనే చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ లు మొట్టడం రాజబాబు, మొడియం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఎఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర కోరారు.ఈ నెల 9 వ తేదీ నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు నుండి షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం కొరకు యాత్ర" ప్రారంభించ నున్నామని జే ఏ సి ప్రకటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట అమలు కోసం ఈ నెల 9వ తారీఖున చింతూరు నుండి ప్రారంభం కానున్న షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం కొరకు యాత్ర" ను విజయవంతం చేయడానికి అన్ని జిల్లా కమిటీలు సమన్వయంతో పని చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ లు మొట్టడం రాజబాబు, మొడియం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఎఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జే ఏ సి హెచ్చరించింది. అలాగే నిరవధిక ఏజెన్సీ ప్రాంత బంద్ , విద్యాసంస్థల బంద్, చలో అమరావతి వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్చరించారు.

## పారిశుధ్య మెరుగుదలలో ఆదర్శ పంచాయితీగా కొండపల్లి

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం కొండపల్లి పంచాయితీ పారిశుధ్య మెరుగుదలలో ఆదర్శ పంచాయితీగా ఎంపిక అయినట్లు జిల్లా పంచాయితీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పంచాయితీని సందర్శించారు. చెత్త సంపద కేంద్రం వద్ద ఓ కుటుంబానికి జీవనోపాధి కల్పిస్తే మరింత ప్రగతి చెందుతుందన్నారు. అల్లూరి విగ్రహ ప్రాంతాన్ని చూసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాధస్వామి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, మనోహర్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తాళ్ళపాలెంలో జాతీయ గౌరవ దినోత్సవ గ్రామసభ

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



కిర్రాబు పంచాయితీ తాళ్ళపాలెం గ్రామంలో బుధవారం జన జాతీయ గౌరవ దినోత్సవ గ్రామసభ సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అధ్యక్షతన జరిగింది. అన్ని గిరిజన తెగలకు పి.యం. జన్ మన్ పథకంలో ఇళ్ల సౌకర్యం కల్పించాలని పలువురు ఎంపిడిఓను కోరారు. కిర్రాబులో అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ చూసారు. బాత్ రూమ్ పైకప్పు వేయించాలని ఎంపిడిఓ సర్పంచ్ కు తెలిపారు. కిర్రాబు పంచాయితీ భవన పనుల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చినట్లు ఎంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, హెచ్. యం. చేపా పూర్ణిమ, పంచాయితీ కార్యదర్శి మురళీ, విఓ లీడరు గంగాభవాని, బొర్రా నరేంద్ర, అంగన్వాడీ వర్కర్స్ పూర్ణిమ, వరలక్ష్మీ, బొడారపు అనందరావు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ పొత్తూరి రామలక్ష్మీ, ఏ. ఎన్. యం నూకాలమ్మ, ఆశవర్కర్స్, స్థానికులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/5/2025 10:35 PM Page 1






# ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఫణిగిరి ప్రదక్షిణ





**ఎలమంచిలి, నవంబర్ 5, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం పంచదార్ల లో వెలసిన ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఫణిగిరి ప్రదక్షణ బుధవారం నాడు కార్తీక పౌర్ణమి శుభ సందర్భంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రోడ్ల భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ధర్మ లింగేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. ఉమా ధర్మ లింగేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా కొండపై నుంచి కిందకి తీసుకురావడంలో స్వయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పల్లకి మోశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిని ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తో పాటు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అఖండ జ్యోతిని వెలిగించారు. అనంతరం ఉత్సవ

**- పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్**
**- రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**
**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు...**

రథానికి కొబ్బరికాయలు కొట్టి, గిరి ప్రదర్శన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పంచదారల కొండ చుట్టూ వివిధ గ్రామాల మీదుగా 27 కిలోమీటర్ల దూరం కొనసాగుతున్న గిరిప్రదక్షిణ అతి పురాతనమైన శివ క్షేత్రంగా పేరుగాంచిన పంచదార ఆలయమని 100 ఏళ్లుగా నేటికీ నిరంతరం జాలువారే ఐదు మంచినీటి దారులు ఈ ఆలయ విశిష్టతని అన్నారు. ఈ ఐదు మంచినీటి దారాల వలన ఈ ఆలయానికి పంచదారల ఆలయం అని పేరు వచ్చిందన్నారు. గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ 27 కిలోమీటర్లు సాగే ఈ ఫణిగిరి ప్రదక్షణ జరిగే మార్గంలో గల గ్రామాల ప్రజలు అడుగడుగునా శీతల పానీయాలు, అల్పాహారాలు, త్రాగునీరు, మెడికల్ సేవలు గిరి ప్రదక్షణ చేసే భక్తులకు అందించి వారి భక్తిని సేవను చాటుకున్నారు. గిరి ప్రదక్షణ కారణంగా ట్రాఫిక్ నియంతనంతో పాటు ప్రమాదాలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దారి పొడుగునా భక్తులు శివన్నామస్మరణంతో మారుమోగిన గిరి ప్రదక్షిణ మార్గం.9ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రీరామదాసు శ్రీనివాసరావు, నూకన్న దొర, వీర మహిళ శ్రీవాణి, ఎలమంచిలి లక్ష్మీ దంపతులు, గిరి రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, దాతలు, గిరి ప్రదర్శన ఉత్సవ కమిటీ వారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉమా ధర్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న పప్పల చలపతిరావు, ధూళి రంగనాయకులు..

**ఎలమంచిలి నవంబర్ 5, ప్రభాతవార్త**




రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో అతి పురాతనమైన ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఫనిగిరి ప్రదక్షణ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు.

## పేకాట శిబిరంపై దాడి..

**- ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు**

**ఎలమంచిలి నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని పులపర్తి సమీపంలో పేకాట ఆడుతున్న 8 మందిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పులపర్తి సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో, సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించి ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 5380 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎం ఉపేంద్ర హెచ్చరించారు.

## నైపుణ్య శిక్షణలో రాణిస్తున్న వేంపాడు హైస్కూల్ విద్యార్థులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో వేంపాడు జిల్లాపరిషత్ హైస్కూల్ లో సమగ్రశిక్షా,విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా వృత్తి విద్యా ఉపాధ్యాయులచే అందిస్తున్న శిక్షణాతరగతులు విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నాయి. ఈ శిక్షణాతరగతులలో భాగంగా బుధవారం వేంపాడు ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యు.వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య పోటీలు(స్కిల్ కాంపిటీషన్స్) నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు 9, 10 వ తరగతి విద్యార్థులు పాల్గొని చూపిన ప్రదర్శనలు పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి. వీటితో పాటు ఎలక్ట్రికల్, పెయింటింగ్ వంటి వివిధ అంశాలపై వృత్తి విద్యా ఉపాధ్యాయులచే విద్యార్థు ల ఆసక్తి ని అనుసరించి ఈ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలలో ఉత్తమంగా ఎంపికైన వారు ఈనెల 7వ తేదీన జిల్లా స్థాయిలో పాల్గొంటారని హెచ్.ఎమ్. యూ.వరలక్ష్మీ తెలిపారు. అనంతరం పాఠశాలలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. దర్శనాల కోసం వచ్చిన భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. మండలంలోని ఉపమాక, గొడిచర్ల గ్రామాల్లో ఉన్న శివాలయాలను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## విద్యార్థికి అభినందనలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీలో నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి. జ్యోతి ప్రకాష్ విజేతగా నిలవడంతో అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మద్దిలి వినోద్ బాబు ఆ విద్యార్థిని అభినందించారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నసామారాధ

**చోడవరం, నవంబరు 5, ప్రభాతవార్త**




చోడవరం కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా దాతలు రిటైర్డ్ ఎమ్మార్వో ఈమని నరసింహా మూర్తి సహాయ సహకారాలతో చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు కే ఎస్ ఎన్ ఎస్ రాజు హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు ఈ కార్యక్రమంలో గునూరు మల్లు నాయుడు , గునూరు పెదబాబు, జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్, శివాలయం చైర్మన్ గునూరు సురేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, టిడిపి యువ నాయకులు సకురు కోటేశ్వరరావు, గూనూరు కనకమహాలక్ష్మీ ( బుజ్జి), తెలుగుదేశం టౌన్ పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్డీవో వివి రమణను అభినందించిన జిల్లా కలెక్టర్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తుఫాన్ సమయంలో జిల్లాలో చేపట్టిన రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రశంసించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణతో పాటు నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, పాయకరావుపేట తాసిల్దారులతోపాటు రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. వీరితోపాటు తుఫాను ముందు అనంతర పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు అత్యంత కృషి చేశారని అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తుఫాన్ రక్షణ చర్యల్లో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను కలెక్టర్ సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవిలను సత్కరించారు. రక్షణ చర్యల్లో కలెక్టర్ స్వయంగా ముందుండి మార్గనిర్దేశం చేయడం వల్లే సమర్థవంతమైన సమన్వయం సాధ్యమైందని రెవెన్యూ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మీ తాసిల్దారులు ఆర్. నరసింహమూర్తి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళను సద్వినియోగపరచుకోండి

**చోడవరం, నవంబర్ 5, ప్రభాతవార్త**




నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాలను నిరుద్యోగ యువత అంతా సద్వినియోగపరుచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానికప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించుట కొరకు ప్రతి నెల జాబ్ మేళా నిర్వహించి, అవసరమైన మేరకు యువతకు జాబ్స్ కల్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో పొందాలని, విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రతినెలా జాబ్ మేళా నిర్వహించబడుతుందని స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమానికి 18 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుగా 535 మంది విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. 252 మంది విద్యార్థులు వివిధ




కంపెనీలకు ఎంపిక అయ్యారు. వారికి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తి నైపుణ్యాధికారి కే గోవిందరావు,డబ్ల్యూ ఈ సి సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి, బిచ్చమ్మ, డి మాల్యాద్రి సీనియర్ ఆధ్యాపకులు అప్పలనాయుడు, డాక్టర్ మళ్ళీ బాబు డాక్టర్ సంధ్య శ్రీ ,డాక్టర్ సూర్యవతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కృష్ణారావు వెంకటేష్ డాక్టర్ వాసురాజు, రామలక్ష్మి ,సరస్వతి ,కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్, కోమల, హేమ గణేష్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పైనాపిల్ కాలనీలో రోడ్డు ప్రమాదం..వృద్ధుడు మృతి

**ఆరిలోవ, నవంబర్ 5, ప్రభాతవార్త**



ఆరిలోవ స్టేషన్ పరిధి పైనాపిల్ కాలనీలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యనారాయణ (65) అనే వ్యక్తి మృత్యువాత పడినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. నగరంలోని గురుద్వారాకు చెందిన సూర్య నారాయణ పైనాపిల్ కాలనీలోని బంధువుల ఇంటికి వచ్చి బుధవారం సాయంత్రం సుమారు గం. 6.30 లకు పైనాపిల్ కాలనీ ఎదురుగా బి ఆర్ టి ఎస్ రోడ్డు దాటుతుండగా సింహాచలం నుండి హనుమంతవాక వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో సూర్యనారాయణ తలకు బలమైన గాయమైందన్నారు. ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరికి కూడా గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.ఆరిలోవ సిఐ హెచ్.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## డ్రైనేజీ లేక వీధుల్లో ఇబ్బందులకు గురవుతున్న పట్టణ ప్రజలు..

**- వార్డుల్లో కనీస సౌకర్యాలు కల్పనలో కూడా అధికారులు విఫలం...**

**- ఇంటి పన్నులు పెంచడంలో ఉన్న దృష్టి సౌకర్యాలు కల్పనలో లేదు...**

**ఎలమంచిలి, నవంబర్ 5, ప్రభాతవార్త**



మున్సిపాలిటీగా ఏర్పడితే ఎలమంచిలి ఎంతో అభివృద్ధి చెందుతుందని గతంలో పాలకులు అధికారులు ఎలమంచిలిని మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు ఎలమంచిలిలో విలీన గ్రామాల పరిస్థితి ఎలా ఉన్నా పట్టణంలో కనీసం డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం అభివృద్ధి అంటే ఇదేనా అంటూ పట్టణ ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే చాలు వీధులన్నీ కాలవ నీతితో జలమవుతున్నాయి. వీధుల్లోని డ్రైనేజీ పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ కాలవలోని నీరు పేరుకుపోయి రోడ్డుమీద వస్తున్నాయి. అధికారులకు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. నాయకులకు పరిస్థితి మరి దారుణంగా ఉంది గతంలో వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ ఎలక్షన్ లో 25 మున్సిపాలిటీ వార్డులకు గాను 23 వార్డులు వైసిపి చెందిన వారు గెలుపొంది కౌన్సిలర్లుగా గెలుపొందారు. ఆ తర్వాత పదవిలో ఉండగా తమ బాధ్యతగా వార్డుల్లోని సౌకర్యాలు కల్పనలో కూడా వీరు ఎటువంటి చర్యలకు పాల్పడలేదు. వార్డుల్లోని కనీసం డ్రైనేజీ వ్యవస్థని అభివృద్ధి చేద్దామన్న ఆకాంక్ష కూడా కౌన్సిలర్లకు లేకపోవడం విశేషం. ప్రస్తుతం అధికారం మాది కాదు ప్రభుత్వం మారిపోయింది మేమేం చేయలేమంటూ సమాధానం చెబుతున్నారు. మరి ఎలమంచిలిలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలంటే ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## రాజా చింతలపాటి రామకృష్ణ రాజు బహుదూర్ విగ్రహ ఆవిష్కరణ

**చోడవరం, నవంబర్ 5, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్కవరం గ్రామానికి సేవలతో, దాతృత్వంతో, స్ఫూర్తితో చిరస్మరణీయుడైన శ్రీ చింతలపాటి రామకృష్ణ రాజు బహుదూర్ విగ్రహాన్ని బుధవారం లక్కవరం కోఆపరేటివ్ సొసైటీ ఆవరణలో ఆయన సోదరుడు రాజా చింతలపాటి సత్య అప్పల వెంకటపతిరాజు(చిరంజీవి బాబు) ఆవిష్కరించడం జరిగింది. రాజా చింతలపాటి రామకృష్ణ రాజు బహుదూర్ లక్కవరం, చౌడువాడ, కోటఉరట్ల, ఎస్టేట్ ప్రాంతాల్లో పెద్ద భూస్వామిగా, జమీందారుగా ప్రసిద్ధి చెందినవారు. కానీ ఆయనకు జమీందారు అనే బిరుదు భూముల వల్ల కాకుండా, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు వల్ల వచ్చింది. లక్కవరం గ్రామానికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి. మొదట కాలంలో లక్కవరం గ్రామంలో ఉన్న కోఆపరేటివ్ వ్యవస్థ రద్దయిన తరువాత, 1985-86లో తిరిగి అదే వ్యవస్థను పునరుద్ధరించి, ఆయన స్వయంగా కోఆపరేటివ్ సొసైటీని స్థాపించారు.ఆ సందర్భంలో ఆనంద్ గజపతిరాజుని గ్రామానికి తీసుకువచ్చి శంకుస్థాపన చేయించి కోఆపరేటివ్ సొసైటీ భవనాన్ని నిర్మించారు. లక్కవరం మాత్రమే కాకుండా చుక్కపల్లి, చెట్టుపల్లి, అర్జునగిరి వంటి పక్క గ్రామాలు కూడా ఈ సొసైటీ ద్వారా సేవలు పొందాయి.15 సంవత్సరాలు అధ్యక్షులుగా పనిచేసి బ్యాంకును కోట్ల టర్నోవర్ దాకా అభివృద్ధి చేశారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయన దృష్టి అచంచలమైనది.పాఠశాలల నిర్మాణం కోసం స్థలాలు ఇచ్చి, టెన్త్ క్లాస్ వరకు హై స్కూల్ తెప్పించారు.ఎలిమెంటరీ స్కూలు,దిగువ వీధి స్కూల్ స్థలాలు కొనిపెట్టారు.పంచాయతీ బిల్డింగ్ కట్టించి గ్రామానికి ఓ కేంద్ర స్థానం కల్పించారు. నీటి కొరతను తీర్చడానికి వాటర్ ట్యాంకులు నిర్మించారు. హరిజన కాలనీ ఏర్పాటుకు ఏడు ఎకరాల భూమిలో ఒక్కొక్కరికి ఐదు సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చి ఇళ్ళ నిర్మాణం జరిగేలా చేశారు. కోఆపరేటివ్ ఆఫీస్‌లో నలుగురికి షుగర్ ఫ్యాక్టరీలో 8 మందికి ఉద్యోగాలు కల్పించారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా పార్టీలకు అతీతంగా గ్రామంలో పెద్దలు యువకులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దామోదర మాసోత్సవం

**ఆనందపురం, నవంబర్ 5, ప్రభాతవార్త**



హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దామోదరా మాసోత్సవం బుధవారంతో ఘనంగా ముగిసింది. బుధవారం కార్తీక పూర్ణమితో పాటు దామోదర మాసం చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ రాధా మధన మోహన విగ్రహాలను నూతన వస్త్రాలు, వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్త దాస శ్రీ రాధా మాధానమోహన్ విగ్రహాలకు హారతినిచ్చి, సంకీర్తనలు ఆలపించి, దామోదర మాసం, కార్తీక పౌర్ణమి ప్రాముఖ్యతను గురించి ప్రవచించారు. సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకం, భజన కార్యక్రమం నిర్వహించి దామోదర్ కు హారతినిచ్చారు. తెలుగు సంప్రదాయం ప్రకారము ఇంకా 15 రోజుల వరకూ కార్తీకమాసం కొనసాగుతుందని ప్రతిరోజు దీపారాధన, సంకీర్తన, ఆరతి సాయంత్రం7 గంటలనుంచి కొనసాగించబడుతుందని చెప్పారు. ఈ నెల 15 ఏకాదశి నుంచి 20 వరకూ వరకు సాయంత్ర 6 గంటల నుంచి లక్ష దీపోత్సవం కార్యక్రమము హరే కృష్ణ వైకుంఠం ప్రాంగణం లో నిర్వహిండం జరుగుతుందని అంబరీష దాస వెల్లడించారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/5/2025 10:36 PM Page 1



## రాజవొమ్మంగిలో గిరిప్రదక్షణ... జడ్డంగిలో జ్వాలాతోరణం

### - శివాలయాలు వద్ద భక్త జన సందోహం

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**





కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజవొమ్మంగి శ్రీశ్రీ రాజ రాజేశ్వరి సమేత రామ లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం గిరి ప్రదక్షణ కార్యక్రమం జరిగింది. పురోహితులు మిరియాల శ్రీనివాస్ ఆలయంలో పూజలను చేసి 12 సార్లు ఉత్సవ మూర్తులుతో గుడి చుట్టూ తిరిగి గిరిప్రదక్షణ చేశారు. అనంతరం జ్వాలా తోరణంలో తిరిగి ఆలయానికి చేరుకొన్నారు. ఆలయంలో రాత్రి భజనలను చేశారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, భారీగా భక్తులు పాల్గొన్నారు. జడ్డంగి శివాలయం వద్ద జ్వాలాతోరణ కార్యక్రమం జరిగింది. ఆలయంలో పురోహితులు జలసూత్రం సాంబశివరావు పూజలను చేశారు. జ్వాలా తోరణం వెలిగించిన తరువాత ఆతోరణ మంట మధ్య ఉత్సవమూర్తులతో భక్తులు, స్వాములు తిరగడం జరిగింది. గ్రామంలో అందరూ ఏ విధమైన పీడలు లేకుండా చూడటానికి జ్వాలాతోరణం శుభకరమని సాంబశివరావు అన్నారు. అడ్డతీగల ఎస్.ఐ వినోద్ దంపతులు, జడ్డంగి ఎస్. ఐ చినబాబు దంపతులు జ్వాలా తోరణ పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి రామకృష్ణ, అడపా కామేశ్వరరావు, కాళ్లకూరి రాంబాబు కొప్పిశెట్టి దుర్గబాబు, ఆధ్య రమేష్, పోకల మల్లికాసులు, గుడివాడ రాజేష్, స్వాములు, పోలీసులు సుబ్బారావు, రాంబాబు, భాస్కరరావు పాల్గొన్నారు.

## పాడేరు గిరీ కైలాస క్షేత్రంలో ఘనంగా కార్తీక పౌర్ణమి

### - అంగరంగ వైభవంగా జ్వాలా తోరణం

### - వందలాదిగా భక్తులు హాజరు..కిక్కిరిసిన ఆలయం

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**



పాడేరు గిరీ కైలాస క్షేత్రంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీక పౌర్ణమి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గురికైలాస క్షేత్రంలో జ్యోతులు వెలిగించడానికి వందలాదిగా మహిళలు తరలి రావడంతో ఆలయం ప్రాంగణం మహిళలతో కిక్కిరిసి పోయింది.మహిళలు అంతా జ్యోతులు వెలిగించడంతో ఆలయం అంతా కళకళలాడింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే జ్వాలాతోరణం కార్యక్రమం వందలాదిమంది భక్తులు తరలి రాగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా పరమేశ్వరుని ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త సింహాచలం నాయుడు,ధర్మకర్త సభ్యులు రమాదేవి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం,ఉపాధ్యక్షులు రామారావు,రాజబాబు,శ్రీనివాస్ కుమార్,కొమ్మోజి, ఆధ్యాత్మిక బృంద సభ్యులు సిద్దినస్తి కొండలరావు,ధర్మారావు,సాధనాల ఈశ్వరమ్మ







పొంగి పాండురంగ స్వామి, గౌరీ శంకర్రావు,అప్పలనాయుడు, తదితరులు పల్లకీ ఊరేగింపు నిర్వహి చగా పల్లకీ పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామం,శ్రీ మొద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ పల్లకీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జ్వాలా తోరణం విగించి ప్రారంభించారు. జ్వాలా తోరణం ఉగుతుండగా భక్తులు తోరణం కిందనుంచి మూడు సార్లు శంభో శంకర హర హర మహాదేవ అంటూ స్మరించుకుంటూ ప్రదర్శనలు చేసారు.జ్వాలాతోరణం తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.జ్వాలా తోరణం కార్యక్రమం,కార్తీక పౌర్ణమి దీపారాధన తో ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. భక్తులకు ప్రసాదం బూరెలు,పాలు,ప్రసాదాన్ని భక్తులను పంపిణీ చేశారు.

## అలెన్ కెరీర్ విద్యార్థులకు పోటీ పరీక్షలపై శిక్షణ

**విశాఖపట్నం, నవంబర్ 5 ప్రభాతవార్త**



నేటితరం విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం అలెన్ కెరీర్ శిక్షణ ఇస్తున్నామని, భారతదేశంలోని ఇంజనీరింగ్, వైద్య విద్య కోర్సుల ప్రవేశ పరీక్ష తయారీకి శిక్షణ అలెన్ కెరీర్ సంస్థ సిబ్బంది తెలిపారు. బుధవారం హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబరు 22న అలెన్ షార్ప్ పరీక్ష 90 శాతం వరకు నగదు బహుమతులు, స్కాలర్‌షిప్‌లను గెలుచుకునేందుకు పేర్లు నమోదు చేస్తున్నామని తెలిపారు. జోనల్ హెడ్ మహేష్ యాదవ్ అలెన్ ఆంధ్రతెలంగాణ కోఆర్డినేటర్ సీతారాం నందూరి, తమిళనాడు హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ హాజరయ్యారు. అతిథులు సంయుక్తంగా అలెన్ వైజాగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఉపాధ్యక్షుడు జోనల్ హెడ్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ,"ఏ కారణం చేతైనా, అలెన్ తరగతి గది కేంద్రాలను చేరుకోలేని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ తన శాఖలను నిరంతరం విస్తరిస్తూ వెళుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా అత్యంత ముఖ్యమైన, విద్యపై శ్రద్ధ చూపిస్తున్న నగరాల్లో విశాఖ ఒకటి. విజయవంతమైన కెరీర్‌లను నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్న అటువంటి కుటుంబాలకు, విద్యార్థులకు అలెన్ విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడమే తమ లక్ష్యమని వివరించారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 50 మంది క్రీడాకారులు ఎంపిక

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**



25వ జాతీయ గౌరవ దివాస్, భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భం రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాడేరు ఐటిడిఎ తరుపున పాల్గొనే జట్టును ఎంపిక చేయడంలో భాగంగా పాడేరు తలారుసింగి మైదానంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు బుదవారం నిర్వహించారు. వాలీబాల్, కబడీ జాబిలిన్ క్రీడల్లో ఎంపిక నిర్వహించారు. 160 మంది ఈ ఎంపికల్లో పాల్గొనగా 50మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు పరిమళ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో పాడేరు సహాయక గిరిజన సంక్షేమ అధికారి అఖిల, మూడు మండలాల నుండి 30 మంది పిడీలు పాల్గొన్నారని స్పోర్ట్స్ కోడినేటర్, పీడిఎస్. సింహాచలం పేర్కొన్నారు.

## చెకుముకి సైన్స్ పోటీల్లో రాజవొమ్మంగి విద్యార్థులు ప్రతిభ

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



రంపచోడవరం డివిజన్ కేంద్రంలో 4 తేదీన జరిగిన చెకుముకి సైన్స్ పోటీలో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు, మండలంలో ద్వితీయస్థానం సాధించారు. బుధవారం రాజవొమ్మంగి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ ఆదిలక్ష్మీ, పిఎంసి ఛైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి విజేతలైన విద్యార్దులు సి హెచ్ కాంచన శిరి, ఎ. మోళి, పి తనుశ్రీ, భాను, జి శివ శంకర్ చెకుముకి మండలస్థాయి విజేతలు కె దుర్గాతేజ, కె చరణ్, ఎన్ వినయ్ ఆదిత్య, వీరికి ప్రధానోపాధ్యాయులు పి ఎం సి ఛైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సి హెచ్ శివకృష్ణ, ఎం కొండబాబు, సత్యబాబు, పాల్ బాబు,పాల్గొన్నారు.

## వన సమారాధన కార్యక్రమంలో మొక్కలు పంపిణీ..

**ఏటపాక, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండల పరిధిలోని బుట్టాయి గూడెం శివాలయం వద్ద భక్తులకు అలాగే నర్సరీ నెల్లిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వన సమారాధన కార్యక్రమం లో భాగంగా నెల్లి పాక రేంజ్ నెల్లిపాక సెక్షన్‌లో మొక్కలు పంపిణీ చేయడం జరిగిందిబందర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పీ.వి.ఎస్. యన్.మూర్తి మాట్లాడుతూ మొక్కలు విధిగా ప్రతి ఒక్కరూ నాటాలి అని అలాగే వాటిని రక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాప్ ఎస్.ఓ సతీష్, గార్డ్ జాన్సీ, యాప్. బి.ఓ లు పాఠశాల ఉపాధ్యాయులు ఫారెస్ట్ సెక్షన్ సిబ్బంది విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సాముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఛలో చింతూరు సెమినార్ విజయవంతం చేయండి..

**ఎటపాక, నవంబర్ 5, ప్రభాతవార్త**



ఎటపాక నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ దాని అనుబంధ సంఘాలు ఆధ్వర్యం లో బుధవారం ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదివాసి టాప్ టెన్ నాయకులు వెంకటేష్ మాట్లా డుతూ ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహన కోసం చింతూరులో ఈ నెల 8న నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని ఆదివాసి యువత, ఉద్యోగస్తులు, ఆదివాసి ప్రజలకు కోరారు. దేశవ్యాప్తంగా బిర్సా ముండ జయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుం దని, ఆనాటి బిర్సా ముండ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ భూభాగం ఆదివాసులు కేటాయించడం జరిగిందని తెలియజేస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అనేక ఆదివాసి హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం ఈ యొక్క సెమినార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ సెమినార్ కు ఆదివాసి యువత ఉద్యోగులు మహిళలు నిరుద్యోగులు హాజరై ఆదివాసి హక్కుల చట్టాలపై అవగాహన ఏర్పరచుకోవాలని తెలియ జేశారు. అలాగే రంపచోడవరం డివిజన్ ను ప్రత్యేక ఆదివాసి జిల్లాగా కారం తమన్న దొర పేరు మీదుగా జిల్లా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కంగాల కోటేశ్వరరావు గుండి పవన్ కొమరం ప్రసాద్, తురం అర్జున్ గుండి లక్ష్మణ్, తెల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 2027 భారతదేశ జనాభా గణనకు సిద్ధం కండి

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జన గణన డైరెక్టర్ జె. నివాస్

**విశాఖపట్నం, నవంబర్ 5 ప్రభాతవార్త**



2027 భారతదేశ జనాభా గణన లో నమోదయ్యేందుకు ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర జన గణన డైరెక్టర్ జె. నివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన భీమిలి మండలం ప్రజా పరిషత్ కార్యాలయం, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలోనూ ఇండ్ల గణనపై కార్యక్రమాన్ని రాష్ట్ర జన గణన డైరెక్టర్ అధ్యక్షతన జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆధ్వర్యంలో ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ముందుగా రాష్ట్రంలో ఉన్న 4 సెంటర్లలో ఇండ్ల గణన కార్యక్రమం జరుగుతుందని, అందులో ఒక సెంటర్ అయిన విశాఖపట్నం కాగా, భీమిలి జోన్ పరిధిలోని 2,3 వార్డులలో ప్రీ టెస్ట్ కార్యక్రమాన్ని భీమిలి జోనల్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించి నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మొదటి దశగా ఇండ్ల జాబితా ,ఇండ్ల గణనకు సంబంధించి, ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు నవంబర్ 4 నుండి 6 వరకు ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో మొదటి దశగా ఇండ్ల జాబితా తయారు చేయడం, ఆ ఇండ్లలో ఎంతమంది నివాసం ఉంటున్నారు, జన గణన ఏ విధంగా నిర్వహించాలి, పాటించవలసిన జాగ్రత్తలు , వాటి ప్రాముఖ్యత మొదలైనవి శిక్షణ కార్యక్రమం లో ఆయన విపులంగా ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు వివరించారు. నవంబర్ 1 నుండి 7 వరకు జరుగు ఇండ్ల గణనపై సెల్ఫ్ రిజిస్ట్రేషన్ (స్వయం నమోదు) ప్రక్రియలో ప్రజలు స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని, అలాగే నవంబర్ 10 నుండి 30 వరకు ఈ ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండ్ల గణన జరిగేటప్పుడు ఇంటికి వచ్చే ఎన్యూమ్ రేటర్లకు , సూపర్వైజర్లకు సహకారం అందించాలని నగర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు .అనంతరం ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆ దిశగా ఇండ్ల గణనకు శిక్షణ పొందుతున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ప్రజలకు అవగాహనను కల్పిస్తూ, ఇండ్ల గణనపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెన్సెక్స్ డిప్యూటీ డైరెక్టర్ దయాసాగర్, జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనులు నిమిత్తం కనీత రోడ్డు నిలిపివేత..

**అగనంపూడి ప్రభాతవార్త**

గాజువాక నుండి జగ్గు జంక్షన్ మీదుగా కనితిరోడ్లో స్టీల్ ప్లాంట్ కు పోయే మార్గంలో రైల్వే అండర్ ప్యాసేజ్ వద్ద మరియొక రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. దాని నిర్మాణంలో భాగంగా పెద్ద పెద్ద యంత్రాలతో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నదవి. నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో అటు రైల్వే బ్రిడ్జి పనిచేస్తున్న వారికి అలాగే దారి గుండా ప్రయాణించే ప్రయాణికులకు గత నెల రోజులుగా చాలా ఇబ్బందులు కలుగుచున్నవి. ఈ నేపథ్యంలో సదరు రైల్వే బ్రిడ్జి నిర్మాణం వేగంగా పూర్తి చేయుటకు గాను రైల్వే అధికారులు అభ్యర్థన మేరకు ఈనెల 7వ తారీకు నుంచి అనగా శుక్రవారం నుంచి జగ్గు జంక్షన్ నుంచి కనితి రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర రోడ్డును తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుంది రోడ్డు మూసివేయడం వల్ల సదరు రైల్వే బ్రిడ్జి పనులు అత్యంత వేగంగా జరిగి రైల్వే బ్రిడ్జి నిర్మాణం తక్కువ సమయంలోనే పూర్తి చేసి ప్రయాణికులకు ఎక్కువ రోజులు ఇబ్బందులు పడకుండా చేయడం జరుగుతుంది అందుకుగాను ఈనెల ఏడో తారీకు శుక్రవారం నుంచి గాజువాక నుంచి గణిత రోడ్డు మీదుగా పోయే ప్రయాణికులు స్టీల్ ప్లాంట్ కార్మికులు ఫార్మసిటీ కార్మికులు అందరూ కూడా గమనించి మీరు వేరే రూట్లో అనగా కూర్మన్నపాలెం మీదుగా అలాగే శ్రీనగర్, వడ్లపూడి రైల్వే క్వార్టర్స్ మీదుగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరుకుంటారని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ పోలీస్ సి ఐ వెంకట్రావు తెలిపారు.

## ఉపాధ్యాయుని ప్రాణాలు కాపాడిన సిబ్బందికి ఘన సత్కారం

**గూడెం కొత్తవీధి, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలో కె.వెదురుపల్లి గ్రామం ఎం.పీ.పీ పాఠశాల నందు గుండెపోటుతో కుప్పకూలిన ఉపాధ్యాయుడిని సి.పి.ఆర్ చేసి ప్రాణాలను నిలబెట్టిన అగ్రికల్చర్ అసిస్టెంట్ కృష్ణ ను సత్కరించిన మండల వ్యవసాయ శాఖ. ఒక నిండు ప్రాణాన్ని కాపాడినందుకు ప్రశంసల వెల్లువ తో అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ మధుసూదన్ మండల వ్యవసాయ అధికారి గిరిబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరులో వాలంటీర్ల "జయభేరి" కార్యక్రమం విజయవంతం చేద్దాం

**గూడెం కొత్తవీధి నవంబర్ 5, ప్రభాతవార్త**




గూడెం కొత్తవీధి మండలంలోని వైసీపీ ప్రభుత్వంలో సచివాలయంలో వాలంటీర్లుగా పని చేసి, వాలంటీర్లు విధులు నిర్వహించిన గ్రామ వార్డు వాలంటీర్లు పాడేరులో వాలంటీర్ల "రణభేరి" కార్యక్రమానికి పాల్గొవాలని కోరడమైనది. ఈ నెల 7వ తారకు శుక్రవారం పాడేరులో వాలంటీర్ల జయభేరి కార్యక్రమానికి మండలంలోని వాలంటీర్లు అందరూ తరలిరావాలని గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామ వార్డ్ వాలంటీర్ల అధ్యక్షుడు మరియు పీసా ఉపాధ్యక్షులు గెమ్మెలి కోటి బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి వాలంటీర్ల జీవనోపాధిపై ప్రభుత్వానికి నిలదీయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు వాలంటీర్ల కార్యదర్శి దేసగిరి మురళీమోహన్,వానింటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుల బాటలో నడుద్దాం...!

### - ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు

**కూనవరం, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని శ్రీ మార్త శ్రీరాంమూర్తి భవన్ లో బత్తుల భీస్మారావు 40 వర్ధంతి, ఆవుల నాగమయ్య 24 వ వర్ధంతిని నిర్వహించారు. ఆవుల నాగమయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. బత్తుల భీస్మారావు చిత్ర పటానికి సీనియర్ నాయకులు తలగాని నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. నాగమయ్య 4 సార్లు సొసైటీ ప్రెసిడెంట్ గా చేసారని, తొలిసారి వైస్ ఎంపీపీగా పని చేసారని గుర్తు చేసారు. అటవీ హక్కుల చట్టాల కోసం పోరాడరన్నారు.గిరిజన చట్టాల అమలు కోసం కృషి చేసారని గుర్తు చేసారు. కార్మికుల పోరాటాలు, సంతల్లో గిరిజనులకు జరిగే మోసాల పట్ల స్పందించి పోరాటం చేసే వారన్నారు. అటువంటి పోరాట వీరుల బాటలో అంతా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి గడ్డిపాటి షణ్ముకేశ్వరావు, తమ్మయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, గర్నేటి సీతయ్య, మడకం జోగయ్య,కన్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసికి అనారోగ్యం.. పరామర్శించిన సర్పంచ్ కె.రామకృష్ణ

**గూడెం కొత్తవీధి, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలో దామనాపల్లి పంచాయతీ ఎంపీటీసీ భీమారావు అనారోగ్యంతో కే.జీ.హెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారూ. విషయం తెలుసుకున్న దామనపల్లి పంచాయతీ సర్పంచ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎం.పీ.టీ.సీ కి ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. మరియు ఆయనకు ప్రజలు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలుపుతూ ఆయనకి ధైర్యం నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చింతపల్లి ఏ.ఎం.సి వైస్ ఛైర్మన్ దామనపల్లి పంచాయతీ యువత ప్రధాన కార్యదర్శి సింగరి నూకరాజు పాల్గొన్నారు.

## రెండు శివాలయాల్లో పూజలను చేసిన డిఎస్పీ దంపతులు

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**





కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజవొమ్మంగి శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమారామలింగేశ్వర స్వామి, జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయాలల్లో రంపచోడ వరం డిఎస్పీ సాయి ప్రశాంత్ దంపతులు పూజలను చేసారు. పురోహితులు మిరియాల శ్రీనివాస్, జలసూత్రం సాంబశివరావులు డిఎస్పీ దంపతులతో శాస్త్రోక్తంగా పూజలను చేయించారు. రాజవొమ్మంగి ఆలయంలో ఆలయ కమిటీ గొల్లపూడి పెద్దిరాజు డిఎస్పీ దంపతులను సత్కరించారు. ఈరోజు ఆలయం చుట్టూ జరిగే గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై ఎస్.ఐ శివకుమార్‌ను బందోబస్తు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమ రాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద డిఎస్పీ దంపతులకు ఆలయ కమిటీ ఆహ్వానం పలికారు. పూజలు అనంతరం శివాలయం నుండి వంతెన మీదుగా మడేరు జలపాతాలకు వద్దకు చేరుకొని చూసారు. కొండప్రాంతం అంతా చూసి ఆహ్లాదకర వాతావరణం అంటూ సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి రామకృష్ణ, అడపా కామేశ్వరరావు, ఆధ్య రమేష్, శివస్వాములు, ఎస్.ఐలు శివకుమార్, చినబాబు, హెచ్.సిలు సుబ్బారావు, భాస్కరరావు రాంబాబు, హోంగార్డు నాగమణి సిబ్బంది పాల్గొన్నారు. జడ్డంగి శివా లయం వద్ద రాత్రి జరిగిన జ్వాలా తోరణం కార్యక్రమంలో అడ్డతీగల ఎస్. ఐ వినోద్ దంపతులు, జడ్డంగి ఎస్.ఐ చినబాబు దంపతులు పాల్గొన్నారు. తదుపరి శివాలయంలో పూజలను చేశారు.

## సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు సాగు.. ఆదాయం.. ఆరోగ్యం

**రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త**



సేంద్రియ పద్దత్తుల్లో కూరగాయలు సాగు వల్ల ఆదాయం పొందవచ్చునని గిరిజనుడు కోసూరి అప్పలరాజు తెలిపారు ఊర్లకులపాడు గ్రామంలో 20 సెంట్లు భూమిలో ఆకు కూరలు, కూరగాయలు వేయడానికి రూ. 2 వేలు ఖర్చు కాగా రూ. 10 వేలు ఆదాయం వచ్చిందన్నారు. పంటలు తెగుళ్ల బారిన పడకుండా కషాయాలను పిచికారీ చేయడం జరిగిందన్నారు. సేంద్రియ సాగు వల్ల ఆరోగ్యకర మైన పంటలతో బాటు ఆదాయమన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వన సమారాధన కార్యక్రమం

**ఏటపాక, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నందిగామ ప్రాథమిక పాఠశాలలో వన సమారాధన కార్యక్రమం లో భాగంగా కూనవరం రేంజ్ మురుమూరు సెక్షన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ ఛైర్మన్ ఫారెస్ట్ సెక్షన్ సిబ్బంది విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్ర సహాయకుల నూతన కార్యవర్గం ఏర్పాటు

తెర్లాన్స, నవంబర్ 05 (ప్రభాతవార్త)

మండలంలో ఉన్న క్షేత్ర సహాయకుల నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కారణం లవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా గేదెల లక్ష్మణ రావు,కార్యదర్శి గా మద్రాపు ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి గా వావిలాపల్లి తిరుపతి రావు, కోశాధికారి గా నక్కా నీలవేణి గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు లవన్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారానికి అన్ని వేళల అందుబాటులో ఉంటానన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలి

నెల్లిమర్ల, నవంబర్ 5, ప్రభాత వార్త




విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద హనుమంతరావు అన్నారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ ) ఆధ్వర్యంలో పేరాపురం గ్రామంలో జరుగుతున్న శిబిరంలో భాగంగా చర్మ పరిరక్షణపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ చర్మ వైద్య నిపుణుడు డాక్టర్ అలమండ సురేష్ లాంఛనంగా ప్రారంభించారు. డాక్టర్ అలమండ సురేష్ మాట్లాడుతూ చర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చర్మ సమస్యలు ఉన్నప్పుడు తక్షణమే వైద్యులను సంప్రదించాలని, అవసరమైన మందులు వాడాలని ఆయన సూచించారు. శిబిరానికి హాజరైన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు తోపాటు, ఎన్ఎస్ఎస్ విభాగం పిఓ అనిల్ కుమార్, అధ్యాపకులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్ యూనివర్సిటీ జూడో పోటీలకు ఎంపికైన యమున..

శృంగవరపుకోట,నవంబర్5,ప్రభాతవార్త..



మండలంలోని భవానీ నగర్‌లో డీవీఎల్ వ్యాయామ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వంగపండు యమున అంతర్ యూనివర్సిటీ జూడో పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవరామ్ తెలిపారు. ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించిన యూనివర్సిటీల జూడో పోటీల్లో యమున మంచి ప్రతిభను ప్రదర్శిం చడంతో ఆమెను అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈనెల 9వ తేదీ నుంచి11వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్‌లో జరగనున్న అంతర్ యూనివర్సిటీ పోటీల్లో ఆంధ్ర యూని వర్సిటీ తరుపున యమున పాల్గొంటుందని తెలిపారు. జూడో పోటీలకు ఎంపికైన యమునను డీవీఎల్ యాజమాన్యం డా.వరలక్ష్మీ, రాజేంద్రప్రసాద్,ప్రిన్సిపాల్ భార్గవరామ్, ఉపాధ్యాయులు, అభినందించారు.

## కూటమి కుట్రలను తిప్పికొట్టాలి..మాజీ ఎమ్మెల్యే..

శృంగవరపుకోట,నవంబర్5,ప్రభాతవార్త..

కూటమి కుట్రలను తిప్పికొట్టాలని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని బొడ్డవర న్యూకాలనీలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కడుబండి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకురాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసేలా కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వలన పేద విద్యార్థులకు విద్య వైద్యం అందనంత దూరమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 16నెలల్లోనే పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. కోటి సంతకాల సేకరించి ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ,పుణ్యగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ పి.రామకృష్ణ, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంటరావు,వైసీపీ నాయకులు డి.సన్యాసి దేముడు,ఎ.బాబురావు, పి.రామకృష్ణ, నాగేష్,శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు..

గజపతినగరం, నవంబర్ 5 (ప్రభాతవార్త)



ఎంపీడీవో బి.కళ్యాణి బుధవారం మండలంలోని సీతారాం పురం గ్రామంలో గల సచివాలయం, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆమె సచివాలయంలో రికార్డులను ,రిజిస్టర్ లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంటకాలను పరిశీలించి రుచి చూసారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కాసేపు ముచ్చటించి, అక్కడ రికార్డులను కూడా పరిశీలించారు.

## గొట్టాపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీలో 100 కుటుంబాలు చేరిక

బొబ్బిలి నవంబర్ 4 ప్రభాతవార్త



మండలంలో కోమటిపల్లి గ్రామానికి చెందిన 100 మంది ఉమ్మడి కుటుంబాలు టిడిపి బిజెపి జనసేన ఉన్న పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకుడు గొట్టాప్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీలో చేరడం మండలంలో చర్చ మొదలైంది. గతంలో ఎస్వెంకట చిన్నప్ప నాయుడుతో ఆయన అనుబంధం నేటికీ కొనసాగుతుందని ఇటీవల కొన్ని కారణాల వల్ల టిడిపిలో చేరిక జరిగిన అది తాత్కాలికమే అనిపించింది. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీలో 100 కుటుంబాలు చేరికతో బొబ్బిలి నియోజకవర్గంలో చర్చ అంశంగా నిలిచింది. బొబ్బిలి రాజులు సమసమానంగా 15 15 ఏళ్లగా రాజకీయం చేస్తున్న ఎవరు అభివృద్ధి చేశారని చర్చ కొనసాగుతుంది సుజీ కృష్ణ రంగారావు మంత్రిగా ఉన్నప్పుడు గ్రామస్తులు ఎన్నోసార్లు ఎదుర్కొన్నారు అయినా ఆ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడంలో ఆయన పూర్తిస్థాయిలో విఫలమయ్యారని గ్రామస్తులు ఆడిపోసుకుంటున్నారు. జిల్లా అధికార ప్రతినిధి బొడ్డల సత్యనారాయణ. జిల్లా కోపరేటివ్ ఎక్స్ డైరెక్టర్ గొట్టాప్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట్ చిన్నప్ప నాయుడు అభి వర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రావు వెంకట మురళీకృష్ణ పాల్గొన్నా రూ. వీరితోపాటు పలువురు వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం విశేషం.

## రాష్ట్రస్థాయి "కోకో" పోటీలకు గంగచొల్లపెంట విద్యార్థులు


గజపతినగరం నవంబర్ 5 (ప్రభాతవార్త)



రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కోకో పోటీలకు మండలంలోని గంగచొల్ల పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చింత సత్యనారాయణ బుధవారం తెలిపారు. బుధవారం విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఎంపికయ్యారని పేర్కొన్నారు. అండర్ 17 జట్టుకు టీ. పూర్ణిమ, జే. దీక్షిత, ఏ. గౌరీ, ఎస్. వినయ్ లు అండర్ 14 జట్టుకు జి.చందు, పి. జయంతి ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు మోహన బంగారురాజు పేర్కొన్నారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బంగారు రాజు, విద్యా కమిటీ చైర్మన్ టీ నాగమణి, బోని సంగమయ్య , కే. పైడన్న , కే .గౌరీ, కే .మురళి విద్యార్థులను అభినందించారు.

## కొట్టక్కి, జన్నివలస, నరసాపురం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటాం -డుమ్మ పిడి శారదా దేవి

రామభద్రపురం,నవంబర్ 5 (ప్రభాతవార్త)



రామభద్రపురం,కొట్టక్కి, జన్నివలస, నరసాపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు బాగులేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిడుమ్మ పిడి శారదా దేవి అన్నారు. బుధవారం కొట్టక్కి, జన్నివలస, నరసాపురం గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నరెగ సమయంలో మస్టర్లు వెయ్యాలని, పని దినాలు, లేబర్ పనులను పెచ్చేటట్టు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచనలు ఇవ్వడమన్నారు. అలాగే 307 రూపాయలు కూలికిట్టే విధంగా, పనుల్లో నాణ్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీవోకు సూచించామన్నారు. ఆఫీస్ సిబ్బంది పనుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేపట్టాలని, పనుల్లో కూలీలు హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడమన్నారు. ఈమె వెంట ఎంపీడీవో రత్నం, ఏపీవో త్రినాధరావు, పాల్గొన్నారు.

## పిక్నిక్‌కి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

కొమరాడ, నవంబర్ 5 (ప్రభాతవార్త)



కార్తీక మాసంలో ఎక్కువగా పిక్నిక్‌లకు వెళుతుంటారు వీరంతా అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం సిఐ రంగానాథం అన్నారు. బుధవారం కొమరాడ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొమరాడ మండలంలో నాగావళి నది తీరప్రాంతానికి పిక్నిక్ కోసం వచ్చేవారు నదిలో దిగి స్నానాలు చేయరాదని సూచించారు. అలాగే అలయాలకు వెళ్లేవారు కూడా రద్దీ అనుసరించి మెసులుకోవాలన్నారు. మండలంలో ఉన్న ఆలయాలు,పిక్నిక్ స్పాట్ల పై ఎస్సై నీలకంఠం నిఘా ఏర్పరిచారు.

## గర్భిణీని ఐదు కిలోమీటర్లు డోలీలో మోసిన గిరిజనులు

కొమరాడ, నవంబర్ 5 (ప్రభాతవార్త)



మండలంలో జొప్పంగి గ్రామానికి చెందిన హిమరిక సావిత్రి పురిటి నొప్పులతో బాధపడుతుండగా అమెను వైద్యశాలకు తీసుకువెళ్లడానికి జొప్పంగి గ్రామం నుంచి ఐదు కిలోమీటర్ల మేర గిరిజనులు డోలీలో మసిమండ గ్రామం వరకు మంగళవారం తీసుకువచ్చారు.అక్కడ నుంచి ఆటోలో వైద్యశాలకు ఆమెను తరలించారు. ఆసుపత్రిలో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చినట్లు బంధువులు తెలిపారు. బుధవారం బిడ్డను బాలింతను తిరిగి డోలీలోనే గ్రామానికి తీసుకు వెళ్లినట్టు కుటుంబీకులు తెలిపారు. అయితే దశాబ్దాల కాలంగా గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మాణం జరగకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గిరిజనులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తమ గ్రామానికి పక్కా నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

గరుగుబిల్లి నవంబర్05 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలో తోటపల్లి ప్రాజెక్ట్ జిల్లా మత్స్యశాఖ ధికారి టి సంతోష్ కుమార్ భద్రగిరి దుమ్మంగి మత్స్య క్షేత్రము నుండి 10 లక్షల చేప పిల్లలను విడిచిపెట్టి తీరి. ఈనాటి కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన మత్స్య శాఖను మత్స్యకారుల సంక్షేమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మత్స్ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది గరుగుబిల్లి మండల ప్రాంతానికి మత్స్య సంపద చేసుకొనుటకు ప్రకృతి వనరులు ఎన్నో ఉన్నాయి అలాగే రిజర్వాయర్ లో లైసెన్స్ కలిగిన మధ్యకారులకు బైకులు మరియు ఐస్ బాక్సులు గతంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా మత్స్య శాఖ అధికారి టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మత్స్య శాఖ మాత్యులు కింజరాపు అచ్చినాయుడు ఆదేశాల మేరకు బుధవారం కురుపాము నియోజకవర్గ శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వం తోయక జగదీశ్వరి సమక్షంలో 10 లక్షల శాప పిల్లలను మత్స్య శాఖ అధికారి ఆధ్వర్యంలో తోటపల్లి రిజర్వాయర్లో విడిచిపెట్టి తీరి. తోటపల్లి రిజర్వాయర్ ను లీజుకు ఇవ్వకుండా లైసెన్సింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం వలన మత్స్యకారులకు అతి తక్కువ లైసెన్స్ ఫీజుతో రిజర్వాయర్ నందు చేపలు పట్టుకునే హక్కును కల్పించబడును తద్వారా వారు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవచ్చు. రిజర్వాయర్‌లో విడిచిపెట్టిన చేప పిల్లలు బొచ్చు, రాగండి మరియు ఎర్రమల్లెలు అను మూడు రకాలకు చెందిన గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సుంకి సర్పంచ్ కరణం రవీంద్ర మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టు నిర్వాసితుల రైతులకు చేపలు పట్టే హక్కును పొంది ఉన్నారని, వారికే మరలా లైసెన్సీ ఇచ్చి చేపల వేటాడే హక్కును కల్పించి వారి జీవనోపాధికి తోడ్పడుతారని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ కార్యక్రమంలో మరడాన నారాయణస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మరడానతవిటి నాయుడు ఎంపీపీ పురిటి రామారావు, సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, పొదిలి బాబు విజ యాంకుశం, మాజీ ఎంపీపీ మద్రపురుషోత్తం నాయుడు, మద్రపు కాళీ ప్రసాద్ ఎంపీటీసీ మారడాన సింహాచలం నాయుడు, సర్పంచ్ దివాకర్ నాయుడు, గోవింద నాయుడు, గరుగుబిల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్రరావు. వీరితోపాటు ఐటీడీఏ ఏపీవోపి మురళీధర్, చాందిని శ్రీదేవి గ్రామ మత్స్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కొండపాలెం విద్యార్థిని

గరివిడి నవంబర్,5 ప్రభాత వార్త



రాష్ట్ర స్థాయి అండర్14 గర్ల్స్ కబడ్డీ పోటీలకు కొండపాలెం ఉన్నత పాఠశాల కు చెందిన 7 వ తరగతి విద్యార్థిని జి.ఉషశ్రీ ఎంపికయ్యారు. విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ఉషశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికవడం పట్ల కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము ,వ్యాయామ ఉపాధ్యాయిని విజయ లక్ష్మి హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని వారు కాంక్షించారు.కాగా పలువురు ఉషశ్రీ ని అభినందించారు.

## పాఠశాలలను సందర్శించిన డైట్ అధ్యాపక బృందం

నెల్లిమర్ల, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట, గొర్లపేట, సీతారామునిపేట ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వ డైట్ అధ్యాపకులు బృందం కోటపాటి రజిత, సౌమ్య ఇందిర, మురళి బుధవారం పరిశీలించారు. ఆయా పాఠశాల ల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రమాణ స్థాయిని పరిశీలించారు. రీడింగ్ రైటింగ్ తదితర స్కిల్స్ పై పరిశీలన ద్వారా అంచనా వేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇచ్చి వారి విద్యా ప్రమాణాలు స్థాయిని పెంచాలని డైట్ అధ్యాపకులు ఉపాధ్యాయులకు సూచించారు.

## మద్యం బాటిల్లతో ఒకని అరెస్ట్...

గజపతినగరం, నవంబర్ 5, ప్రభాతవార్త



తమ సర్కిల్ పరిధిలోని దత్తి రాజేరు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిపిన దాడుల్లో వి.కృష్ణాపురం గ్రామంలో ఏడు మద్యం సీసాలతో వి సన్యాసి అనే వ్యక్తి పట్టుబడినట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. జనార్ధనరావు బుధవారం తెలిపారు. ఈ మేరకు సన్యాసిపై కేసు నమోదు చేసామన్నారు. ఎస్.ఐలు పి.నరేంద్రకుమార్, పి.శాంతి లక్ష్మి, హెచ్. సి.ఎం.డి.జె. భాషా,కానిస్టేబుల్ ఏ. అప్పారావు పాల్గొన్నారు.

## పాల కావిడిలతో పాచిపెంటలో అయ్యప్ప స్వాములు ఘనంగా ఊరేగింపు

పాచిపెంట, నవంబర్ 5, ప్రభాతవార్త



పాచిపెంట దుర్గ గుడి నుండి అయ్యప్ప స్వాములు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం ఉదయం పాల కావిడిలతో తిరివీధుల్లో ఊరేగింపు చేశారు. అయ్యప్ప స్వాములు పాత బస్టాండ్ మీదుగా పెద్ద బజారు చిన్న బజారు ఎగిరేది హైస్కూల్ మీదుగా భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వరకు అయ్యప్పలు శరణు ఘోష వినిపించారు. తిరువీధుల్లో అయ్యప్పల భక్తిశ్రద్ధలతో ఆలపించిన అయ్యప్ప పాటలు పలువురుఆకర్షితులు అయ్యారు. అనంతరం బ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం వద్ద స్వామి వారికి పాలాభిషేకం చేశారు. అనంతరం అయ్యప్పలు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమం గురు స్వామి పాచిపెంట సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రక్తదానంపై అవగాహన కార్యక్రమం

నెల్లిమర్ల, నవంబర్ 5, ప్రభాతవార్త




పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరాపురం గ్రామంలో ఐదవ రోజున రక్తదానం ఆవశ్యకతను గురించి "గాంధీ బ్లడ్ డొనేషన్" వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ అవగాహన కల్పించారు. గమ్యం స్వచ్ఛంద సంస్థకు చెందిన వేమలి చైతన్య బాబు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు పై జాగ్రత్తగా ఉండాలని, అవసరం మేరకే చరవాణులను ఉపయోగించాలని తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సేవా సంఘం బాధ్యులు బి. రామచంద్ర రాజు ప్రతి విద్యార్థి ,ప్రతి వ్యక్తి గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని, పుస్తక పఠనం అనేది దైనందిక జీవితంలో భాగం కావాలని చెప్పారు. అనుభవిజ్ఞులు చెప్పిన మంచి మాటలను ఆచరించాలని, సమాజ సేవలో విద్యార్థులు పాలుపంచుకోవాలని గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవను కూడా అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్ కుమార్, కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మృతికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సంతాపం

గరివిడి నవంబర్,5 ప్రభాత వార్త



మండలంలోని దువ్వాము ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుడుగా పనిచేస్తూ బుధవారం విజయనగరంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల బి.వి రమణ కు యూటీఎఫ్,..ఏ పి టి ఎఫ్ తో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు దిగ్భ్రమణకు లోనై తమ సంతాపం వ్యక్తం చేశారు. రమణ ఆకస్మిక మృతి పట్ల వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. యూటీఎఫ్, ఎపిటీఎఫ్ నాయకులు ఏ సత్య శ్రీనివాస్, డి.రాము, గొర్లె పద్మావతి, మీసాల అప్పలనాయుడు, యజ్జిపురపు సత్యం,మీసాల వెంకట రమణ తదితరులు రమణ మృతి చెందడం బాధాకర మన్నారు.అలాగే మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, డి.అప్పన్న లు రమణ మృతి కి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## జనసేన ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు పనులు

బలిజిపేట నవంబర్ 5 ప్రభాతవార్త



మండలం అరసాడ గ్రామంలో బీటి రోడ్డు పై ఉన్న మరమ్మత పనులను బుధవారం జనసేన పార్టీ నాయకులు, పార్వతిపురం మన్యం జిల్లా పిఓసి ఆదాడ మోహన్ రావు ఆదేశాల మేరకు మరమ్మత్ పనులు చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి తుఫాన్ ప్రభావం వలన పూర్తి స్థాయిలో మరమతులకు గురైందని జనసేన పార్టీ నాయకుల సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్నామని అన్నారు ఈ కార్యక్రమం చేపట్టడం వలన గ్రామ ప్రజలు స్థానికులు హర్షణ వ్యక్తం చేశారు.జనసేన పార్టీ యువ నాయకులు సిహెచ్ మురళి పి జయరాం జి సత్య ఎం శ్రీనివాస్ సూర్యనారాయణ పోలిరాజు కృష్ణ మురళి గొడుబ పార్వతి పార్వతి ఈశ్వరమ్మ లక్ష్మమ్మ పార్వతమ్మ పాల్గొన్నారు.

## నేషనల్ గ్లోరీ అవార్డు గ్రహీత జెసి రాజు

బొబ్బిలి నవంబర్ 5 ప్రభాతవార్త

23 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు గుర్తించి నేషనల్ గ్లోరీ అవార్డు 20 25 చేశారని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జేసిరాజు అన్నారు. పట్టణానికి చెందిన సేవా కార్యక్రమాలను అనునిత్యం అలుపెరుగని సేవలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఉపాధ్యాయుడు కర్త కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జైసిరాజు విజయనగరం జిల్లాలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎందరో ఆదరించి ఆలపించి తనదైన ప్రత్యేక స్థానం బొబ్బిలిలో సంపాదించుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదు ఈ సేవలను గుర్తించి విశాఖపట్నం నుంచి చెందిన కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ నేషనల్ గ్లోరీ అవార్డు 20 25 కు ఎంపీకు చేసింది ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని సిడిసి సంస్థ పంపించినట్లు ఆయన బుధవారం తెలియజేశారు ఈ అవార్డు ఈ నెల 9న సాయి ప్రియ బీచ్ రెస్టారెంట్ రుచుకొండ విశాఖపట్నం నందు ప్రదానం చేస్తున్నట్లు సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ అన్నపూర్ణ తెలియజేశారు

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## చెకుముకి పరీక్షలో మండల స్థాయి పోటీలో ప్రధమ గ్రహీత మారడ లిఖిత - విజయ గౌరి

రామభద్రపురం, నవంబర్ 5 ప్రభాతవార్త



రామభద్రపురం విద్యార్థి మొదటి బహుమతి సాధించారు. యుటిఎఫ్ రాష్ట్ర మహిళా విభాగ ప్రతినిధి విజయ గౌరీ ఈ బహుమతిని అందజేశారని ప్రధానోపాధ్యాయుల తెలిపారు. విజ్ఞాన శాస్త్రంలో ప్రతిభను వెలికి తీయడంలో చెకుముకి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని సైన్స్ టీచర్స్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మొదటి బహుమతి మరడ లిఖిత 8వ క్లాస్. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ జె సి రాజు, దాలినాయుడు మాస్టర్, సురేష్ మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

విజయనగరం, నవంబర్ 5 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా, భోగాపురం మండల కేంద్రంలో.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. విజయనగరం ఏసీబీ డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరు సీఐలు కూడా ఈ సోదాల్లో పాల్గొన్నారు. కార్యాలయానికి తాళాలు వేసి లోపల ఫైళ్లను తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు. అవినీతి ఆరోపణలపై సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. అదేవిధంగా రాష్ట్రంలో 190 సుబ రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీల్లో భాగంగా ఇక్కడ కూడా జరుగుతున్నట్లు సమాచారం.

## ఘనంగా ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం.. పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

శృంగవరపుకోట,నవంబర్5,ప్రభాతవార్త



మండలంలోని రాజీపేటలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక క్షేత్రంమైన గాయత్రి మాత ఆలయం(నాన్నగారి ఆశ్రమం) శంబలనగరిలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం 3గంటల ప్రాంతం నుంచే గాయత్రి హోమంతో పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు 300కేజీల ఆవునెయ్యి, 300 మీటర్ల దీపం వత్తు,తొమ్మిది కేజీల కర్పూరంతో అత్యంత అద్భుతంగా ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గాయత్రీ మాత మందిరంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎస్.కోట మండలంతో పాటు విజయనగరం,విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ముందుగా గాయత్రీ మాత మందిరంలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. శంబలనగరిలో 999కేజీలతో ఏర్పాటు చేసిన గ్రానైట్ శివలింగాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,శంబలనగరికి సంభందించి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నాన్నగారి శిష్యులు,పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రముఖ రంగస్థల కళాకారుడు తిరుపతి నాయుడుకు ఘనసన్మానం

తెర్లాం నవంబరు 5 (ప్రభాతవార్త )



ప్రముఖ రంగస్థలం కళాకారుడు బడే తిరుపతినాయుడును కాగాంలో ఆర్నెపల్లి జగన్నారాయణ సంఘమిత్ర గౌరవ పురస్కారంతో సన్మానించారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా జగన్నారాయణ సంఘమిత్ర సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర రైతు కమిటీ సభ్యులు పెంకి గౌరీశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ రంగస్థలం నటులు కళాకారుడు తిరుపతి నాయుడు సాంఘిక పౌరాణిక నాటక రంగాలలో విశిష్టమైన సేవలు అందిస్తూ వస్తున్నారని ఎన్నో అవార్డులు పొందినప్పటికీ కాగాములో జగన్నారాయణ సంఘమిత్ర గౌరవ పురస్కారం ఇచ్చి అతను సత్కరించడం ఆనందదాయకంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ ఆరినపల్లి శివుడు నాయుడు మాట్లాడుతూ రంగస్థలంలో రాణిస్తున్న కళాకారుడు తిరుపతి నాయుడు మరెన్నో ప్రదర్శిస్తూ సన్మాన సత్కారాల పొందాలని ఆ నటరాజ అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు .కార్యక్రమంలో వారితోపాటు తె ర్లాం కోఆపరేటివ్ సొసైటీ సీఈవో ఆ ర్నేపల్లి భాస్కరరావు సూర్యనారాయణ వేణుగోపాలం సింహాచలం కళాకారులు కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన రవి శేఖర్, ఆనంద్ కుమార్

నెల్లిమర్ల, నవంబర్ 5, ప్రభాతవార్త

టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, టిడిపి నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ బుధవారం మంగళగిరిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పరిస్థితులపై మాట్లాడారు. నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యల గురించి, అభివృద్ధి గురించి ఆయన దృష్టికి రవిశేఖర్ తీసుకువెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించాలి. ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## కన్నుల వైభోవంగా అయ్యప్పస్వామికి పాలాభిశేఖం


సాలూరు నవంబర్ 5 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో ప్రతి ఏడాది కార్తికమాసంలో ఎంతో కఠోరమైన అయ్యప్పమాల ధరించి దీక్షభూనిన స్వాములు అయ్యప్ప స్వామి పూజలు ప్రతిరోజు శరణుఘోషతో నిర్వహిస్తారు. అందులో భాగంగా బుధవారం కార్తీకపౌర్ణమి సందర్భముగా మాలధరించిన అయ్యప్పస్వామి భక్తులు పాలకావిడ్లతో ఊరేగింపుగా బయలుదేరి శరణుఘోష చేస్తూ పట్టణం శివాలయం పక్కనఉన్న అయ్యప్పస్వామి ఆలయానికి చేరుతారు. అనంతరం అయ్యప్పస్వామికి ఎంతో కన్నుల వైభవంగా పా లాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు జరుపుతారు. అలాగే మధ్యాహ్నం స్వామి అన్న ప్రసాదం స్వీకరించి మాలధరించిన భక్తులు తరిస్తారు. అంతేకాకుండా ప్రతిఏడాది ఆనవాయితీగా కొనసాగుతున్న పాలకావిడ్ల ఊరేగింపు అయ్యప్ప స్వామి మాలధరించిన భక్తులు తూచా తప్పకుండా ఎంతో ఘనంగా నిర్వహించడం పెద్ద హైలెట్ అని పట్టణంలో ప్రజలు చెప్పుకుంటారు.

## కె.జి.బి.వి. కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు

మెరకముడిదాం, నవంబర్5, ప్రభాతవార్త



మండల కేంద్రం మెరకముడిదాంలో ఉన్న కె.జి. బి.వి. పాఠశాల కౌమార దశ కిశోర బాలికలకు బుధవారం మెరక ముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కె. అజిత్ బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు పరీక్షల అనంతరం రుగ్మతలు ఉన్న బాలికలకు మందులు పంపిణీ చేశారు. అనంతరం కిషోర్ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా కాచి చల్లార్చిన నీరు తాగాలని విద్యార్థులకు సూచించారు. వైద్యాధికారి కె.అజిత్ బాబు, సిహెచ్ఓ రామారావు, హెల్త్ అసిస్టెంట్ వర్మ, ఏఎన్ఎం కోటేశ్వరి, సూపర్వైజర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

కొమరాడ, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలో ఎండబద్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను కొమరాడ ఎంపీడీవో రమేష్ బుధవారం సందర్శించారు. విద్యార్థులు తింటున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలో కొన్ని గదులకు కిటికీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు ఎంపీడీవోకు వివరించారు. అలాగే పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయా లని విద్యార్థులు కోరారు పాఠశాలలో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో తెలిపారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య : ధ్వజమెత్తిన వైకాపా నాయకులు

గరివిడి నవంబర్,5 ప్రభాత వార్త



రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్యగా గరివిడి మండల వైకాపా నాయకులు ఆరోపించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్య అందనంత దూరంలో ఉంచడం దారుణమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు కూటమి సర్కారు ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు మండలంలోని కుమరాం పాలవలస, రేగటి అగ్రహారం, విజయ రాంపురం, నీలాద్రిపురం, వెంకపాత్రునిరేగ, తాటిగూడ గ్రామాల్లో కోటిసంతకాలు సేకరణ చేపట్టారు. గరివిడి మండల ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ తీరుని ఎండగట్టారు. కూటమి సర్కారు వైఖరి పై వారు విరుచుకుపడ్డారు. వైకాపా నాయకులు వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, యడ్ల అప్పారావు, యలకల అప్పలనాయుడు, రఘుమ7శ్రీదేవి, బమ్మిడి కార్తీక్, పల్లి జగదీష్, రాంబాబు, తమ్మినాయుడు కె.కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

6-11 pg 9.qxd OK:6-11 pg 9.qxd 1/1/02 7:40 AM Page 1



# స్వయంకృషి పట్టుదల ఉంటే..



**నువ్వేమైనా సంపాదిస్తున్నావా? ఇంట్లో ఖాళీనేగా... చాలామంది గృహిణులు అనేక సందర్భాల్లో ఎదుర్కొనే మాటే ఇది. రితికా సింగ్కి ఆ ప్రశ్న ఎదురైంది. ఆ మాటకు బాధపడుతూ కూర్చోలేదామె. తనను తాను నిరూపించుకున్నారు. సీఓగా ఎదిగారు. ఆమె స్ఫూర్తిదాయక కథనమిది.**

తండ్రి ఎయిర్‌ఫోర్స్ అధికారి, ఇంట్లో విపరీతమైన క్రమశిక్షణ. దీనికితోడు తండ్రి ఉద్యోగరీత్యా తరచూ ప్రాంతాలు మారాల్సి వస్తుంది. దీంతో రితికకి స్నేహితులే ఉండేవారు కాదు. పుస్తకాలతోనే సావాసం చేసేవారు. ఈమెది చండీగఢ్. తండ్రి యుద్ధంలో మరణించాక మరింత ఒంటరిగా రితిక. అప్పటికి ఆమెకు 15 ఏళ్లు. ఆ బాధనుంచి బయటపడటానికి చదువుపై దృష్టి పెట్టారు. లిటరేచర్లో ఇంగ్లీష్ మాస్టర్స్ చేశారు. వెంటనే పెళ్లి, ఇద్దరు పిల్లలు. కొన్నేళ్లు గృహిణిగానే మిగిలిపోయారు. ఓరోజు కుటుంబమంతా ఎక్కడికో వెళ్తూ సర్దడం, వంట వంటి పనులన్నీ ఆమెకే అప్పగించారు. ఒక్కదానికే కష్టమంటే ఖిసంపాదన ఖాళీగా ఉన్నావంటూ మాట్లాడారు. ఆ మాటలు ఆమె మనసుని గాయపరిచాయి. దీంతో ఉద్యోగం సంపాదించి అందులో చేరారు రితిక ఆదామెలో ఆత్మవిశ్వాసం నింపింది.

ఇంతలో భర్త నుంచి పొరపొచ్చాలు వచ్చాయి. ఒంటరిగా పిల్లల్ని పెంచాల్సిన పరిస్థితి. ఇంట్లో ఉంటూ కంటెంట్ రైటర్ ఫ్రీలాన్సర్గా మారారు. అప్పుడే ఆమెకు వ్యాపారం మొదలు పెట్టాలి అనిపించింది. అలా 2013లో ఖికంటెంట్ ఫ్యాక్టరీఖి. బ్రాండ్ స్ట్రాటజీ, సంస్థలకు సోషల్మీడియా పేజీలు, వెబ్‌సైట్‌లను నిర్వహించడం, ఈమెయిల్ మార్కెటింగ్ వంటివెన్నో సేవలు అందిస్తోంది. వేల సంస్థలతో కలిసి పనిచేసింది. ప్రపంచవ్యాప్తంగా 25 రకాల పరిశ్రమలతో పనిచేస్తోంది. ఖితొలిరోజుల్లో ఆన్‌లైన్ సేవలు, కనీసం ఎవరైనా ఆఫీస్ లేరని చాలామంది అనుమానిస్తున్నారు. అవకాశం ఇవ్వడానికి సంకోచించేవారు. అయినా కుంగిపోకుండా ప్రయత్నించా. ఇప్పుడు చాలా పెద్ద సంస్థలు మా కస్టమర్‌లుఖి రీతిక అంటారు. తన సంస్థలో కీలక పదవుల్లో ఉన్నదంతా మహిళలే. గృహిణులు, తల్లులకు అవకాశాలిస్తూ వాళ్ల అభివృద్ధికీ సాయపడుతున్నారామె. టీఐఐకి జనరల్ సెక్రటరీ, ఇండియన్ విమెన్ నెట్‌వర్క్, చండీగఢ్కి ఛైర్మన్ కూడా. టెడెక్స్ వేదికల మీద స్ఫూర్తి పాఠాలూ చెబుతుంటారు. ఈమె ప్రయాణం... స్వయంకృషి, పట్టుదల ఉంటే ఎవరైనా సాధించగలరనడానికి నిదర్శనం... కదూ! □

# పెళ్లికి ఉల్లి, వెల్లుల్లికి సంబంధం లేదు!

**వ్యధ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: మా అమ్మ చాదస్తం వల్ల మా చెల్లికి పెళ్ళి కావడం లేదు. ఆమెకు 31 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. చెన్నైలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తోంది. అయినా పెళ్ళికాక, తోడు లేక బాధ పడుతున్నది. కొన్నాళ్ళకు డిప్రెషన్‌లోకి వెళ్ళేలా కనిపిస్తోంది. చెల్లికి కుజ దోషం ఉన్నందున చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నది. జాతకాలు కుదరలేదని కొన్ని సంబంధాలు తిరస్కరించింది. అబ్బాయికి తండ్రి ఉన్నాడని కొన్నింటిని వద్దని చెప్పింది. ఆస్తిలేదని, జీతం తక్కువని, ఉద్యోగం లేదని ఏదో ఒక కారణం చెప్పి సంబంధాలు తప్పించి వేస్తోంది. ఇప్పుడు ఎవరో జ్యోతిష్యుని మాట విని ఉల్లి పాయలు, వెల్లుల్లి తినకూడదని చెల్లిపై నిషేధం విధించింది. దాదాపు ఐదేళ్లుగా తిరగని గుడి, చేయని పూజ లేదు. మా అమ్మ ఇంటర్ చదివింది. నాన్న డిగ్రీ చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. మేము ముగ్గురం ఆడ పిల్లలం. నేను పెద్దదాన్ని, బిటెక్ చదివి ఉద్యోగం చేస్తున్నాను. నాకు నచ్చిన ఒక అబ్బాయి జాతకం మార్పించి మా అమ్మను నమ్మించి పెళ్ళి చేసుకున్నాను. నాకు ఇద్దరు అబ్బాయిలు పుట్టారు. మా వారు మంచి వ్యాపార వేత్తగా ఎదుగుతున్నారు. పెద్ద చెల్లెలు జాతకాలు సరిపోవడంతో పెళ్లి చేసుకుంది. ఆమెకు ఒక ఆడ పిల్ల పుట్టింది. వారికి కొంత అప్పులు, సమస్యలు ఉన్నాయి. నేను, మా నాన్న, బంధువులు ఎవరు ఎన్ని చెప్పినా మా అమ్మ వినడం లేదు. ఆమెను మార్చే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, విశాఖపట్నం**


**జవాబు :** మీ అమ్మ అతి జాగ్రత్త పాటిస్తున్నట్టు అర్థం అవుతోంది. దీర్ఘకాలం ఒత్తిడి, సమస్యలకు గురయిన వారిలో మూఢ విశ్వాసాలు బలపడ తాయి. ఆమె చిన్న చిన్న కూతురిపై అమితమైన ప్రేమతో అతిగా ఆలోచిస్తోంది. మన సమాజంలో కొందరు జాతకులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అది వారి నమ్మకం, విశ్వాసం అనడంలో సందేహం లేదు. అయితే వివాహ బంధం బలపడటానికి భార్యా భర్తల ఆలోచనలు, ప్రవర్తన, సర్దుబాటు, ప్రేమ, అనురాగం ముఖ్యం. జాతకాలు కలసినంత



మాత్రాన జీవితం బాగుంటుందన్న గ్యారంటీ లేదు. కుజ దోషానికి శాస్త్రీయత లేదు. మీ అమ్మను చులకనగా చూడకుండా ఫ్యామిలీ కౌన్సిలర్ ద్వారా ఆమెలో వివేకం కలిగించే ప్రయత్నం చేయండి. పెళ్లిలో జాతకాల ప్రభావం ఏమీ ఉండదన్న శాస్త్రీయ దృక్పథం కలిగించండి. దీనికి తగిన ఉదాహరణలు చూపి అర్థం అయ్యేలే చెప్పండి. పెళ్లి కాక పోవడానికి ఉల్లి, వెల్లుల్లికి సంబంధం ఉండదన్న విషయం వివరించండి. తల్లి, తండ్రి లేని అబ్బాయిలంటే ఉన్న వారికి కలిగే ప్రయోజనాలు వివరించండి. ఆమెలో ఏవైనా మానసిక సమస్యలు ఉన్నాయేమో గమనించండి. ఇలాంటి వారిలో ఆలోచనా పరమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ ఉండే అవకాశం ఉంది. ఫ్యామిలీ కౌన్సిలర్ అన్నీ పరిశీలించి ప్రవర్తనలో మార్పు తీసుకుని రావడానికి ప్రయత్నిస్తారు. □

# ఉన్నది చాలును..

ఒకసారి బొంబాయి నుండి మే, 1917లో కాకా సాహెబ్ దీక్షిత్, తన భార్య షిరిడీలోని సాయి సన్నిధికి వెళుతు న్నారని తెలుసుకున్న సాయి శరణానంద రైల్వేస్టేషన్‌కు వెళ్లి వారి ద్వారా సాయికి పూల మాల, పండ్లు, కొంత దక్షిణ పంపదలచి తన బావతో స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన మనసంతా ఆధ్యాత్మిక విషయాలతోనే నిండిపోయింది. తానే స్వమయంగా వెళ్లి, సాయిబాబాకు సమర్పిస్తే బాగుండును అనిపించింది. సాయిబాబాకు అర్పించిన వెంటనే తిరిగి రావచ్చనే ఆలోచనతో, వారితో షిరిడీకి బయలు దేరాడు. కాని, ఆయన చాల రోజులు సాయి సన్నిధిలో ఉండిపోయాడు. ఇక బయలుదేరదామనే సంకల్పం సాయి భక్తులు చేసుకోలేరు. నిర్ణయించేది సాయియే. ఆయన అలా షిరిడీలో 21 రోజులు ఉన్నాడు. ఆ సమయంలో అనేక అమూల్య అనుభవాలను సాయి కలిగించారు సాయి శరణానందకు. అందులో ఒక అనుభవం: ఒకసారి సాయి శరనానంద శనగపప్పు, మసాలా, కొబ్బరి మొదలైన వాటితో చేసిన పచ్చడి తిన్నారు. అది చాలా కారంగా ఉంది. అందువలన ఆయన శరీరంలో వికారం కలిగి, అది వమనం ద్వారా బయటకు వెళ్లిపోయింది. మరునాడు సాయి దర్శనానికి వెళ్ళగా ఏ వస్తువు మన వాటాలో లేదో, దాన్ని తింటే ఇలాగే తెరలు, తెరలుగా బయటకు వస్తుంది అన్నారు సాయి. మనది ఏదో మన వద్దనే ఉంటుంది. మనది కానిది మన నుంచి దూరంగా వెళ్లిపోతుంది. ఇది ఆహారానికే పరిమితం కాదు. అన్నిటికి వర్తించే సూత్రం. ఈ సూత్రం గ్రహిస్తే, ఉన్నది పోతుందే మోనన్న భయము, అనుకున్నది రాదేమో అనే ఆందో ళన కలుగవు. దీనినే సాయి శ్యామారావ్ జయకర్‌కు కూడా తెలిపారు అనుభవం ద్వారా. ఒకసారి జయకర్ ఒక మహమ్మదీయ స్త్రీకి నాలుగు వేల రూపాయ లిచ్చాడు అప్పుగా, ఎంతకూ ఆమె ఆ డబ్బును ఇవ్వటం లేదు. బాబాను అడిగారాయన పాపిష్టి సొమ్ము కొరకు కష్టపడనేల అన్నారు సాయి. ఆయనకు సాయి మాటలు అర్థం కాలేదు. 2,3 సంవత్సరాలు గడిచాయి. ఆమె సంపదంతా పోగొట్టుకుంది. అప్పుడు అర్థమైంది జయ కర్‌కు. తాను ఒకవేళ ఆ సొమ్మును పొందినా, అది తన వద్ద నిలవదని. ఉన్నదానితో సంతృప్తి చెందితే చాలు అనేది సాయి బోధ.



# ప్లాస్టిక్‌తో ముప్పు

ప్లాస్టిక్ వినియోగం విషయంలో చాలామందికి ఈ సందేహం ఉంటుంది. ప్లాస్టిక్, క్యాన్సర్ మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తే.. ప్లాస్టిక్ తయారీ వాడే రసాయన సమ్మేళనాలు ఇందుకు కారణమవుతుంటాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల్లో ఈ సమ్మేళనాలు గ్యాస్ రూపంలో బయటకు వస్తాయి. వాటిని పీల్చినప్పుడు కొంత ప్లాస్టిక్ కరిగి జీర్ణకోశంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి, ఫుడ్ గ్రేడ్ కాని ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి పదార్థాలను పెట్టకపోవడం, అవెన్‌లో పెట్టి వేడి చేయకపోవడం, అలాంటి వస్తువులను వాడకపోవడం మంచిది.



అలాగే క్యాన్సర్‌ను కారణమయ్యే రసాయనాలను విడుదల చేసే పరిశ్రమలకు దూరంగా ఉండడం అన్ని రకాలుగానూ మంచిది. ఏ రకంగా ఇనా సర్వే ప్లాస్టిక్ వినియోగానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉన్నప్పుడే ఇటు క్యాన్సర్ అటు ఇతర ఆర్యోగాల ముప్పును తగ్గించు కోవచ్చు. □

**కొంతమంది ఉద్యోగినులకు ఆఫీసుకెళ్లగానే నిద్ర ముంచుకొస్తుంది. ఇంకొందరికేమో కాస్త అన్నం తినగానే ఆవలింతలు మొదలై పోతాయి. ఎందుకిలా?**

దీనెలా అదుపు చేసుకోవాలి. మధ్యాహ్న భోజనం తరవాత శరీరంలో ఇన్సులిన్ స్థాయి పెరిగి రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువవుతాయి. ఇది నిద్రపోయే హార్మోన్లు సెరటోనిన్, మెలటోనిన్‌ను పెంచుతుంది. దీంతో కాస్త మగతగా నిపిస్తుంది. ఇలాంటప్పుడు తిన్న వెంటనే పనిలో పడిపోకుండా. కాసేపు అంటూ ఇటూ నడవండి లేదా మెట్లెక్కి దిగండి.

# ఆఫీసులో నిద్రా?



- శరీరానికి తగినన్ని నీళ్లు అందనప్పుడు అలసటకు గురవుతుంది. ఇది నిద్రకూ కారణం అవ్వొచ్చు. ఎప్పుడైనా కళ్లు మూతలు పడుతున్నా యంటే ఓ గ్లాసు వాటర్ తాగి చూడండి.
- మీరు శక్తినిచ్చే ఆహారం తీసుకోకపోయినా నిద్ర ముంచుకొస్తున్నట్లు అనిపిస్తుంది. సాయంత్రం అయ్యేసరికి ఈ సమస్య ఎదురవుతుంటే మీరు నిసత్తువతో ఉన్నట్లే. ఈ పరిస్థితి అదుపులోకి రావాలంటే గుప్పెడు నట్స్, సీడ్స్‌ని డబ్బాలో వేసుకుని వెంట తీసుకెళ్లండి. మీకు తీసుకునే ఆహారంలో ఇనుము, ప్రోటీన్లు పిండిపదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవన్నీ మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచేవే.
- పగటి పూట నిద్ర వెంటాడటానికి మరో కారణం రాత్రిళ్లు మీరు గాఢ నిద్ర లేకపోవడమే. ఇందుకు పనివేళలు, గ్యాడ్జెట్స్ కారణం ఏదైనా సరే.. వాటిని నియంత్రించుకోండి. కనీసం ఆరుగంటలైనా కలత నిద్రలేకుండా చూసుకోండి. ఇది మీ సమస్యను అదుపులో ఉంచుతుంది. □

# 'శివ' రీ రిలీజ్ ట్రైలర్ లాంచ్



తిరగరాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4కె డాల్బీ ఆట్మాస్ లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ సమక్షంలో శివ రీరిలీజ్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో కింగ్ నాగార్జున, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పాల్గొన్నారు. అద్భుతమైన 4కె విజువల్స్, డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో ట్రైలర్ అదిరిపోయింది. ప్రతి సీన్‌లో టెన్షన్, ఎమోషన్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. ట్రైలర్ చివర్లో నాగర్జున సైకిల్ చైన్ లాగిన సీన్ గూస్బంప్స్ క్రియేట్ చేసింది. శివ మ్యాజిక్ ని 4కె డాల్బీ ఆట్మాస్ లో థియేటర్స్‌లో చూడాలనే ఎక్సయిట్మెంట్ ట్రైలర్ మరింతగా పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ... ఎంతో ప్రేమతో వచ్చిన మీ అందరికీ థాంక్యూ. ఈ సినిమాని మీ నాన్నగారు, అమ్మగారు థియేటర్స్‌లో చూసుంటారు వాళ్ళందరికీ థాంక్యూ. ఇప్పుడు అదే ప్రేమతో మీరు వచ్చారు. మీకు థాంక్యూ. డైరెక్టర్ రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. 36 ఏళ్ల క్రితం తీసిన ఈ సినిమా.. 36 ఏళ్ల తర్వాత మా ఇద్దరం కూడా ఒకే స్టేజ్ పై ఇలా మీ ముందు రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ చేస్తూ మాట్లడతామని నేను ఎప్పుడూ కూడా ఊహించలేదు. ఇది వెరీ గ్రేట్ ఫీలింగ్. ఆరోజు నాగర్జున నాకు విజువల్‌గా సౌండ్ పరంగా చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఈ రోజు కూడా అంతే ఫ్రీడమ్ ఇచ్చారు. రీ రిలీజ్ కోసం సౌండ్ ని చాలా బెటర్‌గా డిజైన్ చేశాం.

'శివ'డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో స్టన్నింగ్ గా అనిపించింది. నవంబర్ 14న థియేటర్స్‌లో మైండ్ బ్లోయింగ్ ఎక్స్ పీరియన్స్ ఉంటుంది: శివ రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో కింగ్ నాగార్జున చిరంజీవి గారు చెప్పినట్టు సినిమా ఉన్నంతవరకు శివ చిరంజీవిలా చిరస్మరణీయం: డైరెక్టర్ రాంగోపాల్ వర్మకింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులుని

# 'శంబాల' ఏ ఒక్కరినీ నిరాశపర్చదు: ఆది

వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ ట్రైలర్ ఒక్కసారిగా అంచనాల్ని పెంచేసిన సంగతి తెలిసిందే. .హీరో ఆది సాయి కుమార్ మాట్లాడుతూ.. .. మా టీజర్‌ను రిలీజ్ చేసిన దుల్కర్ గారికి, మాకు సపోర్ట్ చేసిన థమన్, నా స్నేహితుడు సందీప్ కిషన్, ట్రైలర్ రిలీజ్ చేసిన డార్లింగ్ ప్రభాస్ గారికి థాంక్స్. మా ప్రమోషనల్ కంటెంట్‌కు అన్ని చోట్లా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది. మేం సినిమా మీద బజ్‌ను క్రియేట్ చేసే క్రమంలోనే ట్రైలర్‌ను ఇంత త్వరగా రిలీజ్ చేశాం. ప్రభాస్ ఫ్యాన్స్, సినీ లవర్స్ అందరూ కూడా మా ట్రైలర్‌ను మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో మాకు సహకరించిన వంశీ, ప్రమోద్, ప్రసాద్ అన్నలకు థాంక్స్. ట్రైలర్ చూసి కిరణ్ అబ్బవరం అభినందించారు. రానా కూడా మా ట్రైలర్ చూసి మెచ్చుకున్నారు. ఈ మూవీకి తనవంతు సాయం చేస్తానని రానా మాటిచ్చారు. హిందీ రిలీజ్ గురించి కూడా అందరూ అడుగుతున్నారు. మీడియా నుంచి కూడా మాకు మంచి సపోర్ట్ లభిస్తోంది.



# తెర

## సంతృప్తిని ఇచ్చింది "ది గర్ల్ ఫ్రెండ్' : అల్లు అరవింద్..



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షి త్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ నిర్మాతగా ఎన్నో సినిమాలు చేశాను, చేస్తున్నాను. సినిమాల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాను. అందులో దాపరికం లేదు. అయితే "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ద్వారా నేను సంపాదించాలనుకున్నది డబ్బు కాదు. సంతృప్తి. ఈ సినిమా నిర్మించాననే విషయం ఎంతో సంతృప్తినిస్తోంది. మనకు తెలిసిన కొన్ని చెప్పలేని నిజాలను సినిమా మాధ్యమం ద్వారా చెప్పాలి అనే ఫీల్ ఈ కథ విన్నప్పుడు కలిగింది. రాహుల్ లాంటి సున్నిత మనస్కుడు, కమిటెడ్ పర్సన్ మాత్రమే ఇలాంటి సినిమాను రూపొందించగలరు. ఆయన కథ చెబుతున్నప్పుడు ఎంత ఉద్వేగంతో చెప్పారో, సినిమాను కూడా అంతే బాగా తెరకెక్కించారు. ఎన్ని పాటలున్నాయి, ఎన్ని జోక్స్ ఉన్నాయి, ఎంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది అని చూసే సినిమా కాదిది. అలా చూస్తే ఈ సినిమా చేయలేం. మన అక్క, చెల్లి, పిన్ని వాళ్ల మనసుల్లో ఏముంటుంది, ఎలాంటి కోర్కెలు ఉంటాయి అనుకుని మూవీ చూడాలి. ది గర్ల్ ఫ్రెండ్ కాకుండా మరో టైటిల్ ఈ సినిమాకు చెప్పమంటే నీ జీవితమంతా నేనే అని చెప్పాలి. అమ్మాయి అబ్బాయి తమ జీవిత భాగస్వామి గురించి ఇలాగే అనుకుంటూ అతి సున్నితంగా సాగే ఈ సినిమా చివరకు అతి ఘాటుగా ముగుస్తుంది. ఈ సినిమా చూశాక చాలామంది ఆ రాత్రి నిద్రపోరు. అంతగా ఈ మూవీ వారిని వెంబడిస్తుంది. ప్రతి ఫ్యామిలీలో ప్రతి పర్సన్

# 'జిగ్రీస్' మీరేలే సాంగ్ లాంచ్



కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మోంట్ మెరు పిక్చర్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్ "జిగ్రీస్". హరిష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తాజాగా మీరేలే సాంగ్ లాంచ్ చేశారు. సయ్యద్ కమ్రాన్ ఈ సాంగ్ ని ఫ్రెండ్ షిప్ మెలోడీగా కంపోజ్ చేశారు. హరీష్ రెడ్డి ఉప్పుల రాసిన లిరిక్స్ ఫ్రెండ్స్ మధ్య ఎమోషన్ ప్రజెంట్ చేశాయి. ఏక్‌నాథ్ వోకల్స్ సాంగ్‌ని మరింత టచ్చింగ్ గా మార్చింది. ఈ సాంగ్ ఇన్సంట్ గా అందరికీ కనెక్ట్ అవుతుంది. జిగ్రీస్ ఫ్రెండ్షిప్, క్రేజీ అడ్వెంచర్స్, హిలేరియస్ రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందిఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈశ్వరాదిత్య డీవోపీ, కమ్రాన్ మ్యూజిక్, చాణక్య రెడ్డి ఎడిటర్. జిగ్రీస్ నవంబర్ 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. నటీనటులు: కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: హరిష్ రెడ్డి ఉప్పుల నిర్మాత: కృష్ణ వోడపల్లి, డీవోపీ: ఈశ్వరాదిత్య ఎడిటర్: చాణక్య రెడ్డి, సంగీతం: కమ్రాన్, సౌండ్ డిజైన్: వి. స్వాప్నిక్ రావు పీఆర్వో: వంశీశేఖర్

# జటాధర వండర్‌ఫుల్ సినిమా :

## ప్రేరణ అరోరా



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రేరణ అరోరా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**జటాధర సినిమా జర్నీ ఎలా మొదలైంది?**

తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు కల్చర్ అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా అంటే నాకు చాలా ఇన్స్పిరేషన్. రామ్ చరణ్ గారి ఆరెంజ్ సినిమా చూశాను. అప్పటి నుంచి నాకు తెలుగు సినిమా పట్ల చాలా పాషన్ వచ్చింది. తెలుగు సినిమాలు చాలా అద్భుతంగా ఉంటాయి. కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యామిలీ అన్ని ఎమోషన్స్ తో సినిమాలు వస్తుంటాయి. తెలుగు సినిమా చాలా గొప్ప సినిమాలని ఇండియన్ సినిమాకి అందించింది.

**సుధీర్ సుధీర్ బాబు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

సుధీర్ బాబు గారంటే నాకు చాలా అభిమానం. ఆయన సినిమాలు చూస్తుంటాను. నేను తెలుగులో చేసిన మొదటి సినిమా ఆయనతో చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన చాలా హార్డ్ వర్క్ చేస్తారు. చాలా పాషన్ తో వర్క్ చేశారు. ఇందులో చాలా చాలెంజింగ్ గా అనిపించే సీక్వెన్స్ లో ఉన్నాయి.

**సోనాక్షి సిన్హా గారు ఈ కథ విన్నప్పుడు ఎలా రియాక్ట్ అయ్యారు?**

ఈ సినిమా కథ విన్నప్పుడే దీన్ని హిందీలో కూడా చేయాలని నిర్ణయించుకున్నాను. సోనాక్షి సిన్హా గారు నాకు ముందే తెలుసు. ఆమె అద్భుతమైన పెర్ఫార్మర్. ధన పిశాచి క్యారెక్టర్ కి సోనాక్షి గారు పర్ఫెక్ట్. చాలా మెమొరబుల్ క్యారెక్టర్ అవుతుంది. తప్పకుండా ఆడియన్స్ కి గ్రేట్ థియేటర్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. షూటింగ్ ముందు చాలా ప్రిపరేషన్ ఉండేది. సుధీర్ బాబు గారితో సోనాక్షి కి చాలా హెవీ యాక్షన్ సీక్వెన్స్ లో ఉన్నాయి. అవన్నీ కూడా ప్రేక్షకుల్ని అలరిస్తాయి.

**కథలో అనంత పద్మనాభస్వామి ఆలయానికి సంబంధించిన స్ఫూర్తి ఉందా?**

మైథలాజికల్ స్ఫూర్తితో రాసుకున్న కథ ఇది. అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో నాగబంధం గురించి తెలిసే ఉంటుంది. నేను పురాణాలని చదువుతాను. శ్రీ వెంకటేశ్వర స్వామి నాకు ఇష్ట దైవము. పద్మనాభ స్వామి టెంపుల్ ఇన్స్పిరేషన్ ఇందులో ఉంటుంది. ధన పిశాచి కి సంబంధించి ఎలిమెంట్స్ ఆడియన్స్ ని చాలా సర్ప్రైజ్ చేస్తాయి. ఈ సినిమాలో డివైన్ ఎలిమెంట్స్ బ్లాక్ మ్యాజిక్ లాంటి ఎక్సైటింగ్ ఎలిమెంట్స్ వున్నాయి.

**శిల్పా శిరోద్కర్ గారికి గురించి?**

శిల్పా శిరోద్కర్ గారు బిగ్ బాస్ లోకివెళ్లే సమయంలో కలిసాను. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ క్యారెక్టర్ గురించి చెప్పాను. తన పెర్ఫార్మెన్స్ ఈ సినిమాలోచాలా స్పెషల్ గా ఉండబోతుంది . ఆ క్యారెక్టర్ లో చాలా ఎమోషన్స్ ఉంటాయి. మేము మరో తెలుగు సినిమా కూడా మేము చేయబోతున్నాం. పెద్ద హీరోతో ఆ సినిమా చేస్తున్నాం. త్వరలోనే ఆ సినిమా వివరాలు కూడా తెలియజేస్తాం.

## డెల్ఫీ టీవీఎస్‌లో 117 మందికి ఉద్యోగావకాశాలు

### -ప్రాంగణ నియామకంలో ఐతం విద్యార్థుల కీర్తి పతాకం!




టెక్కలి, నవంబర్ 5 ప్రభాతవార్త: టెక్కలి సమీపంలోని ఐతం కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశిష్టత సాధించారు. ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ డెల్ఫీ టివిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఐతం విద్యార్థులు ఘన విజయాన్ని సాధించి 117 మంది ఎంపిక య్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావు వెల్లడించారు. ఎంపికైన వారిలో బి.టెక్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాల విద్యార్థులు 59 మంది, డిప్లొమా విభాగాల విద్యార్థులు 58 మంది ఉన్నారని ఆయన వివరించారు. ఎంపికైన వారికి రూ.3 లక్షల ప్రారంభ వార్షిక వేతన ప్యాకేజీ ప్రకటించబడిందని తెలిపారు. ఈ విజయానికి విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం, పరిశ్రమలపై అవగాహన, ఇంటర్వ్యూలో ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం ప్రధాన కారణాలని ప్రొఫెసర్ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కళాశాల తరచూ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సాంకేతిక శిక్షణలు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించాయని తెలిపారు. కళాశాల యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ విభాగం అందిస్తున్న సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ శిక్షణలు ఈ విజయానికి పునాదిగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి తోడ్పడిన డీన్ ప్లేస్‌మెంట్స్ డాక్టర్ ఎం.సంతోష్‌కుమార్, ప్లేస్‌మెంట్ హెడ్ డాక్టర్ శ్రీకాంత్, విభాగాధిపతులు, అధ్యాపకులు, మరియు ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులను యాజమాన్యం అభినందించింది. ఎంపికైన విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కళాశాల యాజమాన్యం మరియు శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల యాజమాన్యం అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో అధిక సంఖ్యలో ఉద్యోగావకాశాలు సాధించేందుకు ఐతం తన కృషిని కొనసాగిస్తుందని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల హెచ్ ఒ డి లు, డీన్లు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




శ్రీకాకుళం, నవంబర్ 5 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా అభివృద్ధి పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు సమర్పించిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృత చర్చ నడిచింది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉపాధి హామీ, నైపుణ్యాభివృద్ధి, పంచాయతీరాజ్, సామాజిక సంక్షేమం, ఏపీఐఐసీ శానిటేషన్ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు, ప్రజాప్రతినిధుల నుద్దేశించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పలు సూచనలు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ బిల్లుల చెల్లింపుల సమస్యపై సమావేశంలో విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతో వేగవంతమైన పురోగతిని సాధించి, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో శ్రీకాకుళం కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి శ్రీకాకుళం పౌరుడు స్వయం సమృద్ధిగా, సుభిక్షంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పియూసీ ఛైర్మన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, ముఖ్య ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మఠం కంచిలిలో గల మఠం చెరువులో వేకువజాము నుంచే మహిళలు పౌర్ణమి వేడుకల్లో భాగంగా చెరువులో అరటి డొప్పలతో పడవల్లా తయారు చేసి పూజలు చేశారు. అనంతరం దేవాలయాల్లో వేలాది మంది భక్తులు విష్ణు శివ ఆలయాల్లో భగవంతుని దర్శనం కోసం బారులు తీరారు. మఠం కంచిలిలో గల జగన్నాథ స్వామి ఆలయంలో భక్తులకు జానకిరాం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది.

## తుఫాన్ బాధితులకు తోడుగా చంద్రన్న ప్రభుత్వం



కవిటి, నవంబర్ 4 (ప్రభాతవార్త) మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న తీరప్రాంత మత్స్యకార గ్రామాల ప్రజలకు అండగా చంద్రన్న ప్రభుత్వం ముందుకొచ్చింది. తుఫాన్ అనంతరం బాధిత కుటుంబాలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సహాయక ప్యాకేజీని ప్రకటించి, బియ్యం సహా నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. బుధవారం కవిటి గ్రామంలోని రెండవ డిపోలో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, అరంగి మధు, బెందాళం తిరుమలరావు, బెందాళం సురేష్, వజ్జ రంగారావు, ఆరంగి త్రివిక్రమరావు, ప్రగడ మణిబాబు, గొరకల రామారావు, దీపక్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జయకృష్ణ దంపతులు



సీతంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి ఆధ్వర్యంలో సీతంపేట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన అర్చక బృందం వేద పండితులు కృష్ణ సాయి ఆధ్వర్యంలో శ్రీనివాస్ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గోవింద గోవిందా నామస్మరణతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. గిరిజన ప్రాంతాలలో హిందువుల సాంప్రదాయాలను పరిరక్షించడానికి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చెంగల్ రాయి. హరే కృష్ణ ఏఎంసీ ఛైర్మన్ సంధ్యారాణి. కె.అప్పలనాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి తిరువీధి కార్యక్రమం



కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త: కంచిలిలో అయ్యప్ప స్వామి తిరువీధి కార్యక్రమం దుర్వాసులు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక స్టేట్ బ్యాంక్ నుండి చివరి కేసవయ్య దాబా హోటల్ నుండి మఠం కంచిలి వరకు అయ్యప్ప స్వామిని రథం పై ఊరేగిస్తూ అయ్యప్ప గీతాలు ఆలపిస్తూ కన్నె స్వాములు, శబరిస్వాములు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు.

## 'జోగి' అరెస్టు కక్ష సాధింపు చర్య : శాసన మండల సభ్యులు నర్తు రామారావు



కవిటి, నవంబర్ 5 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీమంత్రి జోగి రమేష్ అరెస్ట్‌ను కక్ష సాధింపు చర్యగా శ్రీకాకుళం నియోజకవర్గం స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు నర్తు రామారావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక, డైవర్షన్ రాజకీయాలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజా వ్యతిరేకత కూడగట్టుకుందని, నకిలీ మద్యం వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ పరువు బజారున పడడంతో, డైవర్షన్ రాజకీయాలలో భాగంగా జోగి రమేష్‌ను అరెస్టు చేసి ప్రజల అటెన్షన్‌ను మరలించేందుకు ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థత కారణంగా రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయని, పలాసలో జరిగిన దుర్ఘటన దృష్టిని మరలించేందుకు ప్రభుత్వం ఈ అక్రమ అరెస్టుకు పాల్పడిందని రామారావు పేర్కొన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని సునిసితముగా గ్రహిస్తున్నారని, తగిన సమయంలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. ఇటువంటి అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిపోరని, మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వాన్ని నిలదీసేందుకు చర్యలు చేపడతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని, ఆ వణుకు చంద్రబాబు నాయుడుకి పట్టుకుందని రామారావు ఎద్దేవా చేశారు.

## బాలి యాత్రను విజయవంతం చేయండి

కోటబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త: కళింగ సామ్రాజ్య చారిత్రక వైభవాన్ని చాటి చెప్పే బాలి యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బాలి యాత్ర నిర్వాహక కమిటీ సభ్యులు ఎల్.కరుణాకర్ పిలుపునిచ్చారు. బుధవారం కోటబొమ్మాళిలో బాలి యాత్ర ఆహ్వాన పత్రాలను వివిధ ఆలయాల వద్ద భక్తుల మధ్య ఆవిష్కరించారు. ఈ నెల 9వ తేదీ ఆదివారం శ్రీముఖలింగం శ్రీ మధుకేశ్వయస్వామి సన్నిధిలో, వంశధార నదీ తీరంలో బాలి యాత్ర జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కళింగ సామ్రాజ్య పురాతన సంస్కృతీ సాంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేయాలని, కొనసాగించాలని ఆయన కోరారు. ప్రపంచానికి వీరత్వాన్ని, ధీరత్వాన్ని, దాతృత్వాన్ని, నౌకావర్తకాన్ని పరిచయం చేసినవారు కళింగ ప్రాంత పూర్వీకులనీ, మరలా పూర్వవైభవాన్ని పొంది ఈ ప్రాంత ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలనే ఈ యాత్ర చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కళింగ సామ్రాజ్య సాంస్కృతిక పునరుజ్జీవనమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని చేస్తున్న ఈ బాలి యాత్రలో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ధూపాన రమణారెడ్డి, కమ్మ కట్టు శ్రీనివాసరెడ్డి, నౌపడ మురళీధరరావు పట్నాయిక్, మెట్ట కాళేశ్వరరావు, మెట్ట సింహాచలం, జనార్థన గురుభవాని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టకు కడుము గ్రామంలో ట్రెంచ్ తవ్వకం..!

### ఇసుక మాఫియా గుండెల్లో గుబులు



కొత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: మండలంలోని కడుమ గ్రామంలో స్థానిక ప్రజలు మరియు అధికారుల సమన్వయంతో ఆ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడానికి చర్య చేపట్టారు. ఇసుక అక్రమంగా తరలించేందుకు ఉపయోగించే రహస్య మార్గాలలో తహసీల్దార్ కె.బాలక్రిష్ణ ఆధ్వర్యంలో జేసీబీతో పెద్ద ట్రెంచ్ (లోతైన కందకం) తవ్వడం జరిగింది. ఈ చర్యతో ఇసుక మాఫియా గుండెల్లో గుబులు మొదలైంది. కడుము గ్రామానికి సమీపంలోని నదీ పరీవాహక ప్రాంతం నుండి కొంతకాలంగా నిత్యం రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఇసుకాసురులు అక్రమంగా తరలిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడటంతో పాటు, భూగర్భ జలమట్టాలు పడిపోవడం మరియు రోడ్ల ధ్వంసం కావడం వంటి సమస్యలు తలెత్తుతుండటంతో గ్రామ పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో, స్థానిక ప్రజల సహకారంతో ఇసుక రవాణాకు ఉపయోగించే ప్రధాన రహస్య మార్గంలో భారీ ట్రెంచ్‌ను తవ్వారు. దీంతో ఆ మార్గం గుండా ఇకపై వాహనాలు రాకపోకలు సాగించే అవకాశం పూర్తిగా లేకుండా పోయింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.బాలక్రిష్ణ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు రాజకీయ ముసుగులో ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, భారీ జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామస్తులు ఎవరైనా ఇసుక అక్రమ రవాణా గురించి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అధికారుల ఈ నిర్ణయం పట్ల కడుము గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర వైద్య బృంద సభ్యులు సిఆర్ఎమ్ టీమ్ జిల్లాలో పర్యటన

### క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు అందుతున్న తీరుపై పరిశీలన



వీరఘట్టం, నవంబర్ 5 ప్రభాతవార్త: గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై కేంద్ర వైద్య బృంద సభ్యులు (సిఆర్ఎమ్ టీమ్)జిల్లాలో పర్యటన చేసి పరిశీలించారు. కామన్ రివ్యూ మిషన్‌లో బాగంగా డా.దీపికా శర్మ, డా.రమణ, డా.నీరజ్ కుమార్‌లతో కూడిన బృంద సభ్యులు బుధవారం వీరఘట్టం, పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రుల్లో తనిఖీలు చేపట్టారు. తొలుత జిల్లా కలెక్టర్‌తో కలెక్టరేట్‌లో సమావేశమై జిల్లాలో ఆరోగ్య పరిస్థితులు, వైద్య సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు పరిశీలనలో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు ద్వారా ప్రజలకు ఏ రీతిన వైద్య సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ఏ మేరకు చేరువవుతున్నాయో రాష్ట్ర బృంద సభ్యులతో కలిసి పరిశీలన చేశారు. వైద్య అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాలపై ఉన్న పరిజ్ఞానాన్ని, పని తీరును తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రి వివిధ విభాగాలను, ఆవరణ పరిశీలించారు. వైద్య పరికరాల పనితీరు నిశితంగా పరిశీలించారు. ఐఈసి గోడ పత్రికల ప్రదర్శన తిలకించారు. గ్రామీణ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై తెలుసుకున్నారు. జిల్లాలో అధిక భాగం గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో కూడిన, భౌగోళిక పరిస్థితులతో కొంతవరకు అవాంతరాలు చోటుచేసుకున్నపటికీ వైద్య సేవలు అందిస్తున్న తీరుపై బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలో చేపట్టిన పరిశీలనల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు సంచాలకులు డా. అనిల్ కుమార్, డిఎమ్ హెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డా. నాగభూషణరావు, వైద్య శాఖ జిల్లా అధికారులు డా. విజయ మోహన్,డా టి.జగన్ మోహనరావు, డా.రఘు, సూపరింటెండెంట్ డా.చిరంజీవి, వైద్యాధికారి డా.ప్రదీప్,వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణమూర్తి దేవాలయంలో శిఖర ధాన్య ప్రతిష్ఠ



సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త: మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శిఖర ధాన్య ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. సూర్యమారుతి సేవాసంఘం ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నిర్మాణం జరుగుతున్న ఈ ఆలయానికి కార్తీక పౌర్ణమి సందర్భంగా వేద పండితులు శిఖర ధాన్య ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, గ్రామపెద్దలు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. అయితే సుమారు రూ.60లక్షలు నిర్మాణ వ్యయంతో ప్రారంభించిన ఈ ఆలయానికి భక్తులు, దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందించి సహకరించారని ప్రతీ ఒక్కరికీ ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా చాలా మంది భక్తులు సహృదయంతో ఈ ఆలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## జేఆర్ పురంలో పారిశుధ్యం పనులు



రణస్థలం, నవంబర్ 5 ప్రభాతవార్త: మండల కేంద్రం జే ఆర్ పురం పంచాయతీలో బుధవారం పంచాయతీ సర్పంచ్ బవిరి రమణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో పంచాయతీలోని 14వార్డుల్లో కాలవల ను శుభ్రం చేయించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లించడం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, శానిటేషన్ మేస్త్రి పాణి కుమార్ పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి అందుకున్న అంతర్జాతీయ పురస్కారాలపై మంత్రి 'కింజరాపు' శుభాకాంక్షలు




కోటబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త: లండన్‌లో నిర్వహించిన గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎండీ నారా భువనేశ్వరి అందుకున్న ప్రతిష్టాత్మక అవార్డులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ, సామాజిక సాధికారత రంగాల్లో విశిష్టమైన సేవలకు గుర్తింపుగా లభించిన డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అలాగే హెరిటేజ్ ఫుడ్స్ కార్పొరేట్ గవర్నెన్స్‌లో నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలకు అందించిన గోల్డెన్ పీకాక్ అవార్డ్, భువనేశ్వరి గారి నిబద్ధత, విలువలు, పారదర్శకతకు ప్రతీకలని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాలు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, ఆ సేవా లక్ష్యంలో భువనేశ్వరి పాత్ర అశేషమని మంత్రి పేర్కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌ను నాణ్యత, విశ్వసనీయత కలిగిన సంస్థగా తీర్చిదిద్దడంలో ఆమె చూపిన నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. ఈ అవార్డులు నారా భువనేశ్వరి కృషికి వచ్చిన ప్రపంచస్థాయి మన్నన మాత్రమే కాక, మహిళా నాయకత్వానికి స్ఫూర్తిదాయకమైన మైలురాయిగా నిలుస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా కార్తీక దీపోత్సవం



ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త: గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం జరిగింది. వేద మంత్రోచ్చరణల మధ్య రుత్వికుల సామూహిక ఆశీర్వచనాలతో కార్తీక దీపం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన మహాశివలింగం వద్ద ఆలయ పరిసరాల్లో పెద్దఎత్తున కార్తీక దీపోత్సవం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రెవిన్యూ సదస్సులు నిర్వహణ

వీరఘట్టం నవంబర్ 5 ప్రభాతవార్త : జిల్లాలో పూర్తిస్థాయిలో రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, ఎటువంటి పెండింగ్ లేదని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 6,247 రెవిన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా అవన్నీ పూర్తయినట్లు ఆమె వివరించారు. సీతానగరం మండలంలో 731, పాచిపెంటలో 639, మక్కువలో 591, పార్వతీపురంలో 548, సీతంపేటలో 509, జియ్యమ్మవలసలో 507, భామినిలో 456, బలిజిపేటలో 410, గుమ్మలక్ష్మీపురంలో 381, కొమరాడలో 342, పాలకొండలో 259, కురుపాంలో 246, సాలూరులో 207, వీరఘట్టంలో 191, గరుగుబిల్లిలో 169, సాలూరు అర్బన్‌లో 61 వెరశి 6,247 సదస్సులను నిర్వహించినట్లు ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

# శ్రీకాకుళం వార్త



## పతకాలు సాధించిన జూనియర్ కళాశాల విద్యార్థులు... అభినందించిన అధ్యాపకులు



ఆమదాలవలస, నవంబర్ 5 ప్రభాతవార్త: ఇటీవల గుంటూరు జిల్లా రవీంద్ర పాడు హై స్కూల్ మైదానంలో జరిగిన అండర్ 19, అండర్ 17 విభాగాల్లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తొగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు పథకాలు సాధించారు. అండర్ 17 సంవత్సరాల విభాగంలో 69 కేటగిరీలో మాధురి మురళి స్నాచ్ అండ్ క్లీనర్ జర్క్ విభాగాల్లో 160 కేజీలు బరువును ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు. అలాగే అండర్ 19 విభాగంలో సంపదరావు కిరణ్ స్నాచ్ అండ్ క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో 120 కేజీలు బరువు ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వర్మ తెలిపారు. ఈ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కళాశాల వద్ద అభినందించారు.

## దూరమవుతున్న వైద్య విద్య...అన్నింటా విఫలమైన కూటమి ప్రభుత్వం

### -ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకతగా కోటి సంతకాల సేకరణ



సరుబుజ్జిలి, నవంబర్ 5 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను త్రిప్పికొట్టాలని ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. మండలంలో పెద్ద సవలాపురం, గోనెపాడు, చిన్న కాగితాపల్లి, రావివలస పంచాయతీలలో పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలతో బుధవారం రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను పదవిలోకి వచ్చాక వాటిని గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పరిపాలనను పక్కనపెట్టి దాచుకోవడం, దోచుకోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో వైయస్సార్సీపి నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ మహా ఉద్యమ కార్యక్రమంలో శ్రేణులంతా పాల్గొని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి సంతకాలు సేకరించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొత్తగా 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చారన్నారు. అందులో రూ 2వేలు కోట్ల రూపాయలతో ఐదు కళాశాలలు ప్రారంభించగా మిగిలిన కళాశాలలో నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వైద్య కళాశాలల పైన కూటమి ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఫీజు రూ 15 వేలుకు బదులు ప్రైవేటు కళాశాలలో రూ 50 వేలు నుంచి రెండు కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, రొట్టవలస పంచాయతీ సర్పంచ్ మూడడ్ల రమణ, గోనిపాడు సర్పంచ్ మామిడి తిరుపతిరావు, బద్రి రామారావు, కృష్ణారావు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక హారతి



సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం చొక్కానిపేట శ్రీ రుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో కార్తీక మాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు గణపతి స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి అనంతరం సత్సంగం హరినామ సంకీర్తన అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి రాజు మాట్లాడుతూ కార్తీక మాసం చాలా పవిత్రమైనదని దేవాలయాల్లో భక్తులు అధిక శాతం ఈ మాసంలోనే శివకేశువులకు సేవిస్తారని అందుచేత 12 నెలల్లో ఈ కార్తీకమాసంకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## రెడ్డిక కలస్తులకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఉన్న రెడ్డిక కులస్తులకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రెడ్డిక బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు విజయవాడలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుపేద రెడ్డిక కులస్తులకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పాడి రైతులకు ఆవులు, మేకలు, గొర్రెలు పెంచుకునేందుకు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరుచేయాలని, రెడ్డిక సామాజిక వర్గం అధికంగా ఉన్న గ్రామాల్లో సామాజిక భవనాలు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## అరుతడి పంటలపై మొగ్గు చూపుతున్న రైతన్నలు




కొత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: కొత్తూరు మండలం రైతు భరోసా కేంద్రం వద్ద జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్య నారాయణ ఆదేశాల మేరకు, ఎంటీ సూర్యనారా యణ ఆధ్వర్యంలో రైతులకు అందించేందుకు 2350 ఆర్‌డీఎస్ కిట్లను తయారు చేయించటం జరిగింది.ప్రస్తుతం వరి కోత అనంతరం, మినుములు, పెసలు వంటి అరుతడి పంటల వైపు రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో 10 రకాల పంటలతో కూడిన 2.500 కేజీల కిట్‌ను 340 రూపాయల చొప్పున రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కిట్ల పంపిణీని ఏఓ మరియు వీఏఏలు పర్యవేక్షించారు. ఆర్‌డీఎస్ రబీ డ్రై షాయింగ్ ప్రక్రియ 365 రోజులపాటు భూమిని పలు పంటలతో సజీవంగా ఉంచడంలో కీలకంగా ఉండబోతుందనే విషయాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, యూనిట్ ఇంచార్జి రవి, వెంకటేశ్వరరావు, చిన్నమ్మి, ఐసీఆర్‌పీలు చిన్నా, కేశవ, కోటేశ్వరి, శ్యామల, ముఖలింగం మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే 'కోండ్రు' విస్తృత పర్యటన



రాజాం, నవంబర్ 05, ప్రభాతవార్త: మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. రేగిడి మండలం, లక్ష్మీపురం గ్రామంలో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. రాజాం తెదేపా కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనం పై వెళుతున్న ఓ వ్యక్తిని, అదే రోడ్డులో ట్రాక్టర్ టైర్ పంక్చర్ అయ్యి టైర్ మారుస్తుండగా ట్రాక్టర్ టైర్ ఒక్కసారిగా అతనిపైకి వెళ్ళి బైక్‌ను ఢీ కొనడంతో ఆవ్యక్తి గాయాలు అయ్యి రక్తస్రావం అవ్వడంతో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ వెంటనే స్పందించి తన స్వంత వాహనంలో ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం చేయించి మానవత్వం చాటుకున్నారు అనంతరం రెండు కోట్ల ఆర్ఎంఎస్ఎ నిధులతో మంజూరైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అనుబంధ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో కూటమి ప్రభుత్వంలో మంత్రి లోకేష్ కీలక సంస్కరణలు శ్రీకారం చుట్టారన్నారు. గురువులు దేవుడితో సమానమని అందరిని గౌరవించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. రాజాం మున్సిపాలిటీ పరిధిలో గల కొండంపేటలో గల కల్లాల వీధికి 16.85 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు, అలాగే దేవుడమ్మ వీధిలో 12.80 లక్షలతో మంజూరు అయిన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసారు. రాజాం తెదేపా కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించి నియోజకవర్గం ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. 50 వరకు వినతులు స్వీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వచ్చిన వినతులు 90శాతం వరకు పరిష్కరించినట్లు తెలిపారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కృపారాణి



జలుమూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగేశ్వర స్వామిని కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి దంపతులు పేరు మీదుగా గోత్రనామాలు చదివి పూజలు చేశారు. ముఖలింగేశ్వర స్వామి వారి ప్రాధాన్యత ను పురోహితులు తెలిపారు. కమిటీ వారు బాలి యాత్ర గురించి ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగేశ్వరరావు, పురోహితులు, నాయకులు పాల్గొ న్నారు. అదే విధంగా బాలయాత్రకు సంబంధించి నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై అశోక్ బాబు తొమ్మిదో తేదీన జరగబోయే బాలి యాత్రకు సంబంధించిన వంశధార నది ఘాట్‌లను బుధవారం పరిశీలించారు.

6-11pg10exKMW.qxdOK:6-11pg10exKMW.qxd 1/1/02 7:32 AM Page 1



## ఫిడే ప్రపంచ కప్..
# తొలి గేమ్ గెలిచిన అర్జున్, ప్రణవ్




న్యూఢిల్లీ: ఫిడే ప్రపంచ కప్ 2025లో నాల్గవ రోజున భారత ఆటగాళ్లకు మిశ్రమ స్పందన లభించింది. ప్రపంచ జూనియర్ ఛాంపియన్ వి ప్రణవ్, గ్రాండ్ మాస్టర్ ఎరిగాసి అర్జున్ వరుస విజయాలు నమోదు చేశారు. గోవాలో జరిగిన రెండవ రౌండ్ ప్రారంభ ఆటలో టాప్ సీడ్ గుకేష్, గ్రాండ్ మాస్టర్ విదిత్, ఆర్ ప్రజ్ఞానంద డ్రాగా ముగిశారు. ఇద్దరు యువ తారల మధ్య జరిగిన పోరులో ప్రణవ్ నార్వేకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఆర్యన్ తారిని 41 ఎత్తుగడలలో ఓడించగా, అర్జున్ బల్గేరియాకు చెందిన మార్టిన్ పెట్రోవ్‌ను 37 ఎత్తుగడలలో ఓడించాడు. అలాగే ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ కజకిస్తాన్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్ కాజిబెక్ నోగర్‌బెక్‌తో డ్రా చేసుకోవడంతో తన ప్రచారాన్ని నిరాశపరిచాడు. అర్జెంటీనా ప్రాడిజీ ఐఎం ఫాస్టినో ఓరోతో జరిగిన మ్యాచ్‌లో విదిత్ తన సమయ ఒత్తిడిని అధిగమించి పాయింట్లను విభజించుకున్నాడు. విదిత్ 11 కదలికల తర్వాత 31 ఏళ్ల ఓరో కేవలం 38 నిమిషాలు మాత్రమే మిగిలి ఉన్నాడు.

ఓరో తన రూక్‌ను అటాకింగ్ లైన్ నుండి దూరంగా తరలించడం ద్వారా ప్రయత్నించాడు ఇక విదిత్ 28 కదలికల తర్వాత పునరావృతం ద్వారా డ్రా చేసుకోవడానికి అవకాశం ఇచ్చాడు.

# నేడు ఆస్ట్రేలియాతో నాలుగో టి20
## సిరీస్ కోసం అమీతుమీకి భారత్ సిద్ధం

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ, గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో 5 వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్ అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఈ సిరీస్‌లో కాన్‌బెర్రా వేదికగా జరిగిన తొలి టీ20 వర్షంతో రద్దయ్యింది. రెండు, మూడో టీ20కి వర్షం ముప్పు పొంచి ఉందని వార్తలు వచ్చినా మ్యాచ్‌లు సజావుగానే సాగాయి. ఈ క్రమంలోనే నాలుగో



టీ20కి ఆతిథ్యం ఇచ్చే గోల్డ్ కాస్ట్ వాతావరణం ఎలా ఉందనేది ఇప్పుడ చర్చనీయాంశమైంది. అయితే నాలుగో టీ20కి ఎలాంటి వర్షం ముప్పు లేదు. పూర్తిగా ఎండ కొట్టనుంది. మ్యాచ్ సమయంలో మాత్రం ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోనున్నాయి. ఇక గోల్డ్ కోస్ట్‌లో బిల్ పిప్పెన్ ఓవల్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. బంతి మంచిగా బౌన్స్ అవుతుంది. ఈ పిచ్ ఆరంభంలో బౌలర్లకు కాస్త సహకరించినా, మిడిల్ ఓవర్లలో మాత్రం ప్రతికూలంగా మారుతుంది. ఇక్కడ టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకునే ఛాన్స్ ఉంది. కాగా భారత్ జట్టులో శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ (కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా ఉండే అవకాశాలు ఉన్నాయి.



## అంతర్జాతీయ వన్డేలో
## సచిన్, మిథాలీ
# రికార్డు రన్స్




### పురుషులు, మహిళా విభాగాల్లో భారత్ విక్టరీ

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు భారత్‌కే దక్కింది. పురుషుల, మహిళల విభాగాలలో ఒకే దేశానికి చెందిన ఆటగాళ్ల పేరు మీద ఉండటం భారత క్రికెట్‌కు గర్వకారణం. దిగ్గజ క్రికెటర్, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పురుషుల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా ఉన్నారు. అలాగే భారత మహిళా క్రికెట్‌కు విశేష సేవలందించిన మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉండి ఈ ఇరువురు అరుదైన ఘనతను సాధించారు. పురుషుల విభాగంలో సచిన్ 18,426 పరుగులు, మహిళల విభాగంలో మిందాలీ రాజ్ 7,805 పరుగులు చేసి తమ తమ విభాగాలలో అగ్రస్థానంలో నిలిచారు. సచిన్ టెండూల్కర్ తన 24 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 463 వన్డే మ్యాచ్‌లు ఆడి, ఏకంగా 18,426 పరుగులు సాధించాడు. ఇది పురుషుల వన్డే క్రికెట్‌లో ప్రపంచ రికార్డు. ఆయన తన కెరీర్‌లో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. అంతేకాక, వన్డే చరిత్రలో మొదటి డబుల్ సెంచరీ (200 నాటౌట్) చేసిన పురుష క్రికెటర్ కూడా సచినే. ఆయన 2010లో దక్షిణాఫ్రికాపై గ్వాలియర్‌లో ఈ ఘనత సాధించాడు. సచిన్ ఆట ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువకులకు ప్రేరణగా నిలిచింది. అలాగే లేడీ టెండూల్కర్ గా ప్రసిద్ధి చెందిన మిథాలీ రాజ్, 1999 నుంచి 2022 వరకు సాగిన తన సుదీర్ఘ కెరీర్‌లో 211 ఇన్నింగ్స్‌లలో 50.68 సగటుతో మొత్తం 7,805 పరుగులు చేసింది. ఇది మహిళల వన్డే క్రికెట్‌లో ప్రపంచ రికార్డు. ఆమె తన ఖాతాలో 7 సెంచరీలు, 64 హాఫ్ సెంచరీలు నమోదు చేసుకుంది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లు (టెస్ట్, ఒడిఐ, టీ20) కలిపి భారత్ తరఫున 10,868 పరుగులు చేసి, ఆల్‌టైమ్ లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. ఆమె రిటైర్మెంట్ తర్వాత కూడా, ఆమె వారసత్వం కొత్త తరానికి స్ఫూర్తినిస్తోంది. ఇక భారత మహిళల జట్టు 2025లో తొలిసారిగా ప్రపంచకప్ గెలిచింది. ప్రస్తుతం భారత పురుషుల జట్టు వన్డే క్రికెట్‌లో నంబర్ 1 స్థానంలో ఉంది. ఈ రికార్డులు భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి.

న్యూఢిల్లీ: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్స్ అరంగేట్రంలో మానవ్ థక్కర్ విజయంతో శుభారంభం చేశాడు. జర్మనీలో టోమిస్లావ్ పుకార్‌తో జరిగిన ఐదు గేమ్‌ల కఠినమైన థ్రిల్లర్ తర్వాత భారత ఏస్ మానవ్ ఠక్కర్ 16 డబ్ల్యూటిటి ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్ రౌండ్‌లోకి ప్రవేశించాడు. ఈ ఏడాది పొడవునా కొన్ని స్థిరమైన ఫలితాల తర్వాత, అతను

## వరల్డ్ ఛాంపియన్స్:
# మానవ్ శుభారంభం



ఇప్పుడు ప్రపంచ టాప్ 40లోకి ప్రవేశించాడు, ఇది అతనికి అత్యంత కఠినమైన సింగిల్స్ టోర్నమెంట్ యొక్క ప్రధాన డ్రాలో తన స్థానాన్ని సంపాదించుకోవడానికి సహాయపడింది. తన తొలి ఛాంపియన్స్ మ్యాచ్‌లో, మానవ్ కఠినమైన ఆరంభాన్ని ఎదుర్కొన్నాడు. కానీ వ్యూహాత్మకంగా వ్యవహరించి అనుభవజ్ఞుడైన క్రొయేషియాను 12-10, 3-11, 11-6, 5-11, 11-7 తేడాతో ఓడించాడు.

# తొలి టి20లో వెస్టిండీస్ విజయం
## 7 రన్స్ తేడాతో న్యూజిలాండ్ ఓటమి

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ పర్యటనను వెస్టిండీస్ ఘనంగా ఆరంభించింది. ఉత్కంఠభరితంగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో వెస్టిండీస్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో విండీస్ ఆధిక్యంలో ఉంది. ఆక్లాండ్‌లో బుధవారం ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకుని విండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (3), అలిక్ అథనాజ్ (16) విఫలమైనా, వన్‌డౌన్ బ్యాటర్ షాయి హోప్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. మొత్తంగా 39 బంతులు ఎదుర్కొన్న హోప్ 4 ఫోర్లు, 3 సిక్సుల సాయంతో



53 పరుగులు సాధించాడు. మిగలిన వారిలో రోస్టన్ చేజ్ (28), రోవ్‌మన్ పావెల్ (23 బంతుల్లో 33) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. కివీస్ బౌలర్లలో జేకబ్ డఫీ, జకారీ ఫౌల్క్స్ రెండేసి వికెట్లు తీయగా, కైలీ జెమీషన్, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 165 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ ఆదినుంచే తడబడింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (27), డెవాన్ కాన్వే (13) ప్రభావం చూపలేకపోయారు. వన్‌డౌన్ బ్యాటర్ రచిన్ రవీంద్ర(21) నిరాశపరచగా, మార్క్ చాప్‌మన్ (7), డారిల్ మిచెల్ (13), మైకేల్ బ్రాస్‌వెల్ (1), జేమ్స్ నిషమ్ (11) విఫలమయ్యారు. ఈ దశలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ ఆకాశమే హద్దుగా చెలరేగుతూ గెలుపు ఆశలు చిగురించేలా చేశాడు. కేవలం 28 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు బాది 55 పరుగులు సాధించి సాంట్నర్ ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. అయితే మిగిలిన వారి నుండి సహకారం అందకపోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయిన కివీస్ 157 పరుగుల వద్దే నిలిచిపోయింది. ఫలితంగా వెస్టిండీస్ చేతిలో ఓటమి పాలైంది.

# రికార్డు సేల్స్ నమోదుచేసిన 'మారుతి'

వాణిజ్యం



న్యూఢిల్లీ, నవంబరు 5: జీఎస్టీ రేట్లు తగ్గించిన క్రమంలో చిన్న కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అప్పుడు రికార్డు సాధించింది. నవరాత్రి సీజన్‌లో నెల వ్యవధిలోనే ఏకంగా 4 లక్షలకుపైగా బుకింగ్స్‌తో నం.1గా నిలిచింది. ఇంకా 2.50 లక్షలకుపైగా కార్లను విక్రయించింది. ఇప్పుడు మారుతీ సుజుకీ మరో చరిత్ర సృష్టించింది. 42 ఏళ్ల కిందట ప్రారంభమైన మారుతీ సుజుకీ దేశీయంగా రికార్డు స్థాయిలో 3 కోట్లకుపైగా కార్లను విక్రయించింది. ఈ మైల్‌స్టోన్ చేరిన తొలి భారతీయ కార్ల తయారీ కంపెనీగా నిలిచింది. ఇప్పటివరకు మరే కంపెనీ ఇంతటి స్థాయిలో కార్లను విక్రయించలేదు. ఇక్కడ టయోటా ఇండియా వంటి వాటికి విక్రయించినవి కూడా ఉన్నాయి. మారుతీ సుజుకీ ఇటీవలి కాలంలో తన కార్ సేల్స్‌ను భారీగా పెంచుకుంటూ వెళ్లింది. మొదటి కోటి కార్లను విక్రయించేందుకు 28 సంవత్సరాల 2 నెలల సమయం పట్టగా తర్వాతి కోటి కార్ల విక్రయాల్ని చేరుకునేందుకు కేవలం 7 సంవత్సరాల 5 నెలలు పట్టింది. తర్వాత మరో కోటి మార్కును చేరుకునేందుకు 6 సంవత్సరాల 4 నెలల సమయం పట్టింది. ఇది సుజుకీ పట్ల విశ్వసనీయతను, మార్కెట్ లీడర్‌షిప్‌ను చాటిచెబుతోంది. అన్నింటికంటే ఎక్కువగా ఆల్టో మోడల్ కార్లు విక్రయించింది. దీని వాటానే ఏకంగా 47 లక్షలకుపైగా ఉంది. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ మోడల్ కార్లు 34 లక్షలకుపైగా అమ్ముడుబోయాయి. మారుతీ సుజుకీ స్విఫ్ట్ కార్లను 32 లక్షలకుపైగా యూనిట్లు విక్రయించింది. ఇంకా కంపెనీ బెస్ట్ కాంపాక్ట్ ఎస్‌యువిలుగా ఉన్న బ్రెజా, ఫ్రాంక్స్ వంటి మోడల్స్ కూడా టాప్ 10 బెస్ట్ సెల్లింగ్ మోడళ్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ విషయానికి వస్తే 1983, డిసెంబరు 14న ప్రారంభమైంది. మారుతీ 800 తొలి మోడల్. దశాబ్దాలుగా వినియోగదారుల ప్రాధాన్యత, అభిరుచికి అనుగుణంగా మారుతూ.. కంపెనీ 19 మోడళ్లలో 170కిపైగా వేరియంట్లను అందిస్తోంది.

# భారత్ బ్యాంకులపై విజయ్‌మాల్యా కౌంటర్ కేసు!

బెంగళూరు, నవంబరు 5: బ్యాంకు రుణాల ఎగవేత ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్ మాల్యా భారతీయ బ్యాంకులపై సరికొత్త న్యాయ పోరాటానికి తెరలేపారు. తన నుంచి, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌ను నియంత్రించిన యూబీ హోల్డింగ్స్ కంపెనీ నుంచి ఇప్పటికే రికవరీ చేయబడిన రుణాలపై కూడా బ్యాంకులు వడ్డీని వసూలు చేయడం కొనసాగించకూడదని విజయ్ మాల్యా మంగళవారం కర్ణాటక హైకోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా అప్పులు, తిరిగి వసూలు చేసిన మొత్తాలకు సంబంధించిన పూర్తి అకౌంట్ స్టేట్‌మెంట్‌లను బ్యాంకులు ఇవ్వాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ మాల్యా తరఫున సీనియర్ లాయర్ సజన్ పూవయ్య కర్ణాటక హైకోర్టులు వాదనలు వినిపించారు. కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే సాకుతో ఇప్పటికే కోర్టుల ఆదేశాల ద్వారా వసూలు చేసిన మొత్తాన్ని ఫైనల్ రికవరీగా పరిగణించలేమని బ్యాంకులు చేస్తున్న వాదనను మాల్యా తీవ్రంగా ఖండించారు. బ్యాంకులు ఇప్పటికే తమకు రావాల్సిన మొత్తాన్ని వసూలు చేశాయని ఆ మొత్తాన్ని వారు ఉపయోగిస్తున్నారు కాబట్టి వసూలు చేసిన మొత్తంపై వడ్డీని విధించకూడదని వాదించారు. రుణ రికవరీ ట్రిబ్యునల్ జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం రూ.6,203 కోట్ల అప్పులకు 11.5 శాతం వడ్డీతో తిరిగి వసూలు చేయాలి. రికవరీ చేసిన మొత్తాలపై విజయ్ మాల్యా తరఫు లాయర్ పలు గణాంకాలను హైకోర్టు ముందు ఉంచారు. 2021 జూలై 16వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం.. విజయ్ మాల్యా నుంచి రికవరీ చేసిన మొత్తం సొమ్ము రూ.7,181 కోట్లు అని తెలిపారు. ఇక రికవరీ ప్రక్రియల ప్రకారం అప్పటికే రూ.10,040 కోట్లు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు విజయ్ మాల్యా నుంచి దాదాపు రూ.14 వేల కోట్లను తిరిగి వసూలు చేసినట్లు స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు తెలియజేశారు. తమకు రావాల్సిన దానికంటే బ్యాంకులు ఎక్కువ మొత్తాన్ని వసూలు చేశాయని కనీసం పూర్తి అసలు, వడ్డీని పొందే దశలో ఉన్నాయని విజయ్ మాల్యా వాదిస్తున్నారు. గత నెలలో విజయ్ మాల్యా తమకు రావాల్సిన మొత్తాలపై పారదర్శకంగా, కచ్చితమైన అకౌంట్ స్టేట్‌మెంట్‌ను సమర్పించని పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు సిగ్గు పడాలి అని విజయ్ మాల్యా తీవ్ర విమర్శలు గుప్పించారు. భారత ప్రభుత్వ రంగ బ్యాంకులు తమరికవరీలవిషయంలో స్పష్టతనిచ్చేవరకు తాను ఇంగ్లాండ్‌లో చట్టపరమైన చర్యలను కొనసాగించబోనని తన కౌంటర్ క్లెయిమ్‌లను భారత దేశంలో మాత్రమే విచారించవచ్చని విజయ్ మాల్యా స్పష్టం చేశారు.

# ఫోర్బ్స్ బెస్ట్ కంపెనీల్లో 'అమర్‌రాజా'



న్యూఢిల్లీ, నవంబరు 5: బ్యాటరీల తయారీ రంగంలోని కంపెనీల్లో ఒకటైన అమర రాజా గ్రూప్ మరో ఘనత సాధించింది. ఫోర్బ్స్ రూపొందించిన వరల్డ్ బెస్ట్ ఎంప్లాయర్స్ 2025 జాబితాలో చోటు దక్కించికుంది. ప్రపంచ వ్యాప్తంగా 31 కంపెనీలతో ఫోర్బ్స్ సంస్థ బెస్ట్ ఎంప్లాయర్స్ జాబితాను రూపొందించింది. అందులో బ్యాటరీ కంపెనీ అమర రాజా 28వ స్థానంలో నిలిచింది. వంద పాయింట్లకు గానూ అమర రాజా 63.65 పాయింట్లు దక్కించుకుని టాప్ 30లో నిలిచింది. ఈ ఏడాది ఫోర్బ్స్ బెస్ట్ ఎంప్లాయర్స్ జాబితాలో భారత దేశంనుంచి మొత్తం 6 కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. ఈ ఆరు కంపెనీల్లో ఎపి కంపెనీ అమర రాజా గ్రూప్ ఒకటని కంపెనీ తెలిపింది. ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకోవడంపై అమర రాజా గ్రూప్ ఛైర్మన్ జయదేవ్ గల్లా సంతోషం వ్యక్తం చేశారు. మానవ వనరుల అభివృద్ధికి తమ కంపెనీ ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని, ఈ కారణంగానే ఈ గుర్తింపు లభించినట్లు ఆయన వివరించారు. అమర రాజా గ్రూప్ సంస్థల్లో ప్రస్తుతం 21 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

21 వేల మందికి పైగా ఉద్యోగుల కుటుంబంలో భాగమైనందుకు నేను గర్విస్తున్నాను. ఈ గుర్తింపు మా ప్రత్యేకమైన ఉద్యోగి విధానాలకు, నిరంతరం మెరుగుపరుచు కునే లక్ష్యానికి లభించిన అద్భుతమైన ధ్రువీకరణ. మేము కలిసి సాధించే ప్రతి మైలురాయి, మా వారసత్వాన్ని మరింత బలోపేతం చేసి మేరుగైనా ఫలితాల కోసం ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు. ఉద్యోగుల సాధికారత కల్పించే సంస్కృతిని నిర్మించడంలో అమర రాజా కృషి చేస్తోంది. ఈ జాబితాను రూపొందేందుకు ఫోర్బ్స్ డేటా, ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్ స్టాటిస్టా సహకారం తీసుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.